ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-11-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 287, పేజీలు : 12 వెల : 6.50


నీతి ఆయోగ్ సభ్యునిగా అరవింద్ వీర్‌మణి

నేటినుంచి శబరిమలై అయ్యప్ప దర్శనం

9లో



బుధవారం హైదరాబాద్‌లో సాగిన కృష్ణ అంతిమయాత్ర దృశ్యం

## 'నటశేఖర' కృష్ణకు కన్నీటి వీడ్కోలు

### అశేష అభిమానుల అశ్రుతర్పణం మధ్య సాగిన అంతిమ యాత్ర

### హైదరాబాద్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు



బుధవారం హైదరాబాద్‌లో కృష్ణ భౌతిక కాయంవద్ద నివాళులర్పిస్తున్న సిఎం జగన్

**హైదరాబాద్, నవంబరు 16,ప్రభాతవార్త:** నట శేఖరుడిగా, అల్లూరి సీతారామరాజుగా, అభిమానుల గుండెల్లో చెరగని ముద్రవేసుకున్న సూపర్‌స్టార్ కృష్ణ అంత్యక్రియలు ముగిసాయి. తమ అభిమాన నటుడిని కడసారి చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. బుధవారం నానక్‌రామ్‌గూడ

≫2

## భారత్‌కు జి20 పగ్గాలు

### ప్రపంచ సమైక్యతకు అద్దంపట్టేలా వచ్చే సదస్సు: ప్రధాని

### ఇది యుద్ధాల యుగం కాదని పుతిన్‌కు సూచించిన మోడీ

**బాలి:** రెండు రోజులపాటు ఇండోనేషియాలోని బాలిలో జరిగిన జి 20 సదస్సు బుధవారం ముగిసింది. చివరిరోజున ఇండోనేషియా నుంచి జి 20 అధ్యక్ష బాధ్యతలను భారత్ స్వీకరించింది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుత్తూ..ఇది భారతీయులు గర్వించదగ్గ విషయమన్నారు. వచ్చే ఏడాది భారత్‌లో జరిగే జి20 సదస్సు, ప్రపంచ సమైక్యతకు అద్దం పడుతుందన్నారు. అందరినీ కలుపుకొని, ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. నిర్మయాత్మక, కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. జి 20 సమిష్టి కార్యాచరణకు ఊతమిచ్చేలా ఆ ప్రణాళిక ఉంటుందని ప్రధాని మోడీ అన్నారు. భారత్ ఒక ఏడాదిపాటు జి 20 అధ్యక్ష బాధ్యతలు నిర్వహించనున్నది. భారత్ పదవీకాలం ఈ ఏడాది డిసెంబర్ 1 నుంచి ప్రారంభం కానుంది.

ఇండోనేషియా అధ్యక్షుడు జొకో విడోడో నుంచి జి 20 అధ్యక్ష బాధ్యతల్ని మోడీ స్వీకరిస్తున్న చిత్రాన్ని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి ట్విటర్‌లో షేర్ చేశారు. ఈ సందర్భంగా విడుదలచేసిన డిక్లెరేషన్‌లో ఇటీవల ప్రధానిమోడీ ఇచ్చినసందేశాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు.

≫2



ఇండోనేసియా అధ్యక్షుడు జోకోవిడోడోనుంచి జి20 అధ్యక్ష బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రధాని మోడీ

# పర్యాటకంలో భారీగా ఉపాధి

- 48 వేల మందికి ఉద్యోగాలు లభించే అవకాశం
- విశాఖలో 'లండన్ ఐ' తరహా ప్రాజెక్టు
- టూరిజంలో రూ. 2868.6 కోట్ల పెట్టుబడులు
- ప్రధాన నగరాల్లోరిసార్టులు : సిఎం జగన్



**విజయవాడ,నవంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పర్యాటక రంగరాన్ని అభివృద్ధి చేయడం ద్వారా 48వేల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కలిపిస్తున్నారు.పర్యాటకులను ఆకట్టుకునే అవకాశాలున్న ప్రాంతాలన్నింటిని గుర్తించి వాటిని టూరిజం సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నారు.దక్షిణాదిలో అత్యంత ప్రాధాన్యత గల పర్యాటక ప్రాంతంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. సమాచార పౌరసంబంధాల, పర్యాటక శాఖ అధికారయంత్రాంగాల ద్వారా అందిన సమచారాన్ని అనుసరించి విశ్వవ్యాప్తంగా ఇకపై టూరిజమంటే ఆంధ్రప్రదేశ్ గుర్తు వచ్చే విధంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి జరగాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. విశాఖపట్టణంలో లండన్ ఐ తరహా ప్రాజెక్టును ఏర్పాటు చేసే దిశలో దృష్టి పెట్టామన్నారు.రాష్ట్రాన్ని రూ.2868.6 కోట్లుతో పర్యాటకరంగ పరంగా అభివృద్ధి చేస్తున్నట్లుతెలిపారు రాష్ట్రానికి పర్యాటకులు విస్తారంగా వచ్చే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఒక్కో ప్రాజెక్టు రూ.250 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీని ద్వారా పర్యాటక రంగాన్ని మరింత ముందుకు తీసుకుని వెళ్తామన్నారు.ఈ దిశలో పెట్టుబడులు ఆహ్వానించామన్నారు.మొత్తం అయిదు టూరిజం పరంగా గుర్తింపును పొందినకంపెనీలు రానున్న ఐదేళ్ల కాలంలో పూర్తి చేస్తాయన్నారు..ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో అందుబాటులోకి వచ్చే ప్రాజెక్టుల్లో దాదాపు 1,564 గదులు అందుబాటులోకి రావడంతో పాటుగా 48వేల మందికి మంచి వేతనాలతో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయన్నారు.ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే దిశలో రాష్ట్రంలో ప్రాజెక్టులఏర్పాటు జరుగాల్సి వుందన్నారు.ఈ ప్రాజెక్టుల నిర్మాణం నిర్దేశిత సమయంలోగా జరగాల్సి వుందన్నారు.

## అమరావతి పాదయాత్రపై సవరణ పిటిషన్లు కొట్టివేత

**విజయవాడ,నవంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతి పాదయాత్రప సవరణ పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది.రైతుల దాఖలు చేసిన పిటిషన్లుకు విచారణ అర్హత లేదని హైకోర్టు స్పష్టం చేసింది.గతంలో పాదయాత్రకు సంబంధించి హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి, దీనిపై హైకోర్టు స్పందిస్తే గతంలో ఇచ్చిన ఆదేశాలను పాటించాలని స్పష్టం చేసింది. పాదయాత్రలో డీజీపీ గుర్తింపు,లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులున్న రైతులు మాత్రమే పాల్గొనాలని ఏపీ హైకోర్టు గతంలో తీర్పును ఇచ్చింది.సంఘీభావం తెలిపేవారు రోడ్డుకు ఇరువైపుల ఉండాలని ఆదేశించింది.

అయితే పాదయాత్రలో 2000 మందికి అవకాశం కల్పించాలని కోరుతూ రైతాంగ సమాఖ్య హైకోర్టు ఆశ్రయించింది. పాదయాత్ర విషయంలో ఒక సారి తీర్పును ఇచ్చాక మళ్ళీ సవరణలు ఎంటని గత విచారణ సమయంలో ఏపీ హైకోర్టు ప్రశ్నించింది.పాదయాత్రలో అంతా రైతులే పాల్గొంటున్నారా, ఇది రాజకీయ యాత్రాఅని ఘాటు వ్యాఖ్యలు చేసింది. అమరావతి రాజధానిపై హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిన తరువాత కుడా ఎందుకు ఇలా చేస్తున్నారని ప్రశ్నించింది. రాజధాని విషయంలో సుప్రీంకోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉండగా ఇలాంటి యాత్రలు చేయడం ఏమిటంటూ నిలదీసింది. యాత్రల ద్వారా కోర్టులపై ఒత్తిడి తీసుకుని వస్తున్నారా? అంటూ అసహనం వ్యక్తం చేసింది.ఈ పరిణామాల నడుమ రైతు పాదయాత్రలపై ఇచ్చిన తీర్పుపై సవరణలు చేయాలన్న పిటిషన్‌ను కొట్టివేసింది.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

## సీమ అభివృద్ధికి దిక్సూచి 'శ్రీబాగ్'

### ప్రాంతీయ అసమానతలు తొలగించేందుకు వికేంద్రీకరణ

### సత్యాగ్రహ దీక్షలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, నవంబరు 16 ప్రభాతవార్త బ్యూరో :** .తరతరాలుగా వెనుకబడిన రాయలసీమ అభివృద్ధి కోసం దుష్టశక్తులతో పోరాడేందుకు సిద్దంగా ఉండాలని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న వికేంద్రీకరణ నిర్ణయం వల్ల భవిష్యత్తులో వేర్పాటు వాద ఉద్యమాలు రాకుండా ఉంటాయని స్పష్టం చేశారు. శ్రీభాగ్ ఒడంబడిక చేసుకుని 85 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నగరంలోని లలిత కళాపరిషత్ ఆవరణంలోఉన్న కల్లూరు సుబ్బారావు విగ్రహంవద్ద అభివృద్ధి వికేంద్రీకరణ సాధన జేఏసి ఆధ్వర్యంలో బుధవారం సత్యాగ్రహ దీక్షనిర్వహించారు. ఈ సందర్భంగా

≫2



## లారీని ఢీకొన్న టాటా వ్యాన్

### మల్లేపల్లి వద్ద ఘోర ప్రమాదం

### నలుగురు మృతి, 9 మందికి గాయాలు

**గండేపల్లి, నవంబరు 16, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మల్లేపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని టాటా మ్యాజిక్ వాహనం ఢీకొట్టడంతో దీనిలో ప్రయాణిస్తున్న 13 మందిలో ఒకరు అక్కడిక్కడే మృతి చెందగా, ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో 9 మందికి గాయాలు కాగా ఇద్దరు ఎటువంటి గాయాలు లేకుండా బయట పడ్డారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.
ఏలూరు జిల్లా ఉంద్రాజవరం, నల్లజర్ల

≫2

## పోలవరం బ్యాక్ వాటర్‌పై ఉమ్మడి సర్వే లేదు..

### ఎపి ఇఎన్‌సి శశిభూషణ్

### ఉభయ రాష్ట్రాల శాఖాధికారుల భేటీ



**విజయవాడ,నవంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం విషయంలో ఎపి,తెలంగాణాల నడుమ సరైన అవగాహన రావడం లేదు.తెలంగాణా ఉద్దేశపూర్వకంగా గతంలో చేసుకున్న ఒప్పందాలకు భిన్నంగా అభ్యంతరాలు పెడుతుందని సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వాదించింది.పోలవరం ముంపుకు సంబంధించి సర్వే జరపాలని డిమాండ్ చేయడంతో తెలంగాణా సమస్యను జటిలం చేస్తుందని ఆరోపించింది.పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ(పిపిఎ) సిఇఒ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో ఎపి, తెలంగాణా జలవనరుల శాఖ ఉన్నతాధికారుల.కేంద్ర జలసంఘం(సీడబ్ల్యుసీ)అధికారుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో పోలవరం కార్యాలయాన్ని రాజమహేంద్రవరానికి తరలించే ప్రతిపాదనపైన చర్చ చోటు చేసుకుంది.పోలవం బ్యాక్ వాటర్ ప్రభావంపై జరిగిన చర్చలో తెలంగాణా ఈఎన్‌సీ మురళీ

≫2






మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

## ప్రత్యేక హోదా విభజన హామీల కోసం

# 26న ఢిల్లీలో ధర్నా

### డిసెంబర్ 5న జగనన్న ఇళ్లపై రాష్ట్ర వ్యాప్త ధర్నాలు

### 9న స్టీలు ప్లాంట్ కోసం పాదయాత్ర

### 12న రైతాంగ సమస్యలపై నిరసనలు

**విజయవాడ, నవంబరు 16, ప్రభాతవార్త :** రాష్ట్రానికి ప్రజలకు అడుగడుగునా నిర్లక్ష్యం, ప్రత్యేక హోదా, విభజన అంశాలు అమలు చేయకుండా మోడీ చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ 26న ఢిల్లీలో ఏపి ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో జరుగనున్న ధర్నాకు సిపిఐ తరపున సంపూర్ణ మద్దతిస్తున్నామని, ప్రత్యక్షంగా పాల్గొంటామని, ఈ ధర్నాకు సిపిఐ జాతీయ నేతలను ఆహ్వానిస్తామని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వెల్లడించారు. విజయవాడ దాసరి భవన్‌లో బుధవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులతో కలిసి ఆయన విలేకరుల నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పదేపదే రాష్ట్రానికి మోసం చేస్తోందని, దీనిని వ్యతిరేకిస్తూ రాజకీయ పార్టీలు, మేధావులు, విద్యార్థి, ప్రజా నేతలు అందరు స్పందిస్తూ ఢిల్లీకి తరలిరావాలని కోరారు. ఇటీవల ప్రధాని మోడీ రాష్ట్రానికి వస్తే, సిఎం జగన్ వైఎస్సార్సీ ప్రభుత్వం మోడీకి రెడ్ కార్పెట్ వేసి విశాఖలో మూడులక్షల మందితో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసిం దన్నారు. ఆ సభలో రాష్ట్రానికి సంబంధించిన ఏ ఒక్క అంశంపైన మోడీ స్పష్టత ఇవ్వలేదన్నారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన జరుగుతుంటే దానిపై సిఎం జగన్ గాని, మోడీ గాని సభావేదికగా ఎలాంటి హామీ ఇవ్వలేదన్నారు. కడప స్టీలు ఫ్యాక్టరికి సిఎం జగన్ ముచ్చటగా మూడోసారి భూమి పూజ చేసినా ఒక అంగుళం ముందుకు జరగలేదని, దీనిని నిరసిస్తూ డిసెంబర్ 9 నుండి అయిదు రోజుల పాటు స్టీలుప్లాంటు భూమి పూజ ప్రాంతం నుండి కడప కలెక్టరేట్ వరకు పాదయాత్రలో సిపిఐ రాష్ట్ర స్థానిక నాయకత్వం పాల్గొంటుందన్నారు. ప్రభుత్వం జగనన్నకాలనీలు నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చిం దని, ఇళ్లకు స్థలాలు ఇచ్చేటపుడు తాము రెండు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తే, ఆ ఇళ్లను ప్రభుత్వమే కట్టిస్తుందని ప్రకటించి, ఇవాళ లబ్ధిదారులే కట్టుకోవాలని నిబంధనలు విధించడంతో జగనన్న కాలనీలు పునాదులకే పరిమితమయ్యాయన్నారు. అనంతపురంలో గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి సమీక్ష సమయంలో సాక్షాతు అధికార పార్టీ ఎమ్మెల్యేలు, అధికారులు సైతం ఇసుక కొరత ఉందని కట్టుకున్న వారికి బిల్లుల జాప్యం జరుగుతోందనంటూ వాపోయారని చెప్పారు. ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలసి సిపిఐ సమావేశంలో చర్చించామన్నారు. అందుకు డిసెంబర్ 5న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు చేపట్టామన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు పంట నష్టపోతే, భీమా సౌకర్యం కల్పిస్తామని సిఎం జగన్ గతంలో ఇచ్చిన హామీ మేరకు లక్షలాది రైతులు దరఖాస్తు చేసుకుంటే వాటిని నిలిపేశారని, డిసెంబర్ 12న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాకు పిలుపునిచ్చామని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# భారత్‌కు జి20 పగ్గాలు

≫ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని వెంటనే ముగించాలని రష్యాకు విజ్ఞప్తి చేశారు. 'అణు బెదిరింపులు ఏమాత్రం ఆమోదయోగ్యంకాదు. చర్చల ద్వారా సంక్షోభాన్ని పరిష్కరించుకోవాలి. ఇది యుద్ధాల యుగం కాదు అని ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్‌లో షాంఘై కో ఆపరేషన్ సదస్సుకు హాజరైన సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోడీ సమావేశమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో 'ఇది యుద్ధాల యుగం కాదని' పుతిన్‌కు మోడీ సూచించారు. యుద్ధాన్ని ముగించేందుకు తమవంతు కృషి చేస్తామని మోడీకి పుతిన్ హామీ ఇచ్చారు. మోడీ సూచనను ఆ సందర్భంగా పాశ్చాత్య మీడియా ప్రముఖంగా ప్రస్తావించడం గమనార్హం.

జి 20 సదస్సులో ప్రధాని తాజాగా చేసిన ప్రసంగంలోనూ..ఉక్రెయిన్..రష్యా మధ్య జరుగుతున్న యుద్ధానికి త్వరగా ముగింపు పలకాలని సూచించారు. ప్రపంచ శాంతి కోసం అందరం కృషి చేద్దామని జి 20 దేశాల అధినేతలకు పిలుపునిచ్చారు. కాల్పుల విరమణపాటించి దౌత్య మార్గంలో పరిష్కారాన్నిఅన్వేషించాలని యుద్ధంలో ఉన్న ఆ రెండు దేశాలకూ సూచించారు. శాంతి కోసం అందరూ చొరవ చూపాలన్నారు. న్యూ వరల్డ్ ఆర్డర్‌ను సృష్టించే బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. శాంతి, సామరస్యం, భద్రత కోసం సమిష్టిగా కృషి చేయాలని ప్రధాని పిలుపునిచ్చారు. యుద్ధ సమయంలో ఇంధన దిగుమతుల విషయంలో భారత్‌పై ఎలాంటి ఆంక్షలు విధించొద్దని పాశ్చాత్య దేశాలకు సూచించారు. ఆంక్షలను వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు.

వాతావరణంలో మార్పులు, కొవిడ్ 19, ఉక్రెయిన్..రష్యా యుద్ధంవల్ల ప్రపంచం అతలాకుతలం అయిందన్నారు. ప్రపంచ సరఫరా గొలుసు దెబ్బతిన్నదని, దాంతో పలు దేశాలు ఇంధనం, నిత్యావసరాల విషయంలో ఇబ్బందులు పడ్డాయని గుర్తు చేశారు.

# దిక్సూచి 'శ్రీబాగ్'

≫ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ అభివృద్ధికి శ్రీభాగ్ ఒప్పందం ఓ దిక్సూచిఅని అన్నారు. ఈ ఒప్పందం ఎందుకు జరిగింది.? దానిఆవశ్యకత, రాయలసీమకు ఏం కావాలో వివరించారు. గతంలో మనమంతా మద్రాస్ ప్రెసిడెన్సీలో ఉండేవాల్లమని శ్రీకాకుళం నుంచి కర్నూలు వరకు, ఇప్పటి కర్ణాటకలో ఉన్న బళ్లారి ప్రాంతాలు సైతం తమిళనాడు రాష్ట్రంలో ఉండేవన్నారు. తమిళుల వివక్షకు గురవుతుండటంతో వారి నుంచి వేరుపడాలన్న ఆలోచన వచ్చిందన్నారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడాలంటే రాయలసీమ వాసులను కలుపుకుని పోవాల్సిన పరిస్థితుల్లో కోస్తా నాయకులు, రాయలసీమ నేతలు కలిసి కాశీనాథుని నాగేశ్వరరావు నివాసమైన శ్రీబాగ్‌లో సమావేశమై చేసుకున్న ఒప్పందమే శ్రీబాగ్‌ఒడంబడిక అనితెలిపారు. శ్రీబాగ్ ఒప్పందం జరిగి 85 ఏళ్ల అవుతున్నా ఇప్పటికీ రాయలసీమకు సరైన న్యాయంజరగలేదని చెప్పారు. నదీ జలాలు, రాజధాని, హైకోర్టు విషయంలో రాయలసీమకు అత్యధిక ప్రాధాన్యతఇవ్వాలని శ్రీబాగ్ ఒప్పందంలో ఉందన్నారు. శ్రీభాగ్‌ఒప్పందం తర్వాత తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్షచేసి అమరుడయ్యాక కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. మళ్లీ 1956లో హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. అప్పటి నుంచి కూడా శ్రీభాగ్‌ఒప్పందంవిషయంలో రాయలసీమకు అన్యాయం జరుగుతోందని అనేక పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు. 2014లో మరోసారి రాష్ట్ర విభజన జరిగిందన్నారు. విభజన తర్వాత టీడీపీ, బిజెపి కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయని, జనసేన మద్దతుగా ఉందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీబాగ్ ఒప్పందాన్ని పట్టించుకోకుండా రాజధాని, హైకోర్టును అమరావతి లోనే పెట్టారన్నారు. వీటన్నింటినీ గమనించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వికేంద్రీకరణ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. అందులో భాగంగా పరిపాలన రాజధానిగా విశాఖ పట్నం, శాసనరాజధానిగా అమరావతి, న్యాయ రాజధానిగా కర్నూలును చేయాలని ముందుకు సాగుతున్నారన్నారు. ఇలాంటి తరుణంలో రాయలసీమ వాసులుగా మన తక్షణ కర్తవ్యం ఏమిటి..? అనే ప్రశ్న అందరిలో వస్తోందని, ఇందులో భాగంగానే మన ప్రాంత ప్రయోజనాల కోసం పార్టీలకు అతీతంగా పోరాడాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. రాయలసీమకు, మరీ ముఖ్యంగా అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాకు కూడా ఏం కావాలో ఆలోచించి సాధించుకుందామని పిలుపునిచ్చారు. మన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్దామన్నారు. గతంలో కర్నూలుకు హైకోర్టు కావాలని చెప్పిన నాయకుల నోర్లు ఇప్పుడు ఎందుకు మూగబోయాయని ప్రశ్నించారు. సత్యాగ్రహ దీక్షలో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి అధ్యక్షులు కెవి.రమణ, ఉమ్మడి జిల్లా జేఏసీ కన్వీనర్ రామిరెడ్డి, ఎల్‌కెపి అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య, జేఏసీ సభ్యుడు కెపి కుమార్, పాణ్యం సుబ్రహ్మణ్యం, పలు ప్రజా సంఘాల నేతలు, న్యాయవాదులు పాల్గొన్నారు.



కృష్ణ భౌతికకాయాన్ని సందర్శించడానికి బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని పద్మాలయ స్టూడియోస్ వద్ద వెల్లువెత్తిన అభిమానులు

# కన్నీటి వీడ్కోలు

≫ స్వగృహం నుంచి కృష్ణ పార్థివదేహాన్ని పద్మాలయా స్టూడియోకు తీసుకువచ్చారు. ఈసందర్భంగా తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ఏపి సిఎం జగన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, హీరో బాలకృష్ణ దంపతులు, ఏపీ మంత్రి రోజా, ఎంపి రఘురామ కృష్ణంరాజు, మాజీ మంత్రి సుజనాచౌదరి, ఎమ్మెల్యే దానం నాగేందర్, డైరెక్టర్ శేఖర్ కమ్ముల, కోటశ్రీనివాసరావు, మ్యూజిక్ డైరెక్టర్ మణిశర్మ, తారకరత్న, అలీ, పరుచూరి గోపాలకృష్ణ, దిల్‌రాజులతోపాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కృష్ణ పార్థివ దేహానికి నివాళ్లు అర్పించారు.

కృష్ణ పార్థీవదేహాన్ని అభిమానుల సందర్శనార్థం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జూబ్లీహిల్స్‌లోని పద్మాలయా స్టూడియోలో ఉంచారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అభిమానులు పెద్దఎత్తున తరలిరావడంలో స్టూడియో పరిసర ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అభిమానులు నివాళ్లు అర్పించేందుకు అవకాశం కల్పించారు. అలాగే కృష్ణ స్వగ్రామం బుర్రిపాలెం నుంచి కూడా పెద్దఎత్తున గ్రామస్తులు, అభిమానులు తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. కృష్ణ ఫోటోలతో కూడిన జెండాలు, ఫ్లకార్డులుతో అభిమానులు సూపర్‌స్టార్ కృష్ణ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.

**అశేష అభిమానుల మధ్య అంతిమయాత్ర..**

పద్మాలయా స్టూడియో నుంచి మహాప్రస్థానానికి అంతిమయాత్ర మధ్యాహ్నం 2.30గంటలకు ప్రారంభమైంది. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం అంతిమయాత్రకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంలో కృష్ణ పార్థివదేహాన్ని ఉంచారు. అంతియయాత్ర ప్రారంభానికి ముందు స్టూడియో వద్ద పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం బాణాసంచా కాల్చి అశేష అభిమానుల మధ్య అంతిమయాత్ర ప్రారంభం కాగా ..కుటుంబసభ్యులు ప్రత్యేక వాహనంలో మహాప్రస్థానంకు చేరుకున్నారు.

**అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు ..**

కుటుంబసభ్యులు, సినీప్రముఖుల మధ్య ప్రభుత్వం అధికారిక లాంచనాలతో కృష్ణ అంత్యక్రియలు నిర్వహించింది. మహాప్రస్థానంలో మాదాపూర్ డిసిపి శిల్పవల్లి ఆధ్వర్యంలో పోలీసులు గాల్లోకి మూడురౌండ్ల కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. బావ ఎంపి గల్లాజయదేవ్ ఆయన వెంటరాగా .. మహేష్ బాబు తన తండ్రి కృష్ణ చితికి నిప్పంటించి అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు.

## వారం - వర్జ్యం

**17-11-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
నవమి తె.05-23; మఖ సా.06-22
శేష వర్జ్యం ఉ.07-00
తిరిగి వర్జ్యం రా.02-58 ల 04-41
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:16/11/22

DAY - SINGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 269481
2nd Prize Rs.7000/- 55340
3rd Prize Rs.3500/-
03348 15824 15890 34060 44379
52816 80371 88729 92313 98038
4th Prize Rs.200/-
1629 2336 2840 3611 3961 4677 6674
6896 8799 9956
5th Prize Rs.100/-
0243 0515 1059 2088 2787 2809 3133
4276 4283 9452
6th Prize Rs.50/-
0009 1815 3071 4574 6149 7056 8976
0277 1887 3103 4636 6204 7139 9077
0317 1960 3189 4679 6304 7389 9437
0429 2061 3343 4717 6339 7495 9457
0501 2240 3401 4775 6367 7736 9498
0804 2256 3491 4827 6443 7772 9515
0866 2302 3718 4833 6489 7931 9569
1052 2372 3758 5014 6660 7977 9697
1111 2376 3798 5039 6774 8237 9808
1260 2468 3957 5377 6803 8452 9928
1326 2510 4100 5630 6843 8538
1333 2730 4226 5778 6850 8685
1378 2783 4456 5919 6901 8771
1473 2838 4484 5920 6946 8826
1542 3046 4542 6077 6980 8933

DAY - KUIL SERIES Dr No:161
1st Prize Rs.100000/- 458536
2nd Prize Rs.7000/- 21569
3rd Prize Rs.3500/-
09567 24995 27010 40559 50707
54143 66082 74203 83224 89731
4th Prize Rs.200/-
0156 0820 3529 4219 5378 6264 7565
7844 8812 9447
5th Prize Rs.100/-
0638 2916 2929 3678 3798 3930 4880
5516 7941 8094
6th Prize Rs.50/-
0018 1954 3737 5372 6804 8404 9612
0223 2138 3791 5493 6885 8433 9665
0274 2546 3883 5595 6985 8461 9690
0319 2576 3952 5811 7236 8510 9705
0415 2823 3997 5812 7275 8676 9722
0717 2983 4127 5828 7471 8759 9723
0725 3003 4268 5911 7481 8866 9766
0822 3046 4300 5919 7497 8995 9942
1081 3064 4354 6074 7537 9082 9986
1182 3089 4420 6248 7632 9092 9989
1250 3428 4895 6476 7755 9368
1399 3454 4927 6554 7828 9455
1595 3556 5036 6626 7829 9462
1764 3583 5251 6700 8178 9532
1848 3672 5361 6714 8310 9536

**ROSA DEER PEARL WEDNESDAY**
DrawDate on:16/11/22

DAY - ROSA SERIES Dr No:161
1st Prize Rs.100000/- 893405
2nd Prize Rs.7000/- 29460
3rd Prize Rs.3500/-
06606 24214 37434 57484 58346
67060 69126 85708 92015 99493
4th Prize Rs.200/-
0446 0887 1146 1160 3021 7012 7460
8329 9890 9926
5th Prize Rs.100/-
0822 1473 3161 3665 4243 5050 8869
9438 9506 9798
6th Prize Rs.50/-
0188 1993 3719 4973 6864 7891 9054
0359 2026 3735 5216 6969 8028 9090
0435 2204 3800 5438 6988 8038 9203
0440 2401 3926 5618 7244 8062 9249
0555 2462 3959 5706 7261 8238 9390
0600 2618 4086 5730 7306 8269 9523
0607 2624 4224 5834 7465 8578 9592
0925 2775 4281 5883 7513 8637 9685
0930 2801 4474 5929 7533 8753 9816
1037 2951 4532 6126 7579 8814 9828
1231 3037 4545 6195 7591 8863
1322 3283 4604 6203 7649 8942
1553 3437 4869 6292 7691 8945
1658 3485 4945 6421 7759 8959
1757 3710 4964 6840 7796 8988

DAY - DEER SERIES Dr No:161
1st Prize Rs.100000/- 169649
2nd Prize Rs.7000/- 36461
3rd Prize Rs.3500/-
06124 07321 10786 11756 18634
21810 35686 44696 50085 94211
4th Prize Rs.200/-
2279 3538 3870 4082 5403 5770 6210
7033 9437 9751
5th Prize Rs.100/-
1000 3546 3919 3956 4181 6520 7373
7436 8114 8769
6th Prize Rs.50/-
0302 1235 2401 3224 5162 6979 8901
0347 1300 2425 3605 5222 7303 9158
0402 1386 2469 3692 5283 7477 9250
0423 1475 2685 3885 5315 7697 9285
0454 1525 2699 3998 5467 7717 9376
0554 1808 2731 4151 5484 7837 9390
0563 1889 2732 4165 5498 7973 9602
0616 1952 2765 4194 5728 7997 9669
0617 2129 2772 4265 5800 8028 9678
0624 2194 2834 4490 6260 8183 9956
0713 2239 2855 4556 6378 8264
0830 2260 2883 4640 6413 8277
0899 2330 2943 4720 6636 8415
0981 2370 2970 4747 6681 8424
1176 2393 3175 5104 6960 8712

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:16/11/22

DAY - THANGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 719238
2nd Prize Rs.7000/- 30463
3rd Prize Rs.3500/-
06072 11336 19004 43498 48922
66693 73640 91748 95589 97407
4th Prize Rs.200/-
0363 4060 4062 4331 4531 4855 5353
8139 8804 8923
5th Prize Rs.100/-
0855 1488 2429 3124 5649 6026 6716
6905 7215 8751
6th Prize Rs.50/-
0031 1392 2749 4311 6057 7563 9125
0094 1571 2801 4486 6135 7708 9172
0307 1708 2814 4540 6174 7737 9173
0376 1718 2941 4903 6457 7772 9179
0548 1775 3136 5034 6641 7803 9381
0619 1799 3187 5195 6687 8238 9622
0775 1821 3241 5284 6867 8244 9656
0790 1912 3263 5291 7195 8443 9855
0834 2263 3499 5364 7262 8453 9887
0968 2339 3556 5476 7306 8473 9911
1152 2557 3666 5503 7329 8534
1220 2676 3864 5517 7355 8670
1322 2682 3887 5539 7382 8780
1354 2702 3906 5583 7499 8910
1380 2744 3976 5623 7543 8952

DAY - VAIRAM SERIES Dr No:20
1st Prize Rs.50000/- 534862
2nd Prize Rs.7000/- 44412
3rd Prize Rs.3500/-
00714 05924 14019 39206 40127
44660 48172 55349 72564 83690
4th Prize Rs.200/-
0644 3673 4352 4462 6104 7127 7393
8169 8883 9729
5th Prize Rs.100/-
2162 3013 3968 4265 5061 6018 6860
8419 9298 9664
6th Prize Rs.50/-
0030 1420 2625 4544 5703 7210 8467
0307 1435 2711 4590 5706 7238 8555
0477 1455 2773 4613 5823 7311 8575
0552 1564 3097 4843 6065 7404 8652
0642 1673 3355 5178 6276 7504 8932
0729 1693 3403 5184 6302 7756 9195
0837 1823 3525 5280 6614 7793 9668
0957 1851 3687 5389 6656 7808 9686
1010 2092 3813 5419 6720 7901 9793
1125 2113 3850 5483 6730 7936 9945
1136 2212 3931 5508 6787 8064
1184 2312 3943 5533 6793 8204
1247 2325 4021 5603 6875 8272
1273 2414 4085 5630 6969 8289
1380 2580 4239 5631 7018 8450

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:16/11/22

DAY - NALLANERAM SERIES Dr No:161
1st Prize Rs.50000/- 538992
2nd Prize Rs.7000/- 17392
3rd Prize Rs.3500/-
08133 09278 10773 14789 18081
46910 69327 71321 73355 75997
4th Prize Rs.200/-
0885 1080 1189 1956 2566 3449 5471
7292 8270 9694
5th Prize Rs.100/-
0202 0258 0638 0880 2198 5162 7653
8004 9024 9807
6th Prize Rs.50/-
0088 1181 2449 4294 6022 7844 9407
0098 1267 2697 4386 6033 7910 9552
0416 1293 2927 4516 6260 7915 9571
0455 1308 2962 4579 6294 7922 9672
0560 1371 3223 4652 6363 8129 9678
0590 1479 3320 4759 6398 8171 9686
0609 1631 3423 4816 6681 8552 9754
0704 1694 3451 4969 6741 8564 9782
0720 1725 3808 5381 6834 8654 9802
0814 1785 3919 5453 6839 8790 9995
0830 1970 3936 5486 6871 8827
0842 1994 4104 5642 6892 8847
0943 2038 4218 5666 7126 8917
0977 2143 4247 5764 7394 8975
1034 2209 4289 5781 7481 9279

DAY - MANI SERIES Dr No:20
1st Prize Rs.50000/- 924130
2nd Prize Rs.7000/- 31879
3rd Prize Rs.3500/-
04966 20456 25822 42323 47569
70067 71245 79288 80639 82138
4th Prize Rs.200/-
1646 2397 2657 3324 4440 5455 5459
8343 8418 9523
5th Prize Rs.100/-
1980 3120 3752 4683 5772 6437 7278
7922 7931 9540
6th Prize Rs.50/-
0055 1019 2527 4319 5427 7031 8697
0223 1119 2662 4377 5503 7232 8744
0290 1200 2667 4520 5649 7395 8781
0328 1352 2815 4540 5676 7423 8951
0334 1428 2818 4704 5782 7456 9255
0342 1643 2946 4756 5943 7862 9411
0377 1656 2967 4863 5946 7868 9451
0544 2009 3155 4975 6011 7944 9543
0565 2053 3294 5038 6037 8364 9622
0582 2068 3334 5046 6196 8507 9828
0591 2088 3338 5145 6482 8538
0696 2256 3416 5177 6499 8556
0697 2267 3451 5198 6514 8574
0767 2317 4013 5218 6662 8626
0915 2354 4156 5382 6808 8629

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:16/11/22

DAY - KUMARAN SERIES Dr No:161
1st Prize Rs.50000/- 232453
2nd Prize Rs.7000/- 44715
3rd Prize Rs.3500/-
11697 22341 30359 39100 53876
61810 72800 88007 93527 93853
4th Prize Rs.200/-
0156 1083 1478 1823 2140 2717 3092
3521 3676 6457
5th Prize Rs.100/-
0486 0871 1124 1357 1490 1717 2973
4025 7555 9842
6th Prize Rs.50/-
0152 2631 4376 5734 6993 8077 9375
0686 2646 4576 5756 7018 8142 9394
0792 2806 4585 5762 7025 8330 9439
0851 3081 4769 5913 7224 8362 9636
1046 3191 4873 6036 7311 8382 9645
1138 3207 4951 6091 7322 8508 9684
1207 3328 4964 6128 7395 8520 9702
1570 3353 5076 6192 7613 8575 9795
2258 3446 5090 6289 7831 8732 9851
2299 3784 5304 6418 7841 8734 9944
2390 3839 5473 6445 7852 8745
2565 3860 5643 6473 7873 8971
2569 3940 5649 6623 7877 9168
2603 4191 5669 6707 7910 9171
2606 4292 5728 6936 8010 9260

DAY - VISHNU SERIES Dr No:161
1st Prize Rs.50000/- 134756
2nd Prize Rs.7000/- 54213
3rd Prize Rs.3500/-
02172 20655 21947 29400 29545
48974 77070 80879 96398 99082
4th Prize Rs.200/-
0246 1516 1782 2237 2387 5338 8130
9511 9898 9913
5th Prize Rs.100/-
0386 1224 2099 3930 4085 4493 4818
4960 6867 9940
6th Prize Rs.50/-
0182 1793 3019 4628 6432 7814 9134
0291 1799 3083 4644 6537 8011 9141
0401 1854 3194 5015 6568 8222 9181
0442 1862 3366 5139 6603 8236 9227
0456 2011 3685 5187 6606 8242 9285
0539 2212 3963 5194 6624 8581 9546
0553 2411 4007 5254 6772 8628 9689
0599 2506 4041 5446 6920 8678 9711
0667 2638 4057 5450 7343 8694 9876
0753 2781 4122 5457 7409 8822 9895
0778 2860 4129 5542 7541 8897
0968 2880 4209 5600 7593 8923
1138 2909 4377 5841 7694 8943
1554 2924 4400 5899 7763 8963
1655 2963 4405 5934 7804 9041

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:16/11/22

SWARNALAXMI SERIES Dr No:161
1st Prize Rs.50000/- 241602
2nd Prize Rs.7000/- 74792
3rd Prize Rs.3500/-
17530 28772 39166 39795 41409
52202 63216 74650 85815 96200
4th Prize Rs.200/-
0858 1887 2798 4053 5780 5992 6977
9194 9698 9707
5th Prize Rs.100/-
1171 1304 4228 4842 5097 7754 8091
9188 9600 9656
6th Prize Rs.50/-
0039 0713 2191 3735 5302 7394 9125
0044 0882 2221 3835 5369 7445 9264
0050 1208 2494 3840 5388 7551 9334
0135 1222 2827 3921 5811 7602 9405
0136 1232 2871 3933 5849 7790 9411
0227 1362 2928 4372 5886 7996 9479
0262 1461 3008 4642 6043 8018 9758
0280 1475 3014 4676 6551 8330 9805
0349 1492 3024 4742 6599 8421 9988
0383 1641 3037 4981 6967 8590 9993
0388 1681 3164 5008 7015 8595
0417 1750 3330 5040 7116 8616
0515 1921 3492 5154 7143 8839
0565 2020 3568 5289 7248 8957
0626 2175 3619 5293 7341 9014

DAY - LION SERIES Dr No:20
1st Prize Rs.50000/- 638139
2nd Prize Rs.7000/- 51598
3rd Prize Rs.3500/-
16531 27433 38203 38818 49103
51257 62589 73533 84599 95301
4th Prize Rs.200/-
0457 0783 0841 2250 4065 4331 6176
6583 7323 9311
5th Prize Rs.100/-
0514 0908 1249 1989 2588 3007 7120
7453 7590 7667
6th Prize Rs.50/-
0056 1162 2909 4227 5770 7407 8419
0165 1564 3171 4304 6173 7436 8679
0356 1615 3179 4366 6243 7614 8697
0452 1673 3190 4535 6492 7778 8786
0472 2027 3267 4609 6510 7781 8905
0502 2294 3343 4657 6513 7785 8949
0531 2336 3400 4812 6521 7896 9019
0663 2337 3450 4937 6587 7951 9302
0664 2383 3671 4976 6608 8008 9392
0758 2428 3873 5028 6662 8042 9803
0814 2558 3944 5175 6778 8072
0867 2563 4066 5384 6922 8083
0960 2848 4109 5610 6927 8106
1113 2887 4127 5617 7097 8120
1147 2891 4206 5682 7402 8276

# హీరో కృష్ణకు సిఎం జగన్ అంతిమనివాళి

**విజయవాడ,నవంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** హీరో కృష్ణ ఆకస్మిక మరణం వ్యక్తిగతంగా తమ కుటుంబాన్ని తీరని లోటని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. సూపర్ స్టార్ కృష్ణ పార్థివ దేహానికి నివాళులర్పించేందుకు ఏపీ సీఎం జగన్ బుధవారం ఉదయం హైదారాబాద్ చేరుకున్నారు. పద్మాలయ స్టూడియోలో కృష్ణ పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించారు. తమ కుటుంబానికి, తన తండ్రిగారికి కృష్ణతో ఉన్న అనుబంధం మరువలేనిదన్నారు. కృష్ణకు నివాళిని అర్పించే సందర్భంలో సీఎం జగన్ ఆయన కుమారుడు మహేష్‌బాబును పరామర్శించారు. తాను, ప్రభుత్వం ఎప్పుడు కృష్ణ కుటుంబానికి అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలన్నారు, కృష్ణ చలన చిత్ర రంగానికి చేసిన సేవలకు తమ ప్రభుత్వం సముచిత గుర్తింపును ఇస్తుందని తెలిపారు. తమకు కృష్ణగారు అత్యంత ఆప్తులని, ఆయన అనేక సందర్భాల్లో అప్పట్లో దివంగత సీఎం రాజశేఖరరెడ్డికి అందించిన సహకారాన్ని జగన్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఒకే ఏడాది తండ్రిని, తల్లిని, అన్నను కోల్పోవడం దురదృష్టకరమన్నారు. కృష్ణ లాంటి ఉన్నత వ్యక్తిత్వం ఎవ్వరికి రాదన్నారు. కృష్ణ అల్లుడు, ఎంపీ గల్లా జయదేవ్, కుమార్తె పద్మావతి దంపతులు, సుధీర్‌బాబు, ప్రియదర్శిని దంపతులు, మంజులా, సంజయ్ స్వరూప్ దంపతులు, నమ్రత, గౌతమ్‌తో పాటు ఇతర కుటుంబసభ్యులను ఆయన పేరు, పేరునా పలకరించారు. వారందరిని ధైర్యంగా ఉండాలని కోరారు. కృష్ణ సోదరుడు ఆదినారాయణరావును సిఎం జగన్ పరామర్శించారు. జగన్ కృష్ణ భౌతికకాయానికి నివాళిని అర్పించే సందర్భంలో అక్కడే ఉన్న హిందుపురం ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణను, తెలంగాణా సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను పలుకరించారు. వారికి ఆయన నమస్కారం చేసారు. వారాయనకు ప్రతి నమస్కారం చేసారు. సినిమాటోగ్రఫీ జగన్ కార్యక్రమాల వ్యవహారకర్త ఎంఎల్సీ తలశిల రఘురామ్, ఎంఎల్సీ మొండితోక అరుణ్ కుమార్ సీఎం జగన్‌ను అనుసరించి ఉన్నారు. కృష్ణకు తుది వీడ్కోలు పలికిన అనంతరం సీఎం జగన్ హైదారాబాద్‌నుంచి బయలుదేరి విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ నుంచి తాడేపల్లిలోని తన నివాసగృహానికి చేరుకున్నారు.

# ఉమ్మడి సర్వే లేదు..

≫ధర్ బ్యాక్ వాటర్ ప్రభావం కారణంగా భద్రాది - కొత్తగూడెం జిల్లాలో ముంపు ఉంటుందని వాదించారు. దీనిపై స్వతంత్ర సంస్థతో సమగ్ర అధ్యయం చేయాలని డిమాండ్ చేసారు. 827 ఎకరాలకుపైగా భూమి మునిగిపోతుందని, తెలంగాణా నిపుణుల కమిటీ నివేదికనుఇచ్చినట్లు ఆయన సమావేశంలో ప్రస్తావించారు. అయితే ఏపీఈఎన్సీ శశిభూషణ్ తెలంగాణా అభ్యంతరాలను తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా పోలవరం ప్రాజెక్టుకు ఇబ్బంది కలిగించేందుకు జరుగుతున్న ప్రయత్నంగా తెలిపారు. రెండు రాష్ట్రాల పరిధిలో ముంపు అంశాలకు సంబంధించి సర్వే నిర్వహించిన విషయం సమావేశంలో చర్చకు వచ్చింది. వీటన్నిటి నడుమ పోలవరం నిర్వాసితులకు ఏపీ కల్పిస్తున్న పునరావాసం తదితరంశాలను ఎపి జలవనరుల శాఖ కమీషనర్ శశిభూషణ్ వివరించారు. ఈ సమావేశం గురించిఏపీఈఎన్సీ నారాయణరెడ్డి, కృష్ణాగోదావరి భవన్‌లో పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ బేటీలో 15 అంశాలపై చర్చించినట్లు ఏపీఈఎన్సీ నారాయణరెడ్డి తెలిపారు. వరదలతో ప్రాజెక్టు పనుల్లో జాప్యం జరిగిందన్నారు. 2023 జూన్‌లోపు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. ప్రాజెక్ట్ కాపర్ డ్యామ్ పనులు జనవరి చివరి నాటికి పూర్తవుతాయన్నారు. 2023 డిసెంబర్ నాటి పోలవరం పనులు కొలిక్కి వస్తాయనిఇ తెలిపారు. పోలవరం బ్యాక్ వాటర్‌పై ఉమ్మడి సర్వే అనేది ఉండదన్నారు. అన్ని అంశాలపై ఆమోదం వచ్చిన తరువాతనే కేంద్రం. సీడబ్ల్యూసీ ప్రాజెక్టు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు. ఇప్పుడు అభ్యంతరాలు పెట్టడం సరికాదన్నారు.

# టాటా వ్యాన్

≫ మండలాలు తదితర ప్రాంతాలకు చెందిన కాళికాదేవీ వేషాలు వేసే కళాకారులు కాగా, అనకాపల్లి జిల్లా కసింకోటలో జరిగే పరమటమ్మ దేవత ఉత్సవాల్లో పాల్గొనేందుకు మ్యాజిక్ వ్యాన్‌పై వెళ్తుండగా మంగళవారం అర్ధరాత్రి 12గంటల నుండి 1గంట సమయం మధ్యలో డ్రైవర్ వేగంగా ముందుకు వెళ్తున్న లారీని తప్పించే ప్రయత్నంలో ఎడమ వైపు నుండి వెళ్లేందుకు ప్రయత్నించగా అప్పటికే రోడ్డు పక్కనే ట్రాలీ ఆగి ఉండటంతో దాని వెనుక నుండి ఢీకొట్టాడు.

దీంతో అప్పటికే గాఢ నిద్రలో ఉన్న కళాకారులు హాహాకారాలు చేస్తూ అరుపులు పెట్టడంతో రోడ్డుపై వెళ్లే వాహనదారులు పోలీసులకు సమాచారం తెలపడంతో హుటాహుటీన గండేపల్లి ఎస్సై గణేష్‌కుమార్ తన సిబ్బందితో వచ్చి వ్యాన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను బయటకు తీసి ఆరు అంబులెన్స్‌లలో రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉంగుటూరు మండలం నారాయణపురంకు చెందిన దుబాకుల ప్రసాద్ (47) అక్కడికక్కడే మృతిచెందగా, ఉండ్రాజవరం మండలం చివటంకు చెందిన గారపాటి మహేష్ (20), నల్లజర్ల మండలం నబాపేటకు చెందిన పెనుమాక మంగమ్మ (30) నల్లజర్లకు చెందిన నల్లకాసుల వెంకట్రావు అనే కొండబాబు డ్రైవర్ రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు.

నల్లజర్లకు చెందిన బాజీనరాజు, చేబ్రోలు కైకారంకు చెందిన చింత కింద మహేష్, చిట్టినపాడుకు చెందిన పూర్ణనాగ రాజు, దేవదాసు ఆశీర్వాదం, కుమారదేవంకు చెందిన చిడిపి నాగేంద్రబాబు, నర్సంపేటకు చెందిన గణిపాక హారతి, భీమడోలుకు చెందిన ఏసుపోగుల మణికంఠలకు తీవ్ర గాయాలయ్యాయి. మరో ఇద్దరు గొల్లపల్లి విష్ణు, ఎంపండులకు ఎటువంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడ్డారు. సంఘటన స్థలాన్ని పెద్దాపురం డిఎస్పి సుంకర మురళీ మోహన్, జగ్గంపేట సిఐ సూర్య అప్పారావు, గండేపల్లి ఎస్సై గణేష్ కుమార్, కిర్లంపూడి ఎస్సై తిరుపతిరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ బాధ్యతలు అధికం. ముఖ్యమైన పనులు పూర్తి అవుతాయి.

**వృషభం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. దేశాంతర ప్రయాణ సూచన.

**మిథునం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. క్రయ-విక్రయాలు లాభం.

**కర్కాటకం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. బ్యాంకు రుణాలు మంజూరు.

**సింహం:** సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. గృహ ప్రాప్తి.

**కన్య:** అనుకోని ధన లాభ సూచన. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**తుల:** శుభ వార్తలు వింటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**వృశ్చికం:** విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం. వృత్తి వ్యాపారులకు లాభం.

**ధనుస్సు:** అనాథాశ్రమాలకు ఇతోధికంగా ఆర్థిక చేయూతనిస్తారు. వాహన యోగం.

**మకరం:** వృథా కాలక్షేపం చేస్తారు. చోర భయం పొంచి వుంది. చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** స్థిరాస్థి కలిసొస్తుంది. భూ వివాదాలు తీరుతాయి.

**మీనం:** సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
64.10కోట్లు
మరణాలు-66.18 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 501
మరణాలు - 2

**తెలంగాణలో**

తాజా కేసులు- 22
మృతులు -0

# అన్ని ప్రాంతాల అభివృద్ధికే వికేంద్రీకరణ


ర్యాలీ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ

## ఎంఎల్ఎ బియ్యపు మధుసూదనరెడ్డి

## శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో భారీ ర్యాలీ

**శ్రీకాళహస్తి,నవంబరు 16 ప్రభాతవార్త:** సామాజిక న్యాయం, ప్రాంతాలసమానాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముందుచూపుతో వికేంద్రీకరణను చేపడితే దుష్ట చతుష్టయం ప్రజలను తప్పు దారి పట్టించేందుకు పడుతున్న శ్రమను జనం గమని స్తున్నారని రాబోవు ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కకుండా చేస్తారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. బుధవారం పుణ్యక్షేత్రమైన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో భారీ ఎత్తున వికేంద్రీకరణకు మద్దతుగా ర్యాలి,సభను నిర్వహించారు. కొత్త తరహాలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నారదపుష్కరణిలో పార్టీ జెండాలను కట్టి విశేషసంఖ్యలో మహిళల్ని సమీకరించారు. విద్యార్థులతో నిండింది. ఈ సందర్భంగా శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ సీమ అభివృద్ధికి, కోస్తాంధ్ర రాయలసీమ రాజకీయ నాయకులు శ్రీబాగ్ నివాసంలో సమావేశమై రాయలసీమకు హైకోర్టుతో సహా ప్రజా వనరులను పునఃపంపిణి చేయటానికి అంగీకరించారని ఈ ఒప్పందానికి 85 సంవత్సరాలు పూర్తి అయ్యింది. అయితే ఇప్పటి వరకు పరిపాలించిన రాజకీయ పార్టీలు పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి యువనాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తుంటే ప్రతి పక్షాలు అడ్డుకోవటానికి ప్రయత్నించటం దురదృష్టకరమన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రాన్ని పరిపాలించిన రాజకీయ పక్షాలు తీసుకున్న నిర్ణయాలతో ప్రాంతీయ అసమాతలు చోటు చేసుకొని ఒక్క ప్రాంతం తప్ప మిగిలిన ప్రాంతాలు వెనుకబడ్డాయన్నారు. ఇక విభజన రాష్ట్రాన్ని పరిపాలించిన నాయకుడు కూడా గతంలో చేసిన తప్పిదాలే ఐదేళ్ల చేసి రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసారని ధ్వజమెత్తారు.

**సీమను అభివృద్ధి చేయటం ఇష్టం లేదా?**

స్వాతంత్ర్యానంతరం పరిపాలించిన రాజకీయ పార్టీలు, రాయలసీమ నుంచి వెళ్ళిన నాయకులు కూడా రాయలసీమ అభివృద్ధిని కాంక్షించలేకపోయారని దృష్టి పెట్టలేదన్నది జగమెరిగిన సత్యం. నేడు కర్నూల్‌లో హైకోర్టు ఏర్పాటు చేయటం వల్ల మెరుగైన ప్రజాసేవ,మౌళిక సదుపాయాలు మెరుగుపరచటం ద్వారా ఈ ప్రాంతంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఎంఎల్ఏ వివరించారు. ముఖ్యమంత్రి మహోన్నతాశయంతో హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పనులు 93శాతం పూర్తయ్యాయి. రాయలసీమలోని కరువు పీడిత ప్రాంతాలకు లబ్ది చేకూర్చేలా 2023 నాటికి పూర్తి చేయటానికి సన్నాహాలు చేస్తున్నారన్నారు. కడప స్టీల్ ప్లాంట్ 2024 మార్చి నాటికి పూర్తిగా ఏర్పాట్లు అయ్యి ప్రారంభం అవుతుందని అలాంటి అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాల చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఆయనతోపాటు పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, బిసి నాయకుడు లోకేష్‌యాదవ్,పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా

# 'ఎస్వీవేద విజ్ఞానపీఠం'

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సనాతనధర్మాన్ని దేశవ్యాప్తంగా మరింత విస్తృతంగా ప్రచారం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం వేదాలను పరిరక్షించేందుకు వేదవిజ్ఞానపీఠం నిర్వహిస్తోంది. టిటిడి కార్యకలాపాల్లో వేదపరిరక్షణ ఒకటి. సమాజహితం కోసం వేదవిజ్ఞానాన్ని అందరికీ అందించేందుకు అనేక చర్యలు చేపడుతోంది. శేషాచలంకొండల్లో సప్తగిరుల్లో ఆహ్లాదరకరమైన వాతావరణంలో ప్రకృతి ఒడిలో తిరుమలలో ధర్మగిరిలో వేద విద్యను అందిస్తోంది. ఈ వేదవిజ్ఞాన పాఠశాలలో వేదం, ఆగమం, స్మార్థం, దివ్య ప్రబంధ కోర్సులను ఇప్పటి వరకు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. రానున్న విద్యా సంవత్సరం నుంచి ఉన్నతకోర్సులైన శాస్త్రాలు, దర్శనాలు, వేదాంగాలు, ధర్మ శాస్త్రం, పురాణేతిహాసాలతో బాటు పరిశోధనలకు పెద్దపీట వేస్తూ నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా ఎస్వీవేదవిజ్ఞానపీఠం అడుగులేస్తోంది. 1884లో తిరుమలలో టిటిడి వేదపాఠశాలను స్థాపించింది. 132 సంవత్సరాల సుదీర్ఘచరిత్ర ఉన్న పాఠశాలగా ఇది గుర్తింపు పొందింది. 1992లో తిరుమలలో వేదపాఠశాలను నిర్మించిన టిటిడి, ఇక్కడ 7 వేదశాఖలు,5 అగమ శాఖలు, 4 స్మార్థశాఖలు, ఒక దివ్యప్రబంధశాఖ మొత్తం 17శాఖలు ఉన్నాయి. మొత్తం 535మంది విద్యార్థులు, 48మంది అధ్యాపకులు ఉన్నారు. 12 సంవత్సరాల కాలపరిమితి గల వేదశాఖల్లో ప్రవేశానికి 10నుంచి 12ఏళ్ల మధ్యవయస్సు ఉండి. ఐదవతరగతి ఉత్తీర్ణులై, ఉపనయనం పూర్తయిన వారు 8ఏళ్ళ కాలపరిమితిగల ఆగమ, స్మార్థ, దివ్యప్రబంధ కోర్సుల్లో ప్రవేశానికి 12 నుంచి 14 ఏళ్ళలోపు వయసుండి ఏడోతరగతి ఉత్తీర్ణులైన, ఉపనయనం పూర్తయిన విద్యార్థులు అర్హులు. ప్రవేశం పొందిన విద్యార్థులకు భోజనం, వసతి, వస్త్రాలు, పుస్తకాలు ఉచితంగా అందజేస్తారు. అన్ని శాఖల విద్యార్థులకు సంస్కృతం బోధిస్తారు. వేద విద్యార్థులకు కోర్సు ప్రారంభంలో 3లక్షలు రూపాయలు ఆగమ, స్మార్థ, దివ్యప్రబంధం విద్యార్థులకు ఒకలక్ష డిపాజిట్ చేస్తారు. వేదపాఠశాలలో విద్యార్థుల దృష్టి అంతటా అభ్యసనపైనే ఉండేలా రోజువారీ సమయాన్నిపెంచారు. నేర్చుకున్న పాఠ్యాంశాలను సాధన చేసేందుకు ఉదయం, మధ్యాహ్నం కలిపి నాలుగు గంటలు సమయం పెంచారు. శారీరక, మానసిక వికాసం కోసం ప్రతి రోజూ క్రీడలు నిర్వహిస్తున్నారు. టిటిడిలో ఖ్యాతి చెందిన అర్చకులందరూ ఈ వేదపాఠశాలలో విద్య నభ్యసించిన వారే. సుందరవరద భట్టాచార్య, ఎన్ఎకె శ్రీనివాసాచార్య, పెద్దజీయర్‌స్వామి తదితరులు ఉన్నారు. పలువురు విద్యార్థులు దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాలు, మఠాల్లో ఉపాధి అవకాశాలుపొందారు. పలువురు విద్యార్థులు విదేశాల్లోని ఆలయాల్లోనూఅర్చకులుగా స్థిరపడ్డారు.

## పద్మావతిఅమ్మవారికి రూ.6.70లక్షల విలువైన వెండి వస్తువులు విరాళం



**తిరుమల, నవంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయానికి కూడా దాతలు తమవంతుగా అవసరమైన వస్తువులు విరాళాల రూపంలో అందజేస్తున్నారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన అమిత్‌అగర్వాల్ 6.70లక్షల రూపాయలు విలువైన 11 కిలోల బరువుగల 20 వెండి టంబర్లను విరాళమిచ్చారు. ఈ విరాళాలను బుధవారం ఉదయం పద్మావతి అమ్మవారి ఆలయంలో దాత అమిత్ అగర్వాల్ ఆలయ ఎఇఓ ప్రభాకర్‌రెడ్డి, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు తాళ్ళ ప్రసాద్, దాము, ఆలయ అర్చకులు బాబుస్వామికి అందజేశారు. అమ్మవారికి నిర్వహించే పలు సేవల్లో వీటిని వినియోగిస్తామని ఆలయ అధికారులు తెలిపారు.

# రాజకీయాలల్లో మచ్చలేని నేత కోట్ల విజయభాస్కరరెడ్డి


కోడుమూరులో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

## టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు

**కర్నూలు, నవంబరు 16 ప్రభాతవార్త బ్యూరో :** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మూడు రోజులు జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం మధ్యాహ్నం కర్నూలుకు చేరుకున్న బాబుకు ఓర్వకల్ ఎయిర్పోట్‌లో కర్నూలు, నంద్యాల జిల్లాల టిడిపి అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, గౌరు వెంకటరెడ్డి జిల్లా నాయకులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, కోట్ల సుజాతమ్మ,గౌరు చరితరెడ్డి, టిజి భరత్, బిసి జనార్ధన్‌రెడ్డి, జయనాగేశ్వరరెడ్డి, కేయి ప్రభాకర్, ఎన్ ఎండి ఫరూక్,తిక్కారెడ్డి, ధర్మారం సుబ్బారెడ్డి, నాగేశ్వరరావుయాదవ్, మల్లెలరాజశేఖర్ తదితరులు ఘనస్వాగతం పలికారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు కర్నూలు, కోడుమూరు, పత్తికొండ నియోజకవర్గాల్లో బాబు పర్యటించారు. ఈ సందర్భంగా కోడుమూరులోని మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజభాస్కర్‌రెడ్డికి విగ్రహానికి పులమాల వేసి నివాళ్లు అర్పించారు. ప్రజలను ఉద్దేశించిన బాబు మట్లాడుతూ రాజకీయాలలో మచ్చలేని నాయకుడు కోట్ల విజయభాస్కర్‌రెడ్డి అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారాడని ధ్వజమెత్తారు. రోడ్లపై గుంతలను పూడ్చలేనోళ్లు మూడు రాజదానులు కడతారా తమ్ముళ్లు అంటూ ఎద్దేవా చేశారు.

కోట్ల ప్రభుత్వ హయంలో తాను ఒక సారీ మంత్రిగా మరోసారి ప్రతి పక్ష నేతగా పని చేశానని గుర్తు చేసుకున్నారు. నీతికి నిజాయాతీకి మారుపేరైనా కోట్లతో జగన్‌మోహన్‌రెడ్డికి పోలికా ఎమైనా ఉందా అన్నారు. వ్యక్తిత్వంలో నక్కకూ నాగలోకానికి ఉన్న తేడా ఉందా లేదా తమ్ముళ్ల అంటూ బాబు వ్యంగ్యంగా మాట్లాడారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో ఎక్కడా చూసిన ఇసుక, మధ్యం, మట్టి దందా, రౌడియిజంతో రాజ్యమేలుతుందన్నారు. ప్రభుత్వ అవినీతి అక్రమాలపై నిలదీసే వారిపై అక్రమ కేసులు పెడుతూ భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. టిడిపి పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రజలను బయటకు రాకుండా ప్రభుత్వం పట్ల విమర్శ చేయకుండా భయభ్రాంతులు సృష్టిస్తుందన్నారు. పోలీసుల తీరులో మార్పు రాక పోతే వారిని వదిలేది లేదని హెచ్చరించారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను దోచుకుతింటున్నారన్నారు. వివిధ రకాల పేర్లతో పన్నులు పెంచి ప్రజలను బాదుతున్నారని ఆరోపించారు. మూడున్నర ఏళ్లలో చేసింది ఏది లేదని, జగన్‌రెడ్డి పుణ్యమాంటూ రాష్ట్రంలో చేతి వృత్తులు, చేనేత రంగం, కుల వృత్తులు కుదేళ్లు అయ్యాయన్నారు. అమ్మవడి అంటూ నాన్నకు బుడ్డీ ఇచ్చాడని ఒక్క సారి అంటూ జనంలోకి వచ్చి అందరినీ నట్టేట ముంచాడని, ఈ పాలనను అంతమొందిస్తే తప్ప రాబోయే రోజుల్లో రాష్ట్రం భవిష్యత్ ఉండదన్నారు. మరోసారి వైఎస్సార్సీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అదోగతి పాలౌడమే గాక మరో శ్రీలంకగా మారడం ఖాయమని చంద్రబాబు నాయుడు చెప్పారు.

# శ్రీవారి సేవలో కేంద్రమంత్రి షెకావత్

**తిరుమల, నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం కేంద్రజలవనరుల శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ దర్శించుకున్నారు. తిరుపతిలో జరిగిన వ్యవసాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు విచ్చేసిన షెకావత్ బుధవారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు స్వామివారి తీర్థప్రసాదాలు, 2023 సంవత్సరం క్యాలండర్లు, డైరీలు బహుకరించారు. కేంద్రమంత్రి వెంట రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు, ఎంపిలు మిథున్‌రెడ్డి, రెడ్డెప్ప, టిటిడి మాజీ బోర్డుసభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఉన్నారు.

## చంద్రశేఖరరెడ్డి నియామక ఉత్తర్వులపై స్టేకు హైకోర్టు నిరాకరణ

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వానికి ఉద్యోగుల సంక్షేమంపై సలహాదారులు ఎన్,చంద్రశేఖరరెడ్డి నియామకంపై స్టే ఇవ్వడానికి రాష్ట్ర హైకోర్టు నిరాకరించింది. సలహాదారులుగా ఎవరిని నియమించుకోవాల న్నది పూర్తిగా ప్రభుత్వం ఇష్టమని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ విషయంలో ఇతరుల జోక్యానికి తావులేదని తెల్చిచెప్పింది.

కడప జిల్లాకు చెందిన విశ్రాంత ఉద్యోగి ఎస్ మునయ్య చంద్రశేఖరరెడ్డి నియామకాన్ని నిలిపివేయాలని కోరుతూ హైకోర్టులో ఫిల్ దాఖలుచేసారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు చంద్రశేఖరరెడ్డి నియామక ఉత్తర్వులు అమలును నిలిపివేసేందుకు అంగీకరించలేదు. అంతే కాకుండా ఆయన నియామకంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. అందులో భాగంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సాధారణ పరిపాలనశాఖ(జీఏడీ) ముఖ్యకార్యదర్శితో పాటు చంద్రశేఖరరెడ్డికి నోటీసులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను జనవరి 23కి వాయిదా వేసింది.

## యాగంటి, విశాఖ తరహాలోనే

# రేపు తిరుపతిలో కార్తీకదీపోత్సవం

### సామూహిక లక్ష్మీనీరాజనానికి ఏర్పాట్లు



**తిరుమల, నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రమైన కార్తీకమాసంలో సామూహిక కార్తీకదీపోత్సవాలు నిర్వహించడంలో భాగంగా శుక్రవారం సాయంత్రం తిరుపతిలో కార్యక్రమం చేపడుతున్నారు. టిటిడి పరిపాలన భవనం ప్రాంగణంలోని మైదానంలో 1800మంది భక్తులు కూర్చునేందుకు వీలుగా దీపోత్సవానికి విచ్చేసే మహిళలకు తులసి మొక్కలు అందించనున్నారు. అలాగే అష్టలక్ష్మీవైభవం నృత్యరూపకం, సామూహిక లక్ష్మీనీరాజనం (దీపాలు వెలిగించడం), నక్షత్ర హారతి, మంగళహారతి నిర్వహించనున్నారు. శుక్రవారం సాయంత్రం కార్తీకదీపోత్సవ ఏర్పాట్లుపై బుధవారం తిరుపతి జెఇఓ సదాభార్గవి, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, ఉద్యానవన విభాగం డిడి శ్రీనివాసులు, విజిఓ మనోహర్ తదితరులుతో కలసి పరిశీలించారు.

# కేంద్ర మంత్రి షెకావత్‌కు గౌరవ డాక్టరేట్



**తిరుపతిరూరల్, నవంబరు 16 ప్రభాతవార్త:** కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో వ్యవసాయ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు చర్చా గోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. దేశంలోని 74 వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 11వ స్థానంలో నిలవడంలో విశ్వవిద్యాలయ అధికారులు కృషి, శాస్త్రవేత్తలు, అధ్యాపకుల పాత్ర కీలకమన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో సాగయ్యే వివిధ పంటల్లో నూతన వంగడాలు రూపొందించడం, నూతన సాంకేతికతను అందించడం, దేశ ఆహార భద్రతను సాధించడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సేవలు దేశానికి ఎంతో అవసరం అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, శాస్త్రవేత్తలబృందం చేసిన కృషి ఫలితంగా మన దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా ఆహార ధాన్యాలు, వివిధ పంటల ఉత్పత్తులను ఎగుమతి చేసుకోగలుగుతుందన్నారు. వ్యవసాయ రంగంలో మనం సాధించిన ప్రగతి, ప్రపంచ దేశాలు ఆహార ఉత్పత్తుల కోసం మన దేశం వైపు చూసేలా చేస్తుందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించేలా చేయడంలో వ్యవసాయ రంగం పాత్ర చాలా ముఖ్యమైందన్నారు. దీని కోసం దేశ వాతావరణ మండలాలు దోహదం చేస్తాయని కేంద్ర మంత్రి షెకావత్ అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయరంగ అభివృద్ధిలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ముఖ్యభూమిక పోషిస్తుందన్నారు. విశ్వవిద్యాలయం విడుదల చేసిన బి.పి.టి-5204 (సాంబ మషూరి) స్వర్ణ విజేత, వేరుశనగ రకాలైన కె-6, ధరణి వంటి రకాలు దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయని, దేశీయంగా సాగుచేసే వరి విస్తీర్ణంలో సుమారు 50 శాతం ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రూపొందించిన రకాలు కావడం విశేషం అన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావటానికి ప్రభుత్వం వైయస్సార్ రైతు భరోసాకేంద్రాలను ఏర్పాటు చేసిందని, వ్యవసాయ అనుబంధ రంగాలకు సేవలకు కేంద్రబిందువుగా నిలుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 10,778 రైతు భరోసా కేంద్రాలకు వ్యవసాయ విశ్వవిద్యాలయం సాంకేతిక సహకారం అందించడంతో పాటు వ్యవసాయ విద్యార్థులకు అవగాహన, రైతాంగ అభివృద్ధికి తోడ్పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య రంగావర్సిటి ఉప కులపతి డాక్టర్ ఆదాల విష్ణువర్ధన్‌రెడ్డి, రాజంపేట ఎం.పి. పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు, ఎం.పి.లు రెడ్డెప్ప, గురుమూర్తి, పశువైద్య వర్సిటి ఉప కులపతి డాక్టర్ పద్మనాభరెడ్డి, పాలకమండలి సభ్యులు మురళీనాథరెడ్డి, వెంకటరామ్ మునిరెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ గుత్తా రామారావు, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ సుధాకర్, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్.పి.వాసంతి తదితరులు పాల్గొన్నారు.

# దర్శనాల క్యూలైన్లో ఎస్‌పిఎఫ్ ఎస్ఐ చేతివాటం

## దర్శన టిక్కెట్ లేకుండానే ఆలయంలోనికి అనుమతి

**తిరుమల, నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్యభక్తులు ఏడుకొండల వెంకన్న దర్శనానికి కిలోమీటర్లుబారులు తీరి...గంటలు గంటలు నిరీక్షించి దర్శనం చేసుకుంటుండగా, కొంతమంది అడ్డదారుల్లో చేతివాటం చూపి యధేచ్ఛగా భక్తులను క్యూలైన్లలో అనుమతించేస్తున్నారు. ఇలాంటి ఆరోపణల కేసుల్లో తరచూ ఎస్‌పిఎఫ్ సిబ్బంది పట్టుబడుతున్నారు. తాజాగా మంగళవారం ఉదయం కల్యాణోత్సవ దర్శనాలకు భక్తులను అనుమతించే సుపథమ్ ప్రవేశ మార్గం క్యూలైన్లో నిన్నఉదయం విధుల్లో ఉన్న ఎస్‌పిఎఫ్ ఎస్ఐ ఒకరు కొందరి భక్తులను అక్రమంగా అడ్డదారిలో ఆలయంలోనికి అనుమతించాడు. అంతేగాక కల్యాణోత్సవం సేవలో ప్రత్యేకంగా ముందు కూర్చో బెడతానిని చెప్పాడు. ఇందుకుగాను కొంత నగదు భక్తుల నుంచి తీసుకున్నట్లు సిసి కెమెరాల్లో గుర్తించారు. దీనిపై వెంటనే ఆలయ విజిలెన్స్ వింగ్ వర్గాలు అక్కడకు చేరుకుని అక్రమంగా భక్తులను ఆలయంలోనికి పంపిన ఎస్‌పిఎఫ్ ఎస్ఐని అదుపులోకి తీసుకున్నారు. కొంతమందితో కలసి తరచూ కొంతకాలంగా ఈ దందాను నడిపిస్తున్నాడనేది విజిలెన్స్ సమాచారం. టిక్కెట్లు లేకుండానే భక్తుల నుంచి కొంతనగదు తీసుకుని వైకుంఠమ్ క్యూలైన్లో పంపుతున్నాడు. దీన్నిగుర్తించిన విజిలెన్స్ అధికారులు భక్తులనుంచి నగదు తీసుకుంటుండగా అక్కడికక్కడే పట్టుకున్నారు. అతనిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. తదుపరి చర్యలకు తిరుమల 2టౌన్ పోలీసులకుఅప్పగించారు. వేలాది రూపాయలు జీతం తీసుకుంటూ దేవుని చెంత అడ్డదారులు తొక్కడంపై ఎస్‌పిఎఫ్ పనితీరుపై ఆలయవర్గాల్లో, భక్తుల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలోనూ ఇతనిపై అక్రమాల ఆరోపణలు ఉన్నట్లు విజిలెన్స్ వింగ్ నిఘా పెట్టింది. ఈ విషయంగా విజిలెన్స్ సెక్యూరిటీ ఉన్నతాధికారులు మరింత క్షుణ్ణంగా విచారణ సాగిస్తుండటంతో మరింత సమాచారం ఆలస్యమవుతోంది.

## రాష్ట్రంలో అందుబాటులోకి మరో 10 మద్యం బ్రాండ్లు

**విజయవాడ,నవంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం కొత్తగామరో 10 మద్యం బ్రాండ్లు అందుబాటులోకి తీసుకుని రానున్నది.,ఈ మేరకు ఏపీఎస్‌బీసీఎల్ అనుమతులను మంజూరు చేసింది. అందుబాటులోకి తీసుకుని వచ్చిన ఈ బ్రాండ్లుకు ఇప్పటి వరకు అందుబాటులో వున్న బ్రాండ్లుకన్నా అదనంగా రూ.20కి అమ్మే అవకాశం కల్పించింది. లభించిన సమాచారాన్ని అనుసరించి ప్రస్తుతం కొన్ని కేటగిరిల బీరు ధర రూ.200గా ఉంది. ఇప్పుడు కొత్తగా అనుమతి పొందిన బ్రాండ్ల బీరు ధర రూ.220గా ఉంది. కొన్ని కేటగిరిల్లో క్వార్టర్ మద్యం దర రూ.110గా ఉంటే, ఇప్పుడు కొత్తగా అనుమతి పొందిన బ్రాండ్ల మద్యం క్వార్టర్ ధర రూ.130గా ఉంది. తమిళనాడుకు చెందిన ఎస్ఎన్‌జే షుగర్స్ అండ్ ప్రొడక్ట్ లిమిటెడ్ సంస్థతో పాటు,మరి కొన్ని మద్యం సరఫరా కంపెనీలకు సంబంధించిన ఈ కొత్త బ్రాండ్లుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది.

## ఎపి ప్రభుత్వానికి ఎన్‌జిటి

# చెన్నై బెంచ్ రూ.5కోట్ల జరిమానా

### మడ అడవుల విధ్వంసంపై, పునరుద్ధరణ అవకాశాలపై కమిటీ ఏర్పాటు




**విజయవాడ,నవంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో మడ అడువులను విధ్వంసం చేసారని అభియోగిస్తూ ఎపి ప్రభుత్వానికి జాతీయ హరిత ట్రిబ్యునల్(ఎన్‌జీటీ) చెన్నై బెంచి రూ.5 కోట్ల జరిమానా విధించింది. కాకినాడ శివారుల్లోని దమ్మాలపేటలోని పలు సర్వే నెంబర్లులో ఉన్న మడ అడవులను ఏపీ ప్రభుత్వంపై ఎన్‌జీటీలో ఫిర్యాదు దాఖలైంది. సీఆర్‌జెడ్ నిబంధనలు,పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని ఉల్లంఘించిందంటూ విశాఖ నగరానికి చెందిన జనసేన నాయకుడు బొలిశెట్టి సత్యనారాయణ, రాజమహేంద్రవరానికి చెందిన డి,పాల్ ఎన్‌జిటీలో కేసు వేసారు. ఈ ఫిర్యాదులను విచారించిన ట్రిబ్యునల్ పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో అడవులను ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టింది.

సీఆర్‌జెడ్-1ఏ పరిధలోనికి వచ్చే ఈ ప్రాంతంలో ఇళ్ల స్దలాల ప్రాజెక్టు చేపట్టొదని ఆదేశించింది,ఇక్కడ మడ అడవుల ఉనికి,సంరక్షణపై ప్రభావం పడేలా భూవినియోగ మార్పిడి కోసం అధికార యంత్రాంగాన్ని ప్రయత్నించవద్దని ఎన్‌జీటీ తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఇప్పటికే అక్కడ జరిగిన విధ్వంసానికి మధ్యంతర పరిహారం కింద ఆరునెలల్లోగా రూ.5కోట్లు చెల్లించాలని ఆదేశించింది. లేని పక్షంలో కోస్టల్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఆ సొమ్ము వసూలు చేయాలని సూచించింది. ఆ మొత్తాన్ని మడ అడవుల పెంపకం,సంరక్షణ కోసం వెచ్చించాలని ఆదేశాల్లో పేర్కొంది. అడవుల విధ్వంసం ఎంత వరకు జరిగిందన్న అంశంపైన, ఆ ప్రాంతంలో అడవులను పునరుద్ధరించేందుకు ఎంత మొత్తం అవసరమనే దానిపై అధ్యయనం కోసం ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీని నియమిస్తూ ఎన్‌జిటీ ఎన్‌జీటీ కోరం సభ్యులు జస్టిస్ కె,రామకృష్ణన్,ఎక్స్‌పర్ట్ సభ్యుడు కొర్లపాటి సత్యగోపాల ఆదేశాలిచ్చారు.

## రాష్ట్రస్థాయి స్కే స్పోర్ట్స్‌లో కెజిబివి ప్రతిభ



**ఎ కొండూరు, నవంబరు 16, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి స్కే స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ పోటీలు ఈ నెల 6న అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం నిర్వహించగా ఈ పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం ఎ కొండూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి)కి చెందిన 22 మంది విద్యార్థినులు వివిధ విభాగాల్లో రాణించి విజేతలుగా నిలిచారని స్థానిక కెజిబివి ప్రిన్సిపాల్ ఎస్‌కె మీరున్నిసాబేగం బుధవారం ప్రెస్‌మీట్‌లో తెలిపారు. ఎ.శైలజ, టి.నాగపద్మ, బి.బాలశ్రీ, వి.షర్మిల, జి.రేష్మా, జె.త్రివేణి గోల్డ్ మెడల్స్ సాధించగా మరికొందరు విద్యార్థినులు 7 సిల్వర్, కొందరు క్రీడాకారులు 10 బ్రాంజ్ మెడల్స్ సాధించారని, మొత్తం 23మంది విద్యార్థినులు (క్రీడాకారులు) మెడల్స్ కైవశం చేసుకుఅన్నరు. వీరిలో గోల్డ్‌మెడల్స్ సాధించిన క్రీడాకారులు డిసెంబర్ నెలలో జమ్ముకాశ్మీర్‌లో జరిగే నేషనల్స్‌కు సెలెక్ట్ అయినట్లుగా రాష్ట్రస్థాయి స్కే స్పోర్ట్స్ అసోసియేషన్ ఎన్‌టిఆర్ జిల్లా సెక్రటరీ డి.సత్యమాస్టర్ తెలిపారు. కెజిబివి ప్రిన్సిపాల్ మీరున్నిసా బేగం మాట్లాడుతూ స్థానిక విద్యాలయం విద్యార్థినులు పథకాలు సాధించడం గర్వకారణంగా ఉందని ఈ సందర్భంగా క్రీడాకారులను మాస్టర్ సత్య, కె.మమతను ప్రిన్సిపాల్ మీరున్నిసా అభినందించారు. చదువుతో పాటు ఆత్మరక్షణ కోసం ఈ క్రీడ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

వార్త

ప్రపంచంలో ప్రతి మనిషీ ఏదో ఒక విధంగా పనికివస్తాడు. ప్రతి జీవితానికి ఓ అర్థం,పరమార్థం విధిగా ఉంటాయి.

-నథానియల్ హాథోర్న్

# భారత్‌కు జి20 నాయకత్వం

అభివృద్ధిచెందిన 20 దేశాల కూటమి ప్రతిష్టాత్మక సదస్సు భారత్‌లో నిర్వహించేందుకు మన దేశం సిద్ధం అయింది. కేవలం ఒకే ఒక్కనగరంలో కాకుండా దేశంలోని వివిధ మెట్రోపాలిటన్ నగరాల్లో నిర్వహించేందుకు వీలుగా ఇప్పటినుంచే కార్యాచరణను రూపొందిస్తోంది. అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశంగాను, శరవేగంగా జరుగుతున్న అభివృద్ధిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పేందుకు వచ్చే ఏడాది భారత్ వేదిక అవుతోంది. పర్యావరణ సవాళ్లు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, యూరోపియన్ దేశాల్లో తొంగిచూస్తున్న మాంద్యం ఛాయలు, ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ఇతర భౌగోళిక ఉద్రిక్తతలపై రెండురోజులపాటు ఇండోనేసియా రాజధాని బాలిలో జరిగిన జి20 దేశాల సదస్సులో అగ్రరాజ్యాధినేతలు తమతమ అభిప్రాయాలను వెల్లడించారు. అంతేకాకుండా ఎడమొఖం పెడముఖంగా ఉన్న రెండు అగ్రరాజ్యాధినేతలు పరస్పరం కరచాలనం చేసుకున్న అరుదైన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. ఓవైపు అమెరికా అధ్యక్షుడు బైడెన్, మరోవైపు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లు కలుసుకోవడం, భారత ప్రధాని నరేంద్రమోడీ కూడా చైనా అధ్యక్షుడిని పలకరించడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. రెండు దేశాల మధ్య కొనసాగుతున్న సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో వీరి పలకరింపులు కూడా కొంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అధ్యక్ష బాధ్యతలను ఇప్పటివరకూ నిర్వహించిన ఆదేశ అధ్యక్షుడు జోకోవిడోడో నుంచి భారత ప్రధాని నరేంద్ర మోడీ స్వీకరించారు. ప్రత్యేకించి ఆరోగ్యసంరక్షణ, వ్యవసాయం అనుబంధ రంగాలు, డిజిటల్ పరివర్తనం వంటి కీలక అంశాలపై జరిగిన సదస్సులో ప్రధానిమోడీ పాల్గొన్నారు. డిజిటల్‌మేళవింపు సమ్మిళితంగా కొనసాగినప్పుడే వాటి ఫలాలు జాతికి అందుతాయని మోడీ సదస్సులో వెల్లడించారు. సామాజిక ఆర్థిక పరివర్తనంలో కూడా ఇపుడు డిజిటైజేషన్‌కీలక పాత్ర పోషిస్తోందని ఆదిశగా భారత్ ఇప్పటికే రుజువు చేసిందని మోడీ తెలిపారు. సత్వర అభివృద్ధికి డేటా అత్యంత కీలకం కానున్నదని, అంతేకాకుండా జి20 అధ్యక్షస్థానంలో భారత్‌కు డేటా పరివర్తనం కూడా ఎంతో కీలకం అవుతుందని తెలిపారు. సరైన దిశలో డిజిటల్ టెక్నాలజీలను వినియోగించడం ద్వారా దశాబ్దాలకాలం పాటు పేదరికంపై జరుగుతున్న పోరాటాన్ని మరింత వేగవంతం చేయగలుగుతామని మోడీ చెప్పారు. వాతావరణ మార్పులపైనా డిజిటల్ పరిష్కారాలు ఎంతో సహాయకారిగా ఉంటాయన్నారు. కొవిడ్ మహమ్మారి కాలంలో కాగితరహితపాలన అంతా కూడా డిజిటల్ టెక్నాలజీ సాయంతోనే జరిగిందని, మారుమూల ప్రాంతాల్లో కూడా పాలనా యంత్రాంగం సమర్థవంతంగా విధులు నిర్వహించిందన్నారు. ఈ డిజిటల్ టెక్నాలజీల వృద్ధిని కొంతప్రాంతానికేపరిమితం చేయకుండా ప్రపంచంలోని నలుమూలలకు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలను ప్రాతిపదికగా చేసుకుని డిజిటల్ టెక్నాలజీలను మరింత అన్వయించుకోవడంద్వారా సత్వర అభివృద్ధిని సాధించగలమని మోడీ నొక్కిచెప్పారు. భారత్‌లో అమలవుతున్న డిజిటల్ విప్లవాన్ని బాలి వేదికగా జి20 దేశాలకు చాటి చెప్పారు. అంతేకాకుండా ఇదే పంథాలో భారత్‌లో శరవేగంగా వృద్ధి చెందిన యుపిఐ లావాదేవీలను ప్రస్తావించారు. ప్రపంచ దేశాల్లో చెల్లింపుల లావాదేవీల్లో 40శాతం యుపిఐ ద్వారానే గత ఏడాది జరిగిన అంశాన్ని గుర్తుచేసారు. అదేవిధంగా భారత్‌లో డిజిటల్ గుర్తింపుద్వారా 46 కోట్ల బ్యాంకు ఖాతాలను తెరిచామని, భారత్‌కు ఆర్థిక సమ్మిళిత మేళవింపులో గ్లోబల్ లీడర్‌గా తీర్చిదిద్దేకృషి జరిగిందని మోడీ తన ప్రసంగంలో వివరించారు. ప్రపంచదేశాల్లో కేవలం 50 దేశాల్లోనే డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను కలిగి ఉన్నాయని, వచ్చే పదేళ్లలో ప్రతి మానవుని జీవితంలోను డిజిటల్ పరివర్తనను తీసుకు వచ్చే దిశగా కృషి జరగాలని ఆదిశగా ముందు జి20 దేశాల నుంచే కొనసాగాలని భారత ప్రధాని పిలుపు నిచ్చారు. దీనితో ప్రపంచంలో ఏ ఒక్కరికి డిజిటల్ టెక్నాలజీ అందలేదన్న భావన రాకూడదని అన్నారు. వచ్చే ఏడాది జి20 అధ్యక్షస్థానంలో భారత్ ఈ కూటమి భాగస్వామ్య దేశాలతో అభివృద్ధికి డిజిటల్‌డేటా అన్న నినాదంతో ముందుకుపోతుందని, అంతేకాకుండా రానున్న జి20 సదస్సు ప్రధాన అంశం ఒకే భూమి, ఒకే కుటుంబం, సమష్టి భవిష్యత్తు అన్న నినాదంతో జరుగుతుందని కూడా మోడీ చెప్పారు. ఇపుడు జి20 వంటి అంతర్జాతీయంగా అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరింది. రెండురోజుల్లోనే 20కిపైగా కార్యక్రమాల్లో అత్యంత రద్దీగా గడిపిన ప్రధాని ఇండోనేసియా, బ్రిటన్, అమెరికా దేశాధినేతలతో చర్చలుకూడా కొనసాగించడం విశేషం. ప్రపంచంలోని అనేక దేశాల్లో భౌగోళిక ఉద్రిక్తతలు పెరగడం, ఆర్థిక మాంద్యం దిశగా సగానికిపైగా దేశాలు ఊగి సలా డుతున్నాయి. అంతేకాకుండా యూరోపియన్ దేశాలకు ఇంధన ధరల ప్రభావం కూడా పెరగడం వంటి అంశాలు ఈ సదస్సులో ప్రస్తావనకు వచ్చాయి. శాంతి సామరస్యానికి జి20 సదస్సు ఒక మంచి సందేశం ఇచ్చింది. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర పరంగా జి20 కూటమిలోభిన్నస్వరాలు వ్యక్తం అయ్యాయి. పాశ్చాత్య దేశాలన్నీ ముక్తకంఠంతో ఉక్రె యిన్‌పై దండయాత్రను ఖండిస్తే ఇతర దేశాలు కొన్ని తటస్థంగా వ్యవహరించడం గమనార్హం. ఏకాభిప్రాయం తోనే జి20 తీర్మానాలు జరగాల్సి ఉండటంతో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర పరంగా ఏకాభిప్రాయానికి రాలేదని తెలుస్తోంది. మొత్తంగా చూస్తే జి20 దేశాల సదస్సులో భారత్ శక్తివంతమైన ప్రజాస్వామ్యదేశంగా శరవేగంగా వృద్ధి చెందుతున్నదని ప్రపంచదేశాలకు చాటిచెప్పే స్థాయిలో ప్రధాని మోడీ పర్యటన సాగిందని చెప్పవచ్చు.

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం, ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

ఒక మనిషిని అతని శత్రువులను బట్టి మాత్రమే గాక, స్నేహితులను బట్టి కూడా నిర్ణయించాలి.



జోసెఫ్ కన్రాడ్

# ప్రజావాక్కు



## భద్రత కల్పించాలి

ఇటీవల కాలంలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌కు ప్రాణహానిఉందనివార్తలు వస్తున్ననేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు పటిష్టమైన భద్రత కల్పించవలసిన అవసరంఉంది. ఈ మధ్యకాలంలో ఆయన ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ ప్రజల్లో ఎక్కువగా తిరుగుతున్నారు. అందువల్ల ఆయన భద్రత అనేది అత్యంత ముఖ్యమైన విషయం. తొందరలోనే ఆయన రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. పేద,బడుగు, బలహీనవర్గాలు,మహిళలు, మైనార్టీవర్గాల సమస్యలు పరిష్కారంకోసం పోరాడుతున్న ఒక ప్రతిపక్షపార్టీ నాయకుడిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది.అందువల్ల ఈ విషయమై కేంద్ర హోం శాఖ కూడా స్పందించి ఆయనకు జెడ్‌ప్లస్ సెక్యూరిటీ కల్పించాలి.

-భావన నరేష్‌చంద్ర, అంబేద్కర్ కోనసీమజిల్లా

## మొక్కుబడిగా గ్రంథాలయ పోటీలు

గ్రంథాలయాలు దేవాలయాలతో సమానం.ప్రతీయేటా నెహ్రూ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించి వివిధకార్యక్రమాలను చేపట్టడం జరుగుతూ ఉంటాయి. ఈసారి 55వ గ్రంథాలయ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేస్తారు. గతంలో రాష్ట్రవ్యాప్తంగా శాఖ గ్రంథాలయాలు, మండల డివిజన్ పరిధిలోని వానిలో నిర్వహించే వారు. ఈసారి కేవలం ఆయా జిల్లా కేంద్రాలలోని ముఖ్య గ్రంథాలయాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తూ మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారనే విమర్శలు వస్తూ ఉన్నాయి. కావున గ్రంథాలయ సంస్థ అధికారులు స్పందించి ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించి పిల్లలను గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## అధికార దాహం

ఎమ్మెల్యేలను సంతలోసరుకుల్లా కొనుక్కోవడం,బేర సారాలు జరిపివారిని ప్రలోభాలకు గురిచేయడం ప్రతిపక్ష ప్రభుత్వాలను కూలగొట్టడం,తానుప్రభుత్వాన్నిఏర్పాటు చేసుకోవడం వంటి పనులుచేయడం బిజెపి నాయకులకి వెన్నతో పెట్టినవిద్య.తెలంగాణలోను ఇటీవల అదే చేయబోయింది. ఉప ఎన్నిక జరగబోయే ముందు టి.ఆర్.ఎస్‌కు ఝలక్ ఇవ్వబోయింది. అయితే వారి ప్రయత్నం బెడిసికొట్టడంతో తమకేమీ తెలియనది అమాయకులమని చెప్పుకుంటున్నారు బిజెపి నాయకులు. వీరి మాటలను నమ్మేదెవరు?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ప్రధాని వ్యవహారశైలి విచారకరం

ఇటీవల రాష్ట్ర పర్యటనకువచ్చిన ప్రధానిరాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలన్నీ తనకు తెలుసుఅన్నట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఆయన ప్రసంగంలోకూడా రాష్ట్రప్రజల ప్రతిభాపాటవాలు విశ్వవ్యాప్తం అని కొనియాడారు. కానీ రాష్ట్రానికి తాను ప్రధానిగా చేయవలసినకర్తవ్యాన్ని విస్మరించారు. రాష్ట్ర విభజన సమయంలో తల్లినిచంపి బిడ్డను కాపాడారు అన్న సెంటిమెంట్‌తో తాను అధికారంలోకి వస్తే రాష్ట్ర రాజధాని నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని, విభజన హామీలు అన్నీ నెరవేరుస్తామని వాగ్దానంచేశారు. ఆతర్వాత రాజధాని శంకుస్థాపనలో పాల్గొన్న ప్రధానిపార్లమెంట్ భవనంనుంచి మట్టిని, పవిత్ర గంగా జలాన్ని తీసుకొచ్చి భూమి పూజలో మిళితం చేశారు. ఇప్పుడు రాజధాని విషయం తన బాధ్యత కాదన్నట్లు మొహం చాటేస్తున్నారు.మరోవైపు రాష్ట్రముఖ్యమంత్రి బంధం విడదీయలేనిది, బలీయమైనదని ఒకే వేదికపై నొక్కి వక్కాణించారు. ఈ పోకడలు ప్రధానమంత్రిస్థాయికి తగినవికావు.ఈరకమైన సంకుచిత ఆలోచనలతో ఆయన దేశ ప్రధానిగా గౌరవం పొందలేరు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ప్రజాస్వామ్యమా? ధనస్వామ్యమా!

ఇటీవలి తెలంగాణలో మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు, మద్యం వరదలై ప్రవహించిన తీరును చూస్తే ఇది ప్రజాస్వామ్యమా? ధనస్వామ్యమా? అన్న సందేహం ప్రతీ ఒక్కరికి తప్పనిసరిగా కలుగుతుంది. రోజురోజుకూ మనదేశంలో ఎన్నికలలో ధనం,మద్యం,ఓటర్లకు భారీగా ప్రలోభాలు ఎక్కువవుతుండడం మన ప్రజాస్వామ్యానికి చేటు తెచ్చే విషయమే అయినా వాటిని నివారించేందుకు ఎన్నికల సంఘం మరింత చిత్తశుద్ధితో చేయాలి. గ్రామ పంచాయతీ స్థాయి నుండి లోక్‌సభ ఎన్నికల వరకు అన్నీ అత్యంత ఖరీదైనవిగా తయారయ్యాయి. పేరుకే ప్రజాస్వామ్యం అంతా ధనస్వామ్యం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పుస్తక పఠనం అవసరం

పుస్తక పఠనం చాలా మంది అలవాటు. ప్రతీ వ్యక్తి రోజుకి రెండు గంటలయినా పుస్తక పఠనంచేయాలి. పుస్తక పఠనంద్వారా తెలియని ఎన్నో విషయాలుతెలుస్తాయి. నీవెంత చదివితేనీ అజ్ఞానం భయటపడుతుంది అని సర్వేపల్లెరాధాకృష్ణన్ మాటలు మనకిఆదర్శం.కానీ నేటి విద్యార్థులు సినిమాలు, షికార్లు, కబుర్లు, సెల్‌ఫోన్, వగైరాలతో కాలక్షేపం చేస్తున్నారు.ప్రతిపాఠశాలలో గ్రంథాలయాలు ఉండితీరాలి.

-కె.వి. శశిధర్, విశాఖపట్నం

# చదువుపై ఆసక్తి పెంచే చర్యలు అవసరం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డ్రాపౌట్స్ నివారణ కోసం కృషి చేస్తున్నది. దీనిలో భాగంగా స్కూలుస్థాయిలో, కాంప్లెక్స్ స్థాయిలో సిఆర్పిలు, ప్రధానోపాధ్యాయులు డ్రాపౌట్ పిల్లలను గుర్తించి వారిని తిరిగి స్కూళ్లలో కొనసాగేలా చూస్తున్నారు. విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు.పిల్లల్లో ఉన్న అభ్యసన సామర్థ్యాల లోపాలను సరిచేయడం కోసం విద్యార్థులకు బేస్‌లైన్ టెస్ట్ నిర్వ హించారు. దానివల్ల విద్యార్థుల్లో ఉన్న అభ్యసన సామర్థ్యాలు గుర్తించారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించే విధంగా 'టీచింగ్ ఎట్ రైట్ లెవెల్' అనే పేరుతో విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులకు శిక్షణ పూర్తి అయింది. విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఇవ్వటం ప్రారంభించారు. దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడానికి అవసరమైన అభ్యసన సామాగ్రి అందచేయాల్సి ఉంది.**



వాసిలి సురేష్

భారతదేశంలో కరోనా మహమ్మారి ప్రజలనుఆర్థికంగా, ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. దీని ప్రభావం వ్యాపార, వాణిజ్యాలపైనే కాకుండా విద్యపైనా పడింది. విద్యార్థులను చదువుకు దూరమయ్యేలా చేసింది. లాక్‌డౌన్ కారణంగా దేశంలో పాఠశాలల మూసివేత తర్వాత 19 నెలల పాటు 43 శాతం మంది విద్యార్థులకు ఎలాంటి ఆన్‌లైన్ విద్యనూ పొందలేకపోయారు.అవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్ (ఒఒసిసి) అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. క్లియరింగ్ ది ఎయిర్, ఎ సింథసైజ్డ్ మ్యాపింగ్ ఆఫ్ అవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్ డ్యూరింగ్ కోవిడ్-19 ఇన్ ఇండియా (ఏప్రిల్ 2020-మే 2022) అనే పేరుతో న్యూఢిల్లీకి చెందిన థింక్ ట్యాంక్ విధి సెంటర్ ఫర్ లీగల్ పాలసీ దీన్ని విడుదల చేసింది. ఏప్రిల్2020- మే 2022 మధ్య ప్రచురించబడిన ఇతర అధ్యయనాలను పరిగణనలోకి తీసుకోకుండా, యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (యుడిఐఎస్ఇ), వార్షిక విద్యాస్థితి నివేదిక (ఎఎస్ఇఆర్) డేటాతో సహా 21 ప్రాథమిక అధ్యయన మూలాలను ఉపయోగించి నివేదికను రూపొందించారు. ఈ నివేదిక సమాచారం ప్రకారం ఏ ఆన్‌లైన్ విద్యనూ అందుకోని (పాఠశాల మూసివేత ప్రారంభం నుంచి సర్వే సమయం వరకు) పిల్లలసంఖ్య 10శాతం నుంచి 60 శాతం వరకు ఉన్నాయని కొన్ని అధ్యయనాలు తెలిపాయి. మహమ్మారి సమయంలో స్మార్ట్‌ఫోన్‌ల వ్యాప్తి పెరిగినట్టు కొన్ని ఆధారాలున్నప్పటికీ 43 శాతం మంది పిల్లలు 19 నెలల వరకు ఎలాంటి పాఠశాలవిద్యను పొందలేకపోయారు. (డిజిటల్ మోడ్ విద్య అందుబాటులో లేకపోవడం లేదా డిజిటల్ విద్య అందించని పాఠశాలలో చేరడం కారణంగా) అని థింక్ ట్యాంక్ వెబ్‌సైట్ పేర్కొన్నది. మహమారి కారణంగా స్కూళ్ల మూసివేతతో పిల్లలు ఎక్కువగా ప్రభావితమయ్యారని నివేదిక వివరించింది. విద్యాపరమైన అంతరాలు, విద్యాసామాగ్రి, పరికరాలు, ఇంటర్నెట్, పాఠశాల విద్యను కొనసాగించడానికి ఇతర ప్రాథమిక వనరులను పొందటంలో వివిధ సామాజిక ఆర్థిక సందర్భాలలో పిల్లలు తీవ్రంగా ప్రభావితమయ్యారని పేర్కొన్నది. మహమ్మారి కాలంలో పాఠశాలల్లో డ్రాపౌట్లు 1.3 శాతం నుంచి 43.5 శాతం వరకు ఉన్నదని నివేదిక పేర్కొన్నది. ఎఎస్ఇఆర్ ఎంటర్ 2018 డేటా ప్రకారం కరోనా మహమ్మారి ముందును అంచనా గ్రామీణ భారత్‌లోని ఒ.ఒ.ఎస్‌సి జనాభా 2.5శాతం కంటే దేశవ్యాప్త ఒ.ఒ.ఎస్‌సి జనాభా ముందస్తు అంచనాల కంటే ఎగువశ్రేణి (43.5 శాతం) గణనీయంగా ఎక్కువగా ఉన్నదని నివేదిక పేర్కొన్నది. మహమ్మారి కారణంగా కొత్త ఆందోళనలు ఉద్భవించాయని నివేదిక వివరించింది. చిన్న పిల్లలలో డ్రాపౌట్‌లు పెరిగాయని నివేదిక పేర్కొన్నది. గతంతో పోల్చుకుంటే నేడు దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు దారుణంగా దెబ్బతిన్నాయి. గణితం, సైన్స్,సోషల్ స్టడీస్, ఇంగ్లీష్‌లలో 10వ తరగతి విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యం వరుసగా 32 శాతం, 35శాతం, 37 శాతం, 43 శాతంగా నమోదయ్యాయని నేషనల్ అచీవ్‌మెంట్



సర్వే పేర్కొన్నది. 2017 నాటి జాతీయ సర్వేతో పోల్చితే 2021 సర్వేలో సగటు ఫలితాలు పడిపోయాయయని తెలిపింది. తమిళనాడు, తెలంగాణ, మేఘాలయ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో జాతీయ సగటు కన్నా దిగువన ఫలితాలు అందుబాటులో ఉన్నప్పటికీ మిగతావారికి కష్టసాధ్యమైందని సర్వే ఫలితాలు తెలిపాయి. తరగతి గదిలో బోధన ద్వారా పాఠ్యాంశాలు బాగా అర్థమవుతాయని 80శాతం మంది విద్యార్థులు చెప్పారు. భాషా నైపుణ్యంలో జాతీయ స్థాయిలో 57 శాతం కాగా, ఆంధ్రప్రదేశ్ 51 శాతంలో ఉంది. గణితంలో జాతీయస్థాయిలో 42 శాతం కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 40శాతమే. పర్యావరణ శాస్త్రంలో జాతీయ స్థాయిలో 53 శాతంకాగా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇది 48 శాతం మాత్రమే. సైన్స్‌లో జాతీయ స్థాయిలో 37 శాతం కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 36 శాతంలో ఉంది. సోషల్ సైన్స్‌లో జాతీయస్థాయిలో 38 శాతం కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 36 శాతంలో ఉంది. ఇంగ్లీష్‌లో జాతీయ స్థాయిలో 43శాతం కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 49 శాతంలో ఉంది. పంజాబ్, రాజస్థాన్ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాలు కేంద్ర,పాలిత ప్రాంతాల్లో 2017 కంటే ముందు స్థాయికి విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యం పడిపోయింది. సర్వేలో బయటపడ్డ ఫలితాలకు కరోనా మహమ్మారి ఒక ముఖ్య కారణం కావచ్చని పరిశోధకులు అభిప్రాయపడ్డారు. దేశంలోని 720 జిల్లాల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న 1.18 లక్షల పాఠశాలలను, 34 లక్షల మంది విద్యార్థులను పరిశీలించిన అనంతరం నివేదిక రూపొందింది. గణితంలో జాతీయ సగటు 42శాతం, భాషా నైపుణ్యంలో జాతీయస్థాయిలో 57 శాతం, పర్యావరణ శాస్త్రం 53 శాతం, సైన్స్‌లో 37శాతం, సోషల్ సైన్స్38 శాతం, ఇంగ్లీష్ 43 శాతంగా నమోదయ్యాయి. ఈ విషయంలో తెలంగాణ, అరుణాచల్‌ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు చివరి స్థానాల్లో ఉన్నాయి. అయితే 5వ తరగతిస్థాయిలో జమ్మూకాశ్మీర్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ కొంత మెరుగ్గా ఉన్నట్లు తెలిపారు. ఇక 8వ తరగతి స్థాయిలో గణితం, భాషా నైపుణ్యం,సైన్స్,సోషల్ లాంటి అంశాలను పరిశీలించగా అక్కడ కూడా ఇవే ఫలితాలు వచ్చాయి.అయితే ఈ స్థాయిలో ఛత్తీస్‌గఢ్ కొంత మెరుగ్గా ఉన్నట్లు సర్వే వెల్లడించింది. 3,5,8,10వ తరగతుల్లో పిల్లల అభ్యాసనా సామర్థ్యాలపై సమగ్ర మూల్యాంకన సర్వే నిర్వహించడం ద్వారా దేశంలోని పాఠశాల విద్యావ్యవస్థకు సంబంధించి అంచనా వేసింది. 2021 నవంబరు 12న అఖిల భారత స్థాయిలో సర్వే జరిగింది.ప్రభుత్వ పాఠశాలలు (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం), ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో సర్వే జరిగింది. 3,5 తరగతులకు గణితం, భాషా నైపుణ్యాలు, పర్యావరణ శాస్త్రం వంటి విషయాలపై పరిశీలన చేశారు. 8వ తరగతికి భాష, గణితం, సైన్స్, సోషల్ సైన్స్, 10వ తరగతికి భాష, గణితం, సైన్స్, సోషల్ సైన్స్, ఇంగ్లీష్ వంటి అంశాలపై సర్వే చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డ్రాపౌట్స్ నివారణ కోసం కృషి చేస్తున్నది. దీనిలో భాగంగా స్కూలుస్థాయిలో,కాంప్లెక్స్ స్థాయిలో సిఆర్పిలు, ప్రధానోపాధ్యాయులు డ్రాపౌట్ పిల్లలను గుర్తించి వారిని తిరిగి స్కూళ్లలో కొనసాగేలా చూస్తున్నారు. విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు.పిల్లల్లో ఉన్న అభ్యసన సామర్థ్యాల లోపాలను సరిచేయడం కోసం విద్యార్థులకు బేస్‌లైన్ టెస్ట్ నిర్వహించారు. దానివల్ల విద్యార్థుల్లో ఉన్న అభ్యసన సామర్థ్యాలు గుర్తించారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించే విధంగా 'టీచింగ్ ఎట్ రైట్ లెవెల్' అనే పేరుతో విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులకు శిక్షణ పూర్తి అయింది. విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఇవ్వటం ప్రారం భించారు. దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడానికి అవసరమైన అభ్యసన సామాగ్రి అందచేయాల్సి ఉంది. ●

# సానుకూల దృక్పథమే సరైన ఔషధం

సి.ప్రతాప్

సాంకేతికత, ఆధునికత పెరిగిన కొద్దీ జీవనశైలిలో మార్పుల ఫలితంగా యుక్తవయసు వారిలోనూ గుండె సంబంధిత వ్యాధులు ఎక్కువవుతున్నట్లు వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మనదేశంలో హృద్రోగాల బారినపడుతున్న యువత సంఖ్య నానాటికీ అధికం అవుతున్నట్లు పరిశోధకులు తేల్చి చెబుతున్నారు. విద్య, ఉపాధి రంగాల్లో లోపాలు, ఒత్తిడుల ఫలితంగా యువత మానసిక, శారీరక అనారోగ్యాలకు గురవుతోందని పలువురు హృద్రోగ నిపుణులు పేర్కొన్నారు. జీవనశైలి మారడంతో మంచి ఆహారపు అలవాట్లు, ఆరోగ్యపద్ధతులకు యువత దూరం అవుతోంది. ఫలితంగా అనేక మంది 30ఏళ్ల ప్రాయంలోనే గుండె సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. సంసార బంధంలో ఉన్నవారిలో గుండెజబ్బులు తక్కువగా ఉంటున్నాయి. అవివాహితులు, విడాకులు తీసుకున్న వారికంటే పెళ్లయిన జంటల్లో గుండె జబ్బులు 14 శాతం తక్కువగా ఉన్నాయంటున్నారు. లాన్సెట్ పత్రిక ప్రచురించిన పరిశోధనా వ్యాసం ప్రకారం 2015 నాటికి భారతదేశంలో సుమారు 6.2కోట్ల మందికి గుండెకు సంబంధించిన జబ్బులున్నాయి. వారిలో 2.3 కోట్ల మంది వయసు 40 ఏళ్లలోపే. 10-15 ఏళ్ల క్రితం గుండె జబ్బులు కేవలం వృద్ధులకు మాత్రమే వచ్చేవి. కానీ గత దశాబ్దకాలంలో పరిస్థితి మారింది.2005లో అకాల మృత్యువుకు కారణాలలో గుండె జబ్బు మూడోస్థానంలో ఉంది. 2016 నాటికి గుండె జబ్బు మొదటి కారణంగా మారింది. దినచర్యలో మార్పుల కారణంగా నేటి యువత మధుమేహం,అధిక రక్తపోటు, హృద్రోగం తదితర అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. 30 నుంచి 50 సంవత్సరాలలోపు వయసు కలిగిన వారు ఏ జబ్బుబారిన పడినా వెంటనే చికిత్స పొంది మళ్లీ ఆరోగ్యవంతులయ్యే అవకాశాలున్నాయి. కాని 30 సంవత్సరాలలోపే ఇలాంటి వ్యాధుల బారినపడితే తమను తాము కాపాడుకోవడం ప్రమాదమేనంటున్నారు ఆరోగ్య నిపుణులు.ఇప్పటికే రోగుల, జనాభా నిష్పత్తి ప్రకారం భారతదేశం మధుమేహం, కిడ్నీ వ్యాధులలో ప్రపంచంలో మొదటిస్థానం ఆక్రమించింది. ఇదే జీవనశైలి కొనసాగితే హృద్రోగులలో కూడా 2030 నాటికి భారతదేశం



మొదటిస్థానం ఆక్రమిస్తుందని హృద్రోగనిపుణులు పేర్కొంటున్నారు. నగరాలలో పెరిగిన జీవనశైలి వేగం కారణంగా శరీరం ఇచ్చే సూచనలను యువత పట్టుకోలేకపోతుంటే గ్రామాలలోఇటువంటి సూచనలను అర్థం చేసుకోలేని నిరక్షరాస్యత ముఖ్యకారణంగా ఉంది. అసలే అంతంత మాత్రంగా ఉన్న గ్రామీణ వైద్య విధానంలో గుండెజబ్బులను గుర్తించే పరీక్షలను నిర్వహించడం చాలా తక్కువ అని చెప్పవచ్చు. తీరా ఆరోగ్యం క్షీణించి వాటిని గుర్తించే సమయానికి పరిస్థితి చేజారిపోతోంది. ప్రాథమికఆరోగ్య కేంద్రం స్థాయిలో గుండెజబ్బులను గుర్తించే పరికరాలను ఏర్పాటు చేయాలన్న ఇండియన్ మెడికల్ కౌన్సిల్ సూచనలను ప్రభుత్వాలు ఏనాడో బేఖాతరు చేశాయి. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కూడా యువతలో గుండెజబ్బులు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అయితే యువతలోని 'లైఫ్ స్టైల్ డిజార్డర్'కు ఐదు ప్రధాన కారణాలున్నాయని తెలిపారు. జీవితంలో ఒత్తిడి, చెడు ఆహారపు అలవాట్లు,చాలా పొద్దుపోయే వరకు కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించడం, సిగరెట్లు, పొగాకు, మద్యం అలవాట్లు, వాతావరణ కాలుష్యం, నేడు చాలా మంది తమ కిశోరావస్థ నుంచి జంక్‌ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, ఫ్రైడ్‌ఫుడ్‌లను ఆహారంగా తీసుకుంటున్నారు. దైనందిన జీవితంలో ఒత్తిడివల్ల తక్కువ వయసులోనూ హృద్రోగాల బారినపడుతున్న వారి సంఖ్య ఇటీవల పెరిగింది. అధిక ఒత్తిడి, బిపి, కొలెస్ట్రాల్, డయాబెటీస్‌ను పెంచుతుంది. మనిషి సరైన సమయంలో ఆహారం తీసుకోవాలి. అలాగే తన శరీరానికి సరిపడేంత నిద్రకావాలి. అలాగే ప్రస్తుతమున్న పనిఒత్తిడి కారణంగా మానసికపరమైన ఒత్తిడి, శారీరకపరమైన ఒత్తిడి నెలకొనడంతో అనేక రకాల జబ్బులకు స్వాగతించినట్లవుతుంది. శారీరక శ్రమ తగ్గిపోయింది. వర్క్‌ఫ్రమ్ హోమ్ వల్ల చాలా మంది గంటల తరబడి కదలకుండా పనిచేస్తున్నారు. సమయాభావం సాకుతో హెల్త్ చెకప్‌లకు దూరం అవుతున్నారు. దీంతో యువతలో బిపి,షుగర్, కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగిపోతున్నాయి.అంతిమంగా గుండెపోటుకు దారితీస్తున్నాయి. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి ఫలితంగా రక్తనాళాల్లో బ్లాకేజ్ ఒక్కసారిగా తీవ్రం అవుతుంది. నిత్యం వ్యాయామం చేయకుండా ఒకేసారి మితిమీరిన కసరత్తుకు సిద్ధపడితే గుండె మీద భారం పడుతుంది. కాబట్టి సానుకూల దృక్పథంతోనే ఆలోచించేలా వ్యవహరించాలంటున్నారు వైద్యులు. కోరికలను, ఆశలను కాస్తంత నియంత్రించుకొని, ఉన్నదానితో సంతృప్తి చెందుతూ, ఆశావహ దృక్పథంతో వ్యవహరిస్తే హృద్రోగాలను నివారించవచ్చునన్న వైద్యుల సూచనలు నేటి యువత కంతటికీ శిరోధార్యం. ●

# ఆకలి అంచనాలు ఎందుకు రుచించడం లేదు?



డా.సంగని మల్లేశ్వర్

ఏ సామ్రాజ్యవాద దేశంలోనైనా రాజకీయ వాతావరణాన్ని సృష్టించేది బడా బూర్జువా వర్గం. ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలపైనే దేశ ఆర్థిక పరిస్థితి ఆధారపడి ఉంటుంది. డాలర్ సెగతో దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే మనదేశ ఆర్థిక పరిస్థితి కుదేలయింది. 2014లో రూపాయి విలువ ఒక డాలర్‌కు 57 ఉంటే ముందుచూపు లేని కారణంగా ప్రభుత్వ విధానాల ద్వారా అది ఈ రోజు 83 రూపాయలకు దిగజారిపోయింది. ఈ రోజు మధ్యతరగతి విద్యార్థులకు అమెరికా చదువు భారంగా మారి పునరాలోచనల్లో పడ్డారు. అదే విధంగా ప్రపంచ ఆకలి సూచీలో 121 దేశాలను పరిగణనలోకి తీసుకుంటే కేంద్ర ప్రభుత్వ విధానాల ద్వారా 63వస్థానం నుండి 107వ స్థానానికి పడిపోయింది. ఆహార సంక్షోభం ఎదుర్కొంటున్న శ్రీలంక 64వ స్థానంలో ఉండగా ప్రత్యర్థి దేశం పాకిస్థాన్ 99వస్థానంలో ఉండడం ప్రభుత్వ పాలనకు పరాకాష్ఠ. దేశంలో 22.4 కోట్ల మంది ప్రజలు పోషకాహారం లోపంతో బాధపడుతున్నారని, ఆకలి సూచీలో భారత్ పతనావస్థకు చేరకొని 'మేకిన్ ఇండియా' కాస్త 'బ్రోకెన్ ఇండియా'గా మారుతుంది. డాలర్ సెగకు రూపాయి విలువ దిన దినం నిట్టనిలువుగా పతనమవుతూ వస్తుంది. కొవిడ్ కారణంగా అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు కుదేలయ్యాయి. కొవిడ్ నుండి కోలుకుంటున్న సమయంలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విరుచుకుపడింది.దీనితో ఇంధనం, ఆహార ధరలు కొండెక్కాయి.ఈ సెగ ఇప్పట్లో తగ్గే సూచనలు కనిపించడం లేదు. మరో ఐదేళ్లలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించనున్నదని అంతర్జాతీయ నివేదికలను ఉటంకించి గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు ఆకలి విషయంలో గ్లోబల్ సంస్థ అంచనాలను ఎందుకు కొట్టిపారేస్తున్నారో అర్థంకావడం లేదు. ప్రపంచ ఆకలి సూచీ ప్రకారం 2020లో 94వ స్థానంలో ఉన్న భారత్ 2022లో 107వ స్థానానికి చేరుకోవడం అభివృద్ధికి తార్కాణమా? లేక రోజురోజుకు పెరుగుతున్న పేదరికానికి సంకేతమా? భారతదేశంలో ఆహార అభద్రతకు గురువుతున్న వారి సంఖ్య ప్రతియేటా పెరుగుతుందని ఐక్యరాజ్యసమితి గణాంకాల ప్రకారం 56 కోట్ల మంది ప్రజలు అంటే 40.6 శాతం మంది ప్రజలు ఆహార భద్రతలో ఉన్నారని తెల్పింది. అయితే అధికారం అనేది ప్రజల మేలు కోసం ఉండాలి కానీ ప్రభుత్వం మాత్రం పేదలను కొట్టి పెద్దలకు



పంచుతుంది. దేశ సంపదను కేంద్రం కార్పొరేట్లకు ధరపోస్తున్నదనేది జగమెరిగిన సత్యం. ఉచితాలు వద్దనీ, ఇచ్చే ప్రభుత్వాలనే నమ్మొద్దని పదే పదే చెప్పుతుంది. సామాన్యుడికి అందించే పథకాలకు అయ్యే ఖర్చులపై సవాలక్ష ప్రశ్నలు వేసే కేంద్రం వంద లక్షల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చిదేశ ఆర్థికపరిస్థితిని ఆందోళనకరంగా మార్చి భావితరాలకు తిప్పలు తెచ్చిందనే విమర్శ ఉంది. వర్ధమాన దేశాల ఆర్థిక వ్యవస్థలో బహుళజాతీయ గుత్త కార్పొరేషన్ల గుత్తస్థానం వివిధ రూపాల్లో ఉంటుంది. 2016లో పెద్దనోట్లను రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంతో దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. దేశం అధోగతి పాలవుతున్నది. పేదల బతుకులు దుర్భరంగా మారాయి. ప్యాక్ చేసిన లేబుల్డ్ తాగే పాల దగ్గర నుంచి సామాన్యుడు తినే ప్రతి వస్తువుపై ఐదు శాతం జిఎస్టీ పడుతుంది. ఏ వస్తువు కొనలేని పరిస్థితికి ప్రజలు చేరుకున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు అన్ని ప్రియమయ్యాయి. గ్యాస్, పెట్రోల్,డీజిల్ ధరలు మధ్యతరగతికి భారమై ఉన్న వంట గ్యాస్ సబ్సిడీ కూడా దూరం అయింది. ప్రత్యక్ష అక్రమ జిఎస్టీ వసూళ్ల ద్వారా రికార్డుస్థాయిలో గడచిన ఏడు నెలల్లో 1.40లక్షల కోట్లు వసూలు అయినట్లు గణాంకాలు చెప్పుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తెచ్చిన అనుబంధ విధానాలతో రాష్ట్రాలు ఆర్థికంగా క్షీణించిపోతున్నాయి.15వ ఆర్థికసంఘం కేంద్ర పన్నుల్లో 41వశాతం పంచుకోవాలని సూచించినా పెడచెవిన పెట్టి 2020-21 ఆర్థిక సంవత్సరంలో 29శాతం మాత్రమే పంచింది. సామాన్యుడి సంక్షేమంలో ఆంక్షలు పెడుతున్న కేంద్రం వేలకోట్ల ఎగనామం పెట్టిన బడా ఆర్థిక నేరగాళ్ల గురించి మాత్రం సద్దికట్టే ప్రయత్నం చేస్తున్నది. నల్లధనం వెలికితీయడం, నకిలీ కరెన్సీని అరికట్టడం తీవ్రవాదానికి నిధులు ఆపడం, డిజిటల్ ఆర్థికవ్యవస్థ నిర్మాణం కోసమేఅంటూ కేంద్రంచెప్పిన మాటలు నీళ్లమూటలు అయ్యాయి. నగదురహిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడంలో పూర్తిగా విఫలమయిందనే విమర్శ ఉంది. తెలంగాణ రాష్ట్రం కోసం 14ఏళ్ల సుదీర్ఘ పోరాటాన్ని గాంధీ అహింస మార్గంలో శాంతియుతంగా నిర్మించినట్లు కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి నీళ్లు,నిధులు, నియామకాలు ఒక్కొక్కటిగా ఆవిష్కరించి రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం మానవత్వంతో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆర్థిక ఆంక్షల పేరుతో, కార్టెల్ ఒప్పందాలు చేసుకొని ఎగనామం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే సంక్షేమ పథకాల ఖర్చు ఆయా రాష్ట్రాల స్థూల ఉత్పత్తిలో ఒకశాతం మించకుండా చూడాలని అజమాయిషీ చేస్తుంది. దేశం ఆర్థికసంక్షోభంలో కొట్టుమిట్టాడకుండా, రూపాయి విలువపతనం కాకుండా, నిత్యావసర వస్తువులపై జిఎస్టీ రద్దుకావాలంటే దేశ భవిష్యత్ కోసం దార్శినికత ఉన్నటువంటి నాయకుడు అవసరం ఎంతైనా ఉంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

విజయవాడ వార్త



### సర్వేలో నగరవాసులు పాల్గొనాలి

# జాతీయ స్థాయిలో సిటీ ఉండేలా సహకరించాలి: కమిషనర్

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 16,ప్రభాతవార్త ఈజీ ఆఫ్ లివింగ్ ఇండెక్స్-2022 క్రింద కేంద్ర ప్రభుత్వం గృహకల్ప,పట్టణాభివృద్ధి శాఖల అధ్వర్యంలో దేశం లోని నగరాల్లో జీవన ప్రమాణాలు,సుస్థిరమైన వసతులు,ఆర్థిక వనరులపై సిటిజన్ పర్సెప్షన్ సర్వే చేస్తుందని, ఈ సర్వేలో నగరంలో అందిస్తున్న వసతులపై ప్రశ్నావళి ఉంటుందని నగరవాసులంతా ఈ సర్వేలో పాల్గొని



జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచేలా సహకరించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలులో మేయర్ రాయన భాగ్యలక్ష్మి,చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి అధ్యక్షతన శానిటరీ అధికారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణ విధానాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలో క్లాప్ జెఎస్ఎస్ ఆటో టిప్పర్స్ వెహికల్స్ నెల మొత్తం చెత్త సేకరణ వివరాలు,అదే విధంగా నగరపాలక సంస్థకు సంబంధించి ప్రభుత్వ నిబంధనలకనుగుణంగా యూజర్ ఛార్జీలు సక్రమంగా వసూలు చేసేటట్లు చూడాలన్నారు. వీటితో పాటు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్,జనన మరణ ధృవీకరణ పత్రాల మంజూరు వంటి అంశాలను సకాలంలో పూర్తి చేసేటట్లు చూడాలన్నారు.అనంతరం ఇఓఎల్-2022 బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్) కెవి సత్యవతి,చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర్,ఏడిహెచ్ శ్రీనివాసు,హెల్త్ ఆఫీసర్లు,శానిటరీ ఇనస్పెక్టర్లు,శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# గోరా జీవితం స్ఫూర్తిదాయకం కావాలి

గుంటూరు కల్చరల్, నవంబర్ 16, ప్రభాతవార్త : రోజు రోజుకి విలువలు కోల్పోతునన్న నేటి సమాజాన్ని సంస్కరించడానికి గోరా జీవితం స్ఫూర్తిదాయకం కావాలని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో నాస్తికోద్యమ నాయకుడు,స్వాతంత్ర్య సమరయోధుడు గోరా 120వ జయంతిని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమకాలంలో దేశంకోసం జీవితాని అర్పించిన త్యాగధనుల్లో గోరా ఒకరన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ గోరాగా పిలువబడే గోపరాజు రామచంద్రరావు మూఢనమ్మకాలపై,సామాజిక అకృత్యాలపై జీవితాంతం పోరాడారన్నారు.ఎన్నోసార్లు మంత్రుల ఇళ్ళముందే సత్యాగ్రహాలు చేశరన్నారు .సమావేశంలో మల్లేశ్వరరావు,మురళీకృష్ణలు పాల్గొని నివాళులర్పించారు.

# నూరుశాతం డోర్ టు డోర్ బాస్కెట్ కలెక్షన్

## విఎంసి కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 16,ప్రభాతవార్త: నూరు శాతం డోర్ టు డోర్ బాస్కెట్ కలెక్షన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నగర పర్యటనలో భాగంగా బుధవారం ఆయన 25వ డివిజన్ పరిధి లోని సీతారామపురం ప్రాంతంలోని పలు వీధుల్లో పారిశుధ్యం,అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్వహణ విధానాన్ని పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. డివిజన్ పరిధిలో పారిశుధ్య కార్మికుల మస్తరు విధానాన్ని పరిశీలించారు. అన్నదాన సమాజం రోడ్డుతో పాటు పలు వీధులలో స్థానికులకు మంచి నీటి సరఫరా విధానం,ప్రతి రోజు చెత్తను సేకరించడం,డ్రెయిన్స్ శుభ్రపర్చటానికి సిబ్బంది వస్తోందీ లేనిదీ అడిగి తెలుసుకొని ఎవ్వరు కూడ చెత్తను విచ్చలవిడిగా వీధులందు,డ్రెయిన్‌లలో వేయకుండా చెత్త సేకరణకు వచ్చే పారిశుధ్య సిబ్బందికి మాత్రమే అందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కొన్ని డివిజన్‌లలో ఇంటింటి చెత్త సేకరణ విధానం,డ్రెయిన్లలో మురుగునీటి పారుదల తీరును పరిశీలించి అధికారులకు ఆదేశాలిచ్చారు. డ్రెయిన్‌లలో నీటి పారుదలకు అడ్డంగా ఉన్న చెత్త,వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో పబ్లిక్ హెల్త్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

# 27న రాష్ట్రస్థాయి వాల్మీకుల ఆత్మీయ కలయిక

విజయవాడ, నవంబరు 16, ప్రభాతవార్త : భావితరాల వారికి దశదిశ నిర్దేశించడానికి ఒకే వేదికగా హార్సిలీహిల్స్‌లోని చల్లని, ఆహ్లాదకరమైన వాతావరణంలో రాష్ట్రస్థాయి వాల్మీకుల ఆత్మీయ కలయిక నిర్వహించనున్నట్లు వాల్మీకి ఆత్మీయుల కలయిక 27న నిర్వహిస్తామని వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పొదిలి నరసింహులు తెలిపారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని వాల్మీకి కులపెద్దలు, అన్ని వాల్మీకి కుల



సంఘాలు, రాజకీయాల్లో ఉన్న వాల్మీకి నాయకులు, ఉద్యోగస్తులు, విశ్రాంత ఉద్యోగులు, మహిళలు, యువతను పేరుపేరున ఆహ్వానం పలుకుతూ వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ కోసం 65 సం॥లు సుదీర్ఘకాలంగా అలుపెరుగని ఉద్యమాలు చేస్తూ ప్రభుత్వంతో పోరాడుతున్న వాల్మీకి కుటుంబ సభ్యులు ఏకమై ఆత్మీయ కలయిక సమావేశంలో భావితరాల దశ దిశ నిర్దేశించడానికి తమ అమూల్యమైన సలహాలు సూచనలు చేసి వాల్మీకి మహర్షి ఆశీర్వాదాలు అందుకోవాలన్నారు. కార్యక్రమానికి వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పొదిలి నరసింహులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంపల గంగరాజు మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 'చేరువ' వాహనం ద్వారా నేరాల నియంత్రణపై అవగాహన

విజయవాడ క్రైం,నవంబరు 16,ప్రభాతవార్త: విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు చేరువ వాహనం ద్వారా నేర నియంత్రణపై ప్రజలకు అవగాహనను కల్పించారు. బుధవారం గుణదల పోలీస్‌స్టేషన్ పరిధి లోని మధురానగర్ పప్పుల మిల్లు సెంటర్,మధురానగర్ ఆటోస్టాండ్ సెంటర్‌లలో ప్రజలకు పోలీస్ అధికారులు,సిబ్బంది, దిశ యాప్ వలన కలిగే ఉపయోగాల గురించి,సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి, వాటి గురించి తీసుకునే జాగ్రత్తల గురించి



ఎల్‌హెచ్‌ఎంయస్ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం,అనే విషయాల గురించి, మహిళా సంబంధిత నేరాల గురించి, చిన్న పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాల గురించి,నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, చిన్న చిన్న వీడియోల రూపంలో ఎల్ఇడి స్క్రీన్‌పై ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నారాయణమ్మ,గుణదల ఎస్ఐ పి.సత్యశ్రీనివాసరావు,సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు పోస్టర్ల ఆవిష్కరణ

**గుంటూరు, నవంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు బ్రోచర్లు, ప్రచార పోస్టర్లను బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 24,25,26 తేదీల్లో గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించటం జరగుతుందన్నారు. ఇందులో జోనల్ స్థాయి పోటీలుకు సంబంధించి గుంటూరు, ప్రకాశం, బాపట్ల , పల్నాడు,. ఎన్టీఆర్ కృష్ణాజిల్లాల కళాకారులకు నవం బర్ 24,25,26 తేదీల్లో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో పోటీలు జరుగుతాయన్నారు.. రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 19, 20 తేదీల్లో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగుతాయన్నారు. ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ ఎం.హరిబాబు మాట్లాడుతూ, సాంప్రదాయ నృత్యరీతులు, కూచిపూడి, గరగలు, తప్పెటగుళ్ళు, చెక్కభజన, పులివేషాలు, బుట్టబొమ్మలు, కాళికావేషాలు, ఉరుములు, గిరిజన కళాకరూపాలు దింసా, కొమ్ముకోయ, సవర, లంబాడీ తదితర విభాగాల్లో జోనల్‌స్థాయిలో , రాష్ట్రస్థాయిలో పోటీఉలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రతివిభాగంలో జోనల్‌స్థాయి



విజేతలకు గ్రూప్‌కు రూ,25,000, సోలోకి రూ.10,000 రాష్ట్రస్థాయి విజే తలకు గ్రూపునకు రూ.లక్ష, సోలోకి రూ.50వేల నగదు బహుమతులు ఇవ్వటం జరుగుతుందన్నారు. పాల్గొన దల్చి కళాకారులు ఈ క్రింది మొబైల్, ఇ-మెయిన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఫోన్ 0866-2434390 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో స్టెఫ్ సిఇఒ వెంకట నారాయణ, జిల్లా టూరిజమ్ అధికారి నాయుడు పాల్గొన్నారు.

# మారేపల్లి గ్రామాన్ని సందర్శించిన జెసి నుపూర్ అజయ్

ఎ కొండూరు, నవంబరు 16, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం మారేపల్లి గ్రామాన్ని విజయవాడ జాయింట్ కలెక్టర్ (జెసి) ఎస్.నుపూర్ అజయ్ బుధవారం సందర్శించారు. ఈ గ్రామాన్ని ప్రభుత్వం జగనన్న సంపూర్ణ శాశ్వత హక్కుపథకం



మారేపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జెసి ఎస్.నుపూర్ అజయ్ రికార్డులను పరిశీలించిన అనంతరం మిస్‌మ్యాచ్ అయిన సర్వే రికార్డులను సర్వే డిపార్ట్‌మెంట్‌కు పంపాల్సిందిగా ఆదేశించారు. ఇంకా ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జిల్లా పంచాయతీ అధికారి జె.సునీత, విజయవాడ, తిరువూరు డివిజినల్ పంచాయతీ అధికారి బి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ బి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే డిపార్ట్‌మెంట్, జిల్లా సర్వేయర్ కె.సూర్యారావు, మండల తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, ఎంపిడివో పివిఎస్ నాగేశ్వరరావు (తిరువూరు) ఈ ఓపిఆర్‌డి జి.రాధిక గ్రామ పంచాయతీ సెక్రటరీ మిద్దే భాస్కరరావు, విఆర్వో జి.గోపాలరావు, సచివాలయ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఎన్‌యు డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు16, ప్రభాత వార్త: యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ కోర్సు లకు సెప్టెంబరులో జరిగిన నాలగవ సెమి స్టర్ పరీక్షల ఫలి తాలను బుధవారం వైస్-ఛాన్సలర్ ఆచార్య పట్టేటి రాజశేఖర్ విడుదల చేశారు. పరీక్షలకు 27088మంది హాజరుకాగా వారిలో 18081 మంది ఉత్తీర్ణులయ్యారని వీసి పేర్కొన్నారు. ఫలితాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో



పొందుపర్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏసిఇ రెడ్డి ప్రకాశరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఏదైనా సందేహాలుంటే రీవాల్యూయేషన్‌కు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రీవాల్యూయేషన్‌కు ఒక్కోపేపర్‌కు రూ.1130లు, పర్సనల్ వెరిఫికేషన్/ జవాబుపత్రం జిరాక్స్ కాపీలకు రూ.1540లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య సంధ్యాకోలే, సిటిఏ ఆచార్య సత్యన్నారాయణ, ఏసిటిఏ పూర్ణచంద్రరావు, సిఇ బి.నర్సారెడ్డి, ఆచార్య వెంకటరత్నమ్మ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎం లో డ్రోన్ టెక్నాలజీ వర్క్‌షాప్

## --120మంది విద్యార్థులకు ప్రాథమిక స్థాయి శిక్షణ

మంగళగిరి, నవంబర్ 16, ప్రభాతవార్త : ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మూడు రోజుల కిందట ప్రారంభమైన డ్రోన్ టెక్నాలజీ శిక్షణ బుధవారం సాయంత్రం ముగిసింది.యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా ముగింపు సమావేశానికి హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎంటర్‌ప్రిన్యూర్‌షిప్ అసోసియేట్ డైరెక్టర్ ఉదయన్



బక్షి అధ్యక్షతన జరిగిన శిక్షణ ముగింపు సమావేశంలో వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ మాట్లాడుతూ త్వరలో డ్రోన్ టెక్నాలజీ ఎక్సలెన్స్ సెంటరును ప్రారంభించనున్నామన్నారు.ఇందుకోసం ఫ్యాకల్టీలను ఐదు గ్రూపులుగా విభజించనున్నామని తెలిపారు.డ్రోన్ టెక్నాలజీకి దోహదపడే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మెషిన్‌లెర్నింగ్,డేటాసైన్స్,ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ టెక్నాలజీలను అభివృద్ధి చేయనున్నామన్నారు.వర్క్‌షాప్‌ను నిర్వహించిన కంకిపాడు పోపెల్ టెక్నాలజీస్ సీఈవో గోపిరాజ మాట్లాడుతూ ,విద్యార్థులు డ్రోన్ టెక్నాలజీ పట్ల ఆసక్తి కనబరిచి ఆ రంగంలో నిష్ణాతులు కావాలన్నారు.అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల డ్రోన్లను వైస్ చాన్సలర్ పరిశీలించారు.

# ఎపి సిఎం ప్రైజ్ మనీ టోర్నమెంట్ 2022

గుంటూరు, నవంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి: క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జగన్నన్న క్రీడా సంబరాలు 2022 ఎపి సిఎం ప్రైజ్ మనీ టోర్నమెంట్ 2022 బ్రోచర్‌ను బుధవారం గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి క్రీడాకారులను ప్రోత్సహించేఉద్దేశ్యంతో క్రీడా సంబరాలు 2022 ను నిర్వహించటం జరుగుతోందన్నారు. విజేతలైన జట్లకు రూ.50లక్షల వరకు నగదు బహుమతులు అందించనున్నారని తెలిపారు. క్రీడాసంబరాలు 2022లో కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ (సింగిల్స్, డబుల్స్),పురుషులు, మహిళలు, మెన్స్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారన్నారు.

# కష్టకాలంలో మానవాళికి ఉపాధి కల్పించిన వ్యవసాయరంగం

### - మాజీ ఉపకులపతి డాక్టర్ డీసి జోషి

**పొన్నూరు, నవంబర్ 16,ప్రభాతవార్త:** కరోనా కష్టకాలంలో మానవాళికి ఆహారాన్ని అందించడంతో పాటు ఎక్కువ మందికి ఉపాధి కల్పించిన ఘనత వ్యవసాయ రంగానికే దక్కుతుందని రాజస్థాన్‌లోని కోట అగ్రికల్చర్ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి డాక్టర్ డీసీ జోషి అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఫుడ్




సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలోని ఫుడ్ టెక్నాలజీ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఇన్నోవేటివ్ ఫుడ్ సిస్టమ్ ట్రాన్స్‌ఫర్మేషన్స్ ఫర్ సస్టేనబుల్ డెవలప్‌మెంట్ ఇన్ అగ్రో ఫుడ్ అండ్ న్యూట్రిషన్ సెక్టార్ అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహించనున్న అంతర్జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఉపకులపతి డాక్టర్ డీసీ జోషి మాట్లాడుతూ కరోనా తర్వాత ప్రజల జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులు విపరీతంగా చోటుచేసుకున్నాయన్నారు. గతంలో లాగ ఆహారాన్ని దుర్వినియోగం చేయకుండా అవసరమైన మేరకు మాత్రమే వినియోగిస్తున్నారన్నారు. వీటన్నింటికి మించి ప్రజలందరూ సంప్రదాయ ఆహారపు అలవాట్లను అవలంభించడంతోపాటు ఇమ్యూనిటీ పెంచే పోషక పదార్థాలను మాత్రమే తీసుకొంటున్నారని వెల్లడించారు.

**మీ దగ్గరికే ఇండస్ట్రీలు: ప్రొఫెసర్ రాజేశ్వర్ ఎస్ మాచే**

ప్రస్తుతం ఆహార రంగంలో ఇండస్ట్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థులు గుర్తించి వాటికి పరిష్కారాలను కనుగొన్నట్లయితే ఇండస్ట్రీలే మీ దగ్గరికి వస్తాయని మైసూర్‌లోని సీఎస్ఐఆర్–సీఎఫ్‌టీఆర్ఐ ఎఫ్ సైంటిస్ట్, ఫుడ్ ప్యాకేజింగ్ హెడ్ ప్రొఫెసర్ రాజేశ్వర్ ఎస్ మాచే అన్నారు. అంతర్జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌కు గౌరవ అతిథిగా హాజరైన రాజేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులను ఇన్నోవేషన్స్, టెక్నాలజీ, ఇండస్ట్రీ రంగాలలో ఎక్కువగా తర్ఫీదు ఇవ్వాలని అధ్యాపకులకు సూచించారు. ఏయే రంగాలలో అయితే విద్యార్థులు ఆసక్తి చూపుతారో వాటివైపే వారిని ప్రోత్సహించాలన్నారు. అనంతరం అంర్జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌కు సంబంధించిన సావనీర్ పుస్తకాన్ని ఆవిష్కరించడంతోపాటు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసీ, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బర్నబాస్ హత్య కేసును నీరుకార్చొద్దు

### - పార్లమెంట్ సభ్యులు డాక్టర్ తిరుమావళవన్

**పొన్నూరు, నవంబర్ 16,ప్రభాతవార్త:** బియ్యం వ్యాపారి అంజి బర్నబాస్ హత్య కేసును నీరుకార్చే విధంగా ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించడం సరికాదని పార్లమెంట్ సభ్యులు, విసికె జాతీయ అధ్యక్షులు డాక్టర్ తిరుమావళవన్ అన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో ఛలో పొన్నూరు విసికె పార్టీ ఆధ్వర్యంలో దళిత ఆత్మరక్షణ సభ బుధవారం రాత్రి జరిగింది. ఈ సభలో డాక్టర్ తిరుమావళవన్ మాట్లాడుతూ గతంలో రాష్ట్రంలో జరిగిన ఎన్నో సంఘటనలకు విసికె పార్టీ తరపున హాజరై మద్దతు తెలిపినట్లు చెప్పారు. రాష్ట్రంలో, దేశంలో ఎక్కువ దళితులపైనే సంఘటనలు జరుగుతున్నాయన్నారు. ఏపిలో చుండూరు, కారంచేడు, లక్ష్మింపేట సంఘటనలు జరిగినప్పుడు కూడా విసికె పార్టీ తరపున బాధితులకు మద్దతుగా నిలిచినట్లు చెప్పారు.



అంజి బర్నబాస్ హత్య కేసులు ముఖ్యలను వదిలేసి పోలీసులు కేసు నీరు కార్చడం సరికాదన్నారు. బర్నబాస్ హత్య కేసును ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు కూడా నమోదు చేయడంలో పోలీసులు ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరుతో ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు వస్తుందన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందంటే దళితులంతా ఓట్లు వేసి గెలిపించబట్టేనన్న విషాయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి గుర్తించాలన్నారు. బర్నబాస్ హత్య విషయంలో పోలీసులు తీరు మార్చుకొని అసలైన నిందితులను అరెస్టు చేయకపోతే ఇదే చోట పెద్ద ఎత్తున మరొక సభ జరిపి నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది కాదని, సాక్షాత్తు రాజ్యాంగ కల్పించిన హక్కన్నారు. అలాంటప్పుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయడంలో పోలీసులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. బర్నబాస్ హిందువని డిఆర్వో, ఇతర అధికారులు నిర్ధారించిన తర్వాత కూడా హత్యకేసులో ఉన్నటువంటి వ్యక్తులపై అట్రాసిటి కేసు ఎందుకు నమోదు చేయడం లేదన్నారు. నెల రోజులు గడుస్తున్నా కేసు విషయంలో పోలీసు, రెవెన్యూ శాఖలు ఎందుకు పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. సభకు అధ్యక్షత వహించిన విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌జె విద్యాసాగర్ మాట్లాడుతూ బర్నబాస్ హత్య కేసులో పోలీసులు పురోగతి సాధించకపోతే వారి చర్యలపై కూడా అనుమానం వచ్చే అవకాశం ఉందన్నారు. సభలో విసికె జిల్లా అధ్యక్షుడు కూరపాటి మాణిక్యరావు, సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల చిట్టిబాబు, దళిత నాయకులు వంపుగాని గురవయ్య, సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర కార్యదర్శి గోసాల సుధాకర్, ఆల్ ఇండియా బిఆర్ అంబేద్కర్ ఆర్మీ ఉపాధ్యక్షులు మార్పు దీనరాజు, సలగల చంటిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల వారోత్సవాలు

**పొన్నూరు, నవంబర్ 16,ప్రభాతవార్త:** కాకుమాను గ్రామ పంచాయితీ ఎస్సీ ఏరియాలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం బాలల హక్కుల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలచే దేశ నాయకుల వేషధారణలు వేయించి, నాయకుల యొక్క గొప్పదనాన్ని వివరించారు. విద్యార్థులు దేశనాయకుల జీవిత చరిత్రలను తెలుసుకొని ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదిగేందుకు అవకాశం ఉందని పలువురు ప్రముఖులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పసుపులేటి శివకుమారి, వైస్ ఎంపిపి కపిల్,ఎంపిటిసి పరమేశ్వర సుబ్బారావు, ఆశావర్కర్లు నాగరాజు, జ్యోతి, ప్రమిల, ఎఎన్ఎం రాజ్యం తదితరులు పాల్గొన్నారు.



# గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమానికి విషేష స్పందన

### -బాపట్లలో కోనా రఘుపతి అధిక మెజార్జితో గెలుపొందుతారు

**బాపట్ల,నవంబర్16,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీసుకున్న సాహోసపేతమైన నిర్ణయాలు దేశంలో అన్ని రాష్ట్రాలు అదర్శంగా తీసుకుంటున్నాయని చీరాల నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ అన్నారు.బాపట్లలోని హోటల్ గౌతమ్‌లో బుధవారం విలేకరుల అత్మీయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోని లేని విధంగా మన రా ష్ట్రంలో సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసిన ప్రతి సంక్షేమ పథకాలను అర్హులైన వారి ఇంటి వద్దకే నేరుగా అందిస్తున్న ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు.గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా గత మూడు సంవత్సరాలుగా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పదకాలను,ప్రభుత్వం చెపట్టిన పలు కార్యక్రమాలను ఇంటింటికి వెళ్ళి వారికి అవగాహన కల్పిస్తున్నారన్నారు.ప్రజా రంజకమైన పాలన అందిస్తున్న సిఎం జగన్ మరళా 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని స్థానాలను కైవసం చేసుకుంటారన్నారు.నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలోని వైసిపి నాయకులు అందరూ కలిసి కట్టుగా అన్ని నియోజకవర్గాల్లో పూర్తిస్థాయిలో గెలుపొందే విధంగా కృషి చేస్తామన్నారు.బాపట్ల జిల్లాలో గ్రానైట్,ప్యాక్టరీలు,రైతువారి ,అక్వా పరిశ్రమలు బాపట్ల చీరాల ప్రాంతాల్లో అధికంగా ఉన్నాయన్నారు.వాటి అబివృద్దికి కలిసి కట్టుగా పనిచేస్తామన్నారు.నూతన బాపట్ల జిల్లా అభివృద్ధి అందరి బాధ్యత అని అన్నారు.రానున్న ఎన్నికల్లో బాపట్ల నియోజవకర్గంలో కోనా రఘుపతి తిరిగి మరళా అత్యధికమెజార్జీతో గెలుపొందుతారన్నారు.నిజాలను నిర్భయంగా ప్రజలకు అందిస్తూ ప్రజలకు,పాలకులకు వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పాత్రికేయ మిత్రులందరికి పాత్రికేయ ధినోత్సవం సందర్భందగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు..ఈ సమావేశంలో బాపట్ల పట్టణ వైసిపి అద్యక్షులు నరాలశెట్టి ప్రకాషరావు,నాయకులు ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# నిరుపేదల పక్కా గృహాలకు రాష్ట్ర ప్రభుత్వం స్థలాల మంజూరు

### -విఆర్ఓ సంస్థ సేవలు ఎనలేనివి -కలెక్టర్ విజయకృష్ణన్

**రేపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త:** నిరుపేదలు స్వేచ్ఛగా జీవించేలా పక్కాగృహాల నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు. పట్టణంలోని ఇసుకపల్లి 18వ వార్డు అరుంధతినగర్‌లోని 143 ఎస్టీ యానాది కుటుంబాలకు విఆర్ఓ స్వచ్ఛంద స ంస్థ సహకారంతో నిర్మిస్తున ్న పక్కా గృహాలకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ బుధవారం శంఖుస్థాపన చేశారు. అనంతరం గృహ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్‌టిలోని నిరుపేదలకు 143 పక్కా గృహాల నిర్మించటానికి విఆర్ఓ సంస్థ ముందుకు రావటం అభినందనీయమన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు, ఆర్‌డిఓ పార్థసారధి, విఆర్ఓ సంస్థ ప్రతినిధి వేలాంగిణి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్‌ఛైర్మన్లు టికెవి గుప్త, జి ప్రశాంత్, కమీషనర్ విజయసారధి, హౌసింగ్ శాఖ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

# మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించటమే ధ్యేయం

**అమృతలూరు, నవంబరు 16, ప్రభాతవార్త:** మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించటమే ధ్యేయం అని ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎంపిపి అధ్యక్షత వహించి మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు సహకరిస్తున్న మంత్రి మేరుగ నాగార్జునకు కృతజ్ఞతలు తెలిపారు. నాడునేడు క్రింద జరుగుతున్న పనులు వేగవంతంగా జరుగుతున్నందున సంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవసాయశాఖలో యంత్రపరికరాలు అందుబాటులో ఉన్నాయని రైతులు గ్రూపులుగా ఏర్పడితే త్వరితగతిన అందజేస్తున్నామన్నారు. వివిధ శాఖల నివేదికలను తీసుకుని వాటిపై సమీక్ష జరిపారు. పలు అభివృద్ధిపనులకు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహబూబ్ సుబానీ, జడ్‌పిటిసి మూల్పూరు లావణ్య, వైస్‌ఎంపిపి శ్రీనివాసరావు, ఇఓపిఆర్‌డి మరియదేవి, సర ్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.



# చరిత్రలో నిలిచిపోయే సినీ నటుడు మాజీ ఎంపి హీరో కృష్ణ

**కొల్లూరు, నవంబరు 16, ప్రభాతవార్త:** ప్రముఖ సినీ హీరో, పద్మభూషణ్ అవార్డు గ్రహీత, మాజీఎంపి కృష్ణ మరణంపట్ల మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంతాపం ప్రకటించారు. బుధవారం స్థానిక బాబూ జగ్జీవన్‌రావ్ కాలనీలోని వైసిపి నాయకులు కృష్ణ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కృష్ణ తెలుగు ప్రజల సూపర్‌స్టార్ అని పలువురు కొనియాడారు. నిజజీవితంలో మనసున్న మనిషిగా, సినీరంగంలో తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్న కృష్ణ మరణం సినీ, కళారంగానికి తీరనిలోటని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ సూర్యదేవర రామకృష్ణ, వైసిపి జిల్లా కార్యదర్శి కూచిపూడి మోషే, మాతంగి రత్నకుమార్, లాయర్ విజయ్, సుద్దపల్లినాని, మునిపల్లి సురేష్, అత్తోట రత్నకుమారి, చొప్పర నాగయ్య, ఏటుకూరి చిట్టిబాబు, కొల్లూరు శ్రీను, చొప్పర రాజేంద్ర, శివ అభిమానులు పాల్గొన్నారు.




# కూరగాయలు అమ్ముతున్నావా ? కుమ్ముతున్నావా ?

**కొల్లూరు, నవంబరు 16, ప్రభాతవార్త:** కూరగాయల దుకాణంలో దర్జాగా యజమానిలా కూర్చున్న ఈ కొండముచ్చును చూసినవారంతా తొలుత కూరగాయలు అమ్ముతుందేమోనని అబ్బురపడిన కొద్ది సేపటికిగాని అర్థంకాలేదు కుమ్ముతోందని. ఈ దృశ్యం కొల్లూరులోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న కూరగాయల బండివద్ద బుధవారం స్థానికులతోపాటు ఔత్సాహిక జర్నలిస్ట్ కంట పడింది. దీంతో అతను తన కెమెరాకు పనిచెప్పి క్లిక్‌మనిపించాడు. ఇంతకీ ఈ ఫొటో సంబంధించిన విషయం ఏంటంటే బండిపై కూరగాయలు పెట్టుకుని ప్రతి రోజూ అమ్ముకునే మహిళ కస్టమర్ల కోసం ఎదురు చూస్తు ఉండగా పిలవా పెట్టని పేరంటానికి అన్నట్లు ఎక్కడి నుంచి ఊడిపడిందో కొండముచ్చు అమాంతం దుకాణంలో దూరేసింది. దీంతో కూరగాయలు అమ్ముకునే మహిళ భయంతో అక్కడినుంచి పరుగులు తీసింది. కొండముచ్చు అరగంట సేపు యజమాని స్థానంలో దర్జాగా కూర్చుని అక్కడ ఉన్న కూరగాయలను కొరికి రుచి చూసి నచ్చనివాటిని వదిలేసి నచ్చినవాటిని కడుపునిండా తిని తాపీగా వెళ్ళిపోయింది.

# గ్రంథాలయంలో వక్తృత్వ పోటీలు

**కొల్లూరు, నవంబరు 16, ప్రభాతవార్త:**

గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులరి ్పంచామని గ్రంథాలయ అధికారి వై రాంబాబు తెలిపారు. బుధవారం కొల్లూరు గ్రంథాలయంలో ఉపాధ్యాయులు చిలకా సుధాకర్ మాట్లాడుతూ అయ్యంకి వెంకటరమణయ్య గ్రంథాలయాలకు ఎనలేనిసేవ చేశారని కొనియాడారు. సబ్ జూనియర్ విద్యార్థులకు అయ్యంకి వెంకటరమణయ్యగురించి,జూనియర్ విద్యార్థులకు పాతూరి నాగభూషణం గురించి, సీనియర్ విద్యార్థుల కు యస్ఆర్ రంగనాథన్ గురించి వక్తృత్వ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా జడ్‌పిహెచ్ఎస్ తెలుగు ఉపాధ్యాయురాలు ఎం జ్యోతి, సైన్స్ ఉపాధ్యాయుడు కె డేవిడ్ లు ఉన్నారు.



# పిఎం కిసాన్ ఈ కేవైసి చేయించుకోవాలి

**కర్లపాలెం,నవంబర్16,ప్రభాతవార్త:** పిఎం కిసాన్ 13వ విడత రైతు ఖాతాల్లో జయ కావాలంటే ఈ నెల 20వ తేదిలోపు ఈకేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి సుమంత్ కుమార్ తెలిపారు.స్థానిక మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో బుధవారంఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కేవైసికి అధార్ నెంబర్‌కు ఫోన్ నెంబర్ లింక్ అయి ఉంటే ఓటిపి ద్వారాలేదా వేలిముద్ర ద్వారారైతు భరోసా కేంద్రాల్లో లేదా కామన్ సర్వీస్ సెంటర్లలో చేయించుకోవచ్చునన్నారు. ఇటివల విడుదల చేసినరైతు భరోసా కొంతమంది రైతులకు ఎన్‌పిసిఐ బా ్యంకు ఎకౌంట్‌కు లింక్ కాకపోవడం వలనజమ కాలేదు అటువంటి వారు ఈనెల 19వ తారీకు లోపు తమ ఎకౌంట్‌కు ఎంపిసిఐ లింకు చేయంచుకోవాలన్నారు. కొత్తగా రైతు భరోసాకు నమోదు చేసుకోవలిసినరైతులు ఈ నెలాఖరి వరకు సమయం ఉందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# నూతన పారిశ్రామిక విప్లవంతోనే రాష్ట్ర ఆర్థికాభివృద్ధి

### - దళిత మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కత్తి పద్మారావు

**పొన్నూరు, నవంబర్ 16,ప్రభాతవార్త:** ప్రత్యేక రాష్ట ్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి నూతన పారిశ్రామిక విప్లవం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని దళిత మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కత్తి పద్మారావు అన్నారు. స్థానిక లుంబినీవనంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో దళిత బంధు పథకాన్ని తీసుకురావడం ద్వారా దళితులు అభివృద్ధితో పాటు ఆర్థికాభివృద్ధి కూడా చెందుతుందన్నారు. దళిత బంధు పథకాన్ని ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.10లక్షలు కార్పస్ ఫండ్ ఇవ్వడం ద్వారా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని తద్వారా ప్రభుత్వానికి టాక్సుల రూపంలో ఎంతో ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ పథకాన్ని రాష్ట్రంలో ప్రవేశపెడితే ప్రస్తుతం ఉన్న రెండు లక్షల ఇరవై వేల కోట్ల బడ్జెట్ రెట్టింపు అవుతుందన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు రావాల్సిన వాటాను ఆసామాజిక వర్గాలకు చెందేవిధంగా చేసినట్లుయితే వారు కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదుగుతారన్నారు. తద్వారా రాష్ట్రానికి కూడా ఆదాయం వస్తుందన్నారు. జపాన్, రషా ్య, జర్మని రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించడం వల్లే అభివృద్ధి చెందాయన్నారు. ఏపిలో కూడా నూతన పారిశ్రామిక విధానం వచ్చినట్లయితే ఆదాయ మార్గాలు పెరుగుతాయన్నారు. దళిత బంధు పథకాన్ని అమలు చేయడం ద్వారా దళితులు కొనే దశనుంచి అమ్మే దశకు చేరుతారని తద్వారా రాష్ట్రాభివృద్ధి జరుగుతుందన్నారు. తెలంగాణా ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని అమలు చేయడం ద్వారా ఇటీవల జరిగిన మునుగోడు ఎన్నికల్లో విజయం సాధించిందని చెప్పారు. దళితబంధును కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నాయన్నారు. దేశస్థాయిలో కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడి దళిత బంధును అమలు చేయాలని సూచించారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి రాకముందు ప్రజలకు అంచెలంచెలుగా మద్యపాన నిషేధం చేస్తానని చెప్పారని, అయితే అధికారంలోకి వచ్చాక ఆ మాట మరిచారన్నారు. ప్రస్తుతం మద్యం రాష్ట్రంలో ఏరులై పారుతుందన్నారు. గతంలో షాపుల్లో మాత్రమే మద్యాన్ని విక్రయించేవారని, ఇప్పుడు ప్రతి ఇంట్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రభావం వల్ల కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయన్నారు. గత ప్రభుతా ్వల పాలనతో పోల్చుకుంటే ప్రస్తుతం స్టాంపులు రిజిస్ట్రేషన్, జీఎస్టీ, వ్యాట్ తదితరాల ద్వారా రాష్ట్రానికి ఆదాయం ఎక్కువగానే సమకూరుతుందన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలకు మరొక ఉపాధ్యాయున్ని కానీ, విద్యావాలంటీర్లను కానీ నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉత్సాహంగా విద్యనభ్యసించాలంటే వారికి బలమైన ఆహారాన్ని అందించాలన్నారు. పాఠశాలలో ఉదయాన్నే విద్యార్థులు బోర్నవిటా, హార్లిక్స్‌లతో కలిపిన పాలను ఇవ్వాలన్నారు. ప్రభుత్వం అమూల్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో ప్రతి పాఠశాలలో చదివే విద్యార్థులు పాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్పోరేట్ స్థాయిలో విద్యనందిస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం పాఠశాలలకు పిల్లలను చేరవేసేందుకు ఆర్టీసి బస్సులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అంబేద్కర్ సెంటర్ కో–ఆర్డినేటర్ గడ్డం విజయ్‌రావు, అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్ కోఆర్డినేటర్ అడె బుజ్జమ్మ, దళిత మహాసభ జిల్లా అధ్యక్షుడు అక్కిదాసు జాషువా తదితరులున్నారు.



# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు బాటలువేసిన గొప్ప వ్యక్తి రవికుమారి

**బాపట్ల,నవంబర్16,ప్రభాతవార్త:** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసిన గొప్ప వ్యక్తి గుండాల రవికుమారి అని బాపట్ల ఆర్డీవో గంధం రవీంద్ర అన్నారు.విశ్రాంత ఉపాధ్యాయురాలు స్వర్గీయ గుండాల రవికుమారి జన్మధినోత్సవాన్ని పురస్కరించుకుని 100 మంది వితంతువులకు సోదరుడు నియోజకవర్గ వైసిపి నాయకులు దగ్గుమల్లి జోసఫ ్ కెనడీ అధ్వర్యంలో చీరల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆర్డీవో రవీంధ్ర మాట్లాడుతూ మంచికి మారుపేరు రవికుమారి అని అన్నారు.అమె ఎంతో సహృదయంలో అనేక మంది విద్యార్థుల ఉన్నత స్థానాలకు చేరుకునే విధంగా అమె కృషి చేశారన్నారు.మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్ మాట్లాడుతూ సేవా కార ్యక్రమాలతో అనేకమంది హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు.ఉపాధ్యాయురాలిగా బాద్యతలు చెపట్టి అనంతరం చీరాల ప్రభుత్వ డీగ్రీ కళాశాలల్లో పనిచేసి పదవివిరమణ పొందారన్నారు.అమె అత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని కోరుకుంటున్నానన్నారు.అనంతరం 100 మంది వితంతువులకు చీరల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దైవసేకులు చుక్కా వాల్టర్,దైవ సేవకురాలు మెరిగల ద్రాక్షావల్లి,గ్రామ పెద్ద దగ్గుమల్లి గాబ్రియేలు,పట్టణ ఎస్ఐ షేక్ రఫీ,రత్నరాజు,స్టాన్లీ విమల్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# బీఈసిలో ఘనంగా ప్రాంతీయ పాలీటెక్‌ఫెస్ట్

### -విద్యార్థులు విద్యతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపోందించుకోవాలి

**బాపట్లరూరల్,నవంబర్16,ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపోందించుకోవాలని గుంటూరుజిల్లా పరిషత్ ఛైర్మన్ హెనీ క్రిస్టీనా కతెరా తెలిపారు.స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల్లో ప్రాంతీయ పాలీటెక్‌ఫెస్ట్–2022 కార్యక్రమాన్ని బుధవారం ప్రారంబించారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ హెనీ క్రిస్టీనా కతెరా మాట్లాడుతూ సివిల్ మెకానిక్ వంటి బ్రాంచ్‌లు ప్రస్తుతం అనేక కళాశాల్లో కనుమరుగవుతున్న నేపద్యం లో బాపట్ల ఎద్యుకేషన్‌సొసైటీ యాజామాన్యం అయా కోర్సులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం సంతోషదాయకమన్నారు.టెక్నికల్ ఫెస్ట్‌ల్లో విద్యార్థులు పాల్గొనటం వలన వారిలో సాంకేతిక పరిజ్ఞాన చైతన్యం పెంపోంది భవిష్యత్‌లో వినూత్న అవిష్కరణలకు నాంది పలుకుతారన్నారు.గౌరవ అతిధిగా పాల్గొన్న ఎం.రాఘవయ్య చౌదరి మాట్లాడుతూ ఆధునికసాంకేతిక విప్లవాలకుఅనుగుణంగా విద్యార్థులు తమలో దాగి ఉన్న సృజనాత ్మకతను వెలికితీయాలన్నారు.విజ్ఞాన్ యూనివర్శిటి ప్రొఫెసర్ కె.వెంకట రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమలో 400 మందికి పైగా విద్యార్ధీనీవిద్యార్థులు పాల్గొనటం విషేమన్నారు .ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో అత్మవిశ్వాసం పెంపోందించి ఆశించిన లక్ష్యాలను సాధించడానికి దోహదపడతాయన్నారు.నేటి విద్యార్థులు పుస్తక పఠనానికే పరిమితం కాకుండా వారి జీవి పురోభివృద్ధికి కావల్సిన అవగాహన నైపుణ్యాన్ని పెంపోందించ ుకోవాలన్నారు.బాపట్ల ఎద్యుకేషన్ సోసైటీ అధ్యక్షులు ముప్పలేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలోని సామాన్యునికి సైతం సాంకేతిక ఫలాలు అందినప్పుడే విద్యార్థుల చదువకు సార్థకత చేకూరుతుందన్నారు.కార్యదర్శి మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు అభ్యుదయ పథంలో ముందుకు సాగుతూ సమాజ సర్వతో ముఖాభివృద్దికి పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ షేక్ నజీర్,పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపల్ ఎస్ రవికుమార్,వివిధ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపల్స్,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బ ంది,విద్యార్ధినీ,విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.



# కంపోస్టు యార్డు సుందరీకరణ పనులపై దృష్టి సారించిన కమీషనర్

**తెనాలి, నవంబర్ 16, ప్రభాత వార్త :**

బుర్రిపాలెం రోడ్డులోని కంపోస్ట్ యార్డు సుందరీకరణ పనులపై మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు దృష్టి సారించారు. బుధవారం యార్డులో యంత్ర పరికరాల ద్వారా తడి, పొడి చెత్తలను వేరు చేయు విధానం, కంపోస్టు ఎరువుల తయారీతో పాటు యార్డు సుందరీకరణ పనుల అభివృద్ధిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెనాలి పట్టణాన్ని సుందరీకరించడంతో పాటు, కంపోస్టు యార్డును కూడా ఆధునిక పద్దతులతో సుందరీకరిస్తామని, పట్టణ పౌరులు రెండు బుట్టల విధానాన్ని అనుసరించి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సిబ్బంది తదితరులు



## తెల్లబాడు మండల పరిషత్ స్కూల్ సందర్శించిన జాయింట్ కలెక్టర్

**నూజెండ్ల, నవంబర్16, ప్రభాతవార్త:** మండలంలోని తెల్లబాడు గ్రామంలోని మండల పరిషత్ స్కూల్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మౌలిక వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



విద్యార్థుల కు మెను ప్రకారం భోజనం అందించాలని నాణ్యత ప్రమాణాలు పాటించాలని చెప్పారు. కార్యక్రమం లో మండల తహశీల్దార్ మధుబాబు, ఎంపిడివో జిలానీబాష, సిబ్బంది పాల్గొన్నారు.

## తెల్లబాడు గ్రామంలో భూ సర్వే పనులు పరిశీలన

**నూజెండ్ల, నవంబర్16, ప్రభాతవార్త:** మండలంలోని తెల్లబాడు గ్రామంలో జగనన్న సమగ్ర భూ సర్వే కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామకంఠం భూములు, ప్రభుత్వ భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ సర్వే పనులు వేగవంతం



చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ మధుబాబు, ఎంపిడివో జిలానీబాష, రెవెన్యూ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంది పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతిలో ప్రథమశ్రేణి ప్రదర్శన

**పిడుగురాళ్ళ, నవంబర్ 16, ప్రభాతవార్త:** పిడుగురాళ్ల మండలంలోని కోనంకి గ్రామంలో బుధవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో లాంఫాం నుండచి కంటి సైంటిస్టులు డాక్టర్.యం.శ్రీకాంత్ డాక్టర్ యస్.రాజమణి కంది పంటలో సమగ్ర యాజమాన్యం పద్ధతిలో ప్రథమశ్రేణి ప్రధర్శనా క్షేత్రంలో 25 ఎకరాలకుగాను నూతన రకాలైన ఎల్.ఆర్.జి 133-33 కంది రకాన్ని మరియు పురుగు మందులైన క్లోరాంత్రనిలిప్రోల్ 18.5శాతం మరియు



ప్రొపర్గైట్ 57శాతం ఈసిలను గ్రామ రైతులకు ఉచితంగా అందజేయడం జరిగింది.పిడుగురాళ్ళ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నూతన కంది రకాన్ని సైంటిస్టులు తరచూ పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలియజేసారు.ఈ కార్యాక్రమంలో మండల వ్యవసాయాధికారి యన్.శ్రీనివాసరెడ్డి,గ్రామ సర్పంచ్ తిరుపతయ్య,గ్రామ వ్యవసాయ సహాయకులు కె.రాజశేఖర్,ఉమామహేశ్వంరెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శివపార్వతుల శాంతి కళ్యాణం

**దాచేపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శివాలయంలో మంగళవారం శ్రీగంగా సమేత ముక్తేశ్వరస్వామివారి శాంతి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది.ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని శివపార్వతీ కళ్యాణిన్ని కన్నులారా విక్షించారు.దేవాలయంలో భక్తుల సహాయ సహకారంతో అన్నదాన కార్యాక్రమం



చేపట్టడం జరిగింది.రాత్రి స్వామివార్లను విద్యుత్ కాంతుల నడుమ పుర వీధులలో ఉరేగింపు కార్యాక్రమ చేట్టడం జరిగింది.

## నరసరావుపేట గ్రంథలయంలో వారోత్సవాల పోటీలు

**నరసరావుపేట, నవంబర్ 16 ప్రభాతవార్త :** నరసరావుపేట శాఖగ్రంధాలయంలో బుధవారం 55వ వారోత్సవాలు నిర్వహించారు. గ్రంధాలయాధికారి వై రాధ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా ఎస్ ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్యలకు నివాళి తెలిపారు. అనంతరం విద్యార్థులకు వకృత్వం పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ వరప్రసాద్, రత్నాకర్ రాముహాజరయ్యారు. అదే విధంగా పోటీలకు న్యాయ నిర్ణేతగా కాంచనా, చిన్న రామిరెడ్డిలు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ ప్రస్తుతం డిజిటల్ గ్రంథలయాల ప్రాముఖ్యతను వివరించారు.

**నకరికల్లులో** ....మండల కేంద్రమైన నకరికల్లులో బుధవారం 55వ జాతాయ గ్రంథాలయవారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్దానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో విద్యార్దులకు ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు పరుగు పందెంతో పాటు వివిధ అంశాలలో పోటీలు జరిగాయి. వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె రంగాదేవి, గ్రంథలయాధికారి కె రమణారెడ్డి పర్యవేక్షించారు.

## తహశీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం


**నకరికల్లు, నవంబర్ 16 ప్రభాతవార్త : నకరికల్లు** తహశీల్దార్ కార్యాలయంలో పలు అంశాలపై సమీక్ష సమావేశంబుధవారం నిర్వహించారు. తహశీల్దార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో చుక్కల భూముల రీ వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. రీ సర్వేకు సంబంధించి భూమి వివరాలతో పాటు యాజమానులఆధార్ కార్డులు, ఫోన్ నెంబర్‌లు, హక్కు పత్రముల సేకరణ చేయాలని సూచించారు. అదే విధంగా ఓటు గుర్తింపు కార్డునకు ఆధార్ నెంబర్ అనుసంధానం గురించి సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో నుండి కార్తీకమాసం ప్రత్యేక సర్వీసులు

**నరసరావుపేట, నవంబర్ 16 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణ పరిసర గ్రామాలలోని భక్తుల కొరకు ప్రత్యేకబస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి బుధవారం తెలిపారు. కార్తీకమాసం పర్వదినం పురస్కరించుకుని శైవ క్షేత్రాలకు స్దానిక డిపో నుండి సర్వీసులు ఏర్పాటు చేసామని తెలిపారు. పంచారామాలైన సామర్లకోట, ద్రాక్షారామం, పాలకొల్లు, భీమవరం, అమరావతిలకు భక్తులను తీసుకుని వెళ్లటం జరుగుతుందన్నారు. ఈ నెల 20వ తేది ఆదివారం రాత్రి 9గంటలకు డిపో నుండి ఐదు క్షేత్రాలకు ప్రత్యేక బస్సువెళుతుందన్నారు. టికెట్ రేటు రూ.1210లని, ఇతర వివరాలకు డిపోలో సంప్రదించాలని డిపో మేనేజర్ బత్తులవీరాస్వామి కోరారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు గిరిజన పాఠశాల విద్యార్థినులు

**కారంపూడి, నవంబరు 16 ప్రభాతవార్తః** స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థినులు సత్తా చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శివరామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో విద్యార్థినుల అభినందన కార్యక్రమం



నిర్వహించారు. ప్రిన్సిపాల్ శివరామకృష్ణ మాట్లాడుతూ కబడ్డీలో హర్షిణి, దుర్గా, అంజలి, శివలక్ష్మి, సింధు, విమల, ఖోఖోలో ప్రమీలాబాయి, దేవి, నందిని, సింధు, అంకిత, శివలక్ష్మి, అంజలి, అథ్లెటిక్స్‌లో గంగోత్రిబాయి, హర్షిణిబాయి, ప్రమీలాబాయి, అంకితబాయి, శివలక్ష్మిబాయిలు ఎంపికైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శివపార్వతి, పీఈటీ బత్తుల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు

**కారంపూడి, నవంబరు 16 ప్రభాతవార్తః** పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో బుధవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న డాక్టర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య జీవిత చరిత్రను వివరించారు. గ్రంథాలయ ధికారి వేణుగోపి ఆధ్వర్యాన చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి రామారావు, కొమెర వీర్ల, బాణావత్ మాన్‌సింగ్ నాయక్, బాలభాను సురేష్, ప్రకాష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

## గడియారస్తంభం నుండి చిలకలూరిపేట బ్రిడ్జి వరకు రోడ్డు విస్తారణ

**నరసరావుపేట, నవంబర్ 16 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంగా మారిన నరసరావుపేట పట్టణంలో గడియారస్తంభం నుండి చిలకలూరిపేట బ్రిడ్జి వరకు రోడ్డు విస్తారణ పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ ఎల్ శివశంకర్‌లు బుధవారం తెలిపారు. ఈ మేరకు వ్యాపారులు ప్రధాన మార్గంలో ఉన్న నివాసితులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని షాపులు, ఇళ్ళు తొలిగింపుకు యాజమానులు సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేసారు. తొలిగింపులో షాపులు, ఇళ్ళుకు సంబంధించి స్థలం కోల్పొయిన వారికిప్రభుత్వం బాండ్లు, నగదు రూపంలో నష్టపరిహారం అందిస్తుందని వారు వివరించారు. తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు పరిష్కారం కొరకు తీసుకునే



నిర్ణయాలకు అందరి సహకారం తీసుకోవటం జరుగుతుందన్నారు. దీనిపై టౌనప్లానింగ్, ఆర్ అండ్ బి అధికారుల నుండి పూర్తి ప్లానింగ్, సమాచారంతో సమావేశం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అదే విధంగా రూ.50లక్షలతో చైన్ ప్రొక్లెయిన్, గాంధీపార్కు అభివృద్ధి చేసామని తెలిపారు. వాకర్స్‌కు, చిన్నారులు, పెద్దలకు ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసామన్నారు. అదే విధంగా కెబిఆర్‌పార్క్, ఇస్సాపాలెం చెరువు, టిడ్కో ఇళ్ల వద్ద ఏడు ఎకరాలలో పార్కులు ప్రజలకు అందుబాటులోకి తీసుకునివస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, కమీషనర్ డి రవీంద్ర, పార్టీ నాయకులు మద్దిరెడ్డి నరసింహారెడ్డి, మాగులూరి రమణారెడ్డి, ఎన్‌కె ఆంజనేయులు, మల్లెల ఆశోక్, మాడిశెట్టి మోహన్, నేలటూరి మురళీ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ

**రొంపిచర్ల, నవంబర్ 16 ప్రభాతవార్త :** మండలంలోని టిడిపి కార్యకర్తల కుటుంబాలను బుధవారం నాయకులుపరామర్శించారు. సంతగుడిపాడు గ్రామంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదేశాలమేరకు నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పులిమి రామిరెడ్డి తదితరులు పర్యటించారు. గ్రామంలో మృతి చెందినజాన్ బి కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. పూలమాలలు వేసి నివాళి తెలిపారు. ఆమె మృతి పట్లసంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొల్లి



బ్రహ్మయ్య, పులిమి రామిరెడ్డితో పాటు ఖాసీం, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## బిసి కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం

**నరసరావుపేట, నవంబర్ 16 ప్రభాతవార్త :** రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జస్టీస్ ఎ శంకర్ నారాయణకు బుధవారం ఆంధ్రప్రదేశ్ బొందిలి సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి బొందిలి శ్రీనివాస్ సింగ్ వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొందలి కులాన్ని ఓబిసిలో చేర్పించాల్సిందిగా కోరారు. ఎన్నో సంవత్సరాలుగా తమ సామాజికవర్గం ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేసారు. సిఎం వైఎస్‌జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం బిసి కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా బలహీనవర్గాలుగా ఉన్న వారికి న్యాయం



చేస్తున్నారని, అదే విధంగా తమకు మేలు చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని సంఘం కార్యదర్శి శ్రీనివాస్‌సింగ్ కోరారు.

## ఉప్పలపాడు గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా చైర్మన్

**నరసరావుపేట, నవంబర్ 16 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు శాఖ గ్రంథాలయాన్ని జిల్లా చైర్మన్ బత్తుల దేవానంద్, కార్యదర్శి చిన్నసాని శ్రీనివాసరెడ్డిలు సందర్శించారు. బుధవారం 55వ జాతీయ గ్రంథాలయవారోత్సవాలలో వారు పాల్గొన్నారు. వారికి గ్రంథాలయ సిబ్బంది పాశం నారాయణరెడ్డి, పోతురాజు స్వాగతంపలికారు. చైర్మన్ ఈ సందర్భంగా పాతూరు నాగభూషణం, ఎస్సార్ రంగనాథన్



చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాలి తెలిపారు. వారోత్సవాలలో గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.

## పేదలకు మంచిచేస్తే ప్రతిపక్షపార్టీలకు బాధ ఎందుకు : ఎమ్మెల్యే

**నరసరావుపేట, నవంబర్ 16 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సియం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో పెద్దఎత్తున మంచి జరుగుతుంది, కోట్ల రూపాయాల సంక్షేమ పథకాలు వారికి అందుతుంటే టిడిపి, జనసేన పార్టీలుఎందుకు బాధపడుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. స్దానిక శివసంజీవయ్య కాలనీలో పర్యటించిన ఆయన మాట్లాడారు. 5ఏళ్ళ కాలంలో టిడిపి ఎటువంటి మేలు ప్రజలకు చేయలేదని తెలిపారు. ఎంత మంది పేదలకు ఇళ్ళ స్దలాలు ఇచ్చారని ప్రశ్నించారు. టిడ్కో ఇళ్లు సగం కూడా పూర్తి చేయలేదన్నారు. అసంపూర్తిగా ఉన్న



ఇళ్ళను వైకాపా ప్రభుత్వ పూర్తి చేసి లబ్దిదారులకు అందించేందుకు సిద్ధం చేసిందన్నారు. నరసరావుపేట పట్టణంలో జనవరి నెలలో ఇళ్లు అందిస్తామని తెలిపారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు నెలకు ఒకసారి వచ్చి ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించటం శోచనీయమన్నారు. 5వ వార్డులో రూ.10కోట్లు సంక్షేమ పథకాల రూపంలో లబ్దిదారులకు అందించామని, 280మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వటం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. కార్యక్రమంలో నాయకులు కందుల ఎజ్రా, మల్లెల అశోక్, పంగలూరి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు

**మాచర్ల, నవంబరు 16 ప్రభాతవార్తః** పట్టణంలోని మానుకొండ కల్యాణ మండపంలో బుధవారం ఐఐఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మిరప పంటను ఆశించే నల్లతామర పురుగు నివారణకు తీసుకోవాల్సిచర్యలను ఫౌండేషన్ ప్రతినిధులు వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి పలు సూచనలు చేశారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలన్నారు. గ్రామాల్లో రైతు భరోసా



కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంటలను ఆశించే పురుగు నివారించేందుకు వ్యవసాయాధికారుల సూచనలు తప్పనిసరన్నారు. అర్హులైన ప్రతి రైతుకు పంట నష్టపోయిన సమయంలో ప్రభుత్వం నుంచి ఆర్థిక భరోసా అందుతుందని, ఇందుకు సంబంధించిన వివరాలను కూడా అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. ఇటువంటి సదస్సులు నిర వ్రహించడం అభినందనీయమని ఐఐఎల్ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందించారు. అనంతరం అతిథులకు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. పురుగు మందుల అసోసియేషన్ అధ్యక్షుడు చుండూరు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏడీఏ జగదీశ్వరరెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి వీకే గర్గ్, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## బూటకపు ఎన్నికల వాగ్దానాలతో వైకాపా ప్రజలను మోసం చేసింది

### .పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ విమర్శ

### 16,18 వార్డుల్లో బాదుడే-బాదుడు కార్యక్రమం -జీ.వీకి ప్రజలు బ్రహ్మరథం

**వినుకొండ, నవంబర్16, ప్రభాతవార్త:** నవరత్నాలు,బూటకపు ఎన్నికల వాగ్దానాలతో వైకాపా ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 16, 18 వార్డుల పరిధిలో బాదుడే-బాదుడు కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమానికి హాజరైన జీ.వీ ఆంజనేయులుకు ఆయా వార్డుల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ జీ.వీ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.




అనంతరం వార్డుల్లోని ప్రధాన కూడళ్లలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ అధిక పన్నులతో సామాన్యులపై భారం మోపి వైకాపా దుష్ట పాలన చేస్తుందన్నారు. ఈ రాక్షస పాలనకు ప్రజలు ముగింపు పలకాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అవినీతి, అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. అక్రమ ఇసుక, మద్యం, రేషన్ బియ్యం మాఫియాలతో కోట్లు సంపాదించారని ఆరోపించారు. టీడీపీ హయాంలో వచ్చిన నిధులతో పనుల చేస్తూ బొల్లా మభ్యపెడుతున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పి.వి సురేష్‌బాబు, షమీమ్‌ఖాన్, సౌదాగర్‌జానీబాష, పత్తి పూర్ణ, అయూబ్ ఖాన్, పువ్వాడ కృష్ణ, గట్టుపల్లి శ్రీను, గోల్డ్ కరిముల్లా, వంకాయపాటి పేరయ్య, సోమేపల్లి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలుకూరు, రామాపురం గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం

**బొల్లాపల్లి, నవంబర్16, ప్రభాతవార్త:** మండలంలోని పలుకూరు,రామాపురం గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు బుధవారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు,



అభిమానులు భారీగా పాల్గొని ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బొల్లా గ్రామాల్లోని ప్రతి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని కోరారు. అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. టీడీపీ ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపిపి బత్తి గురవయ్య, జెడ్పిటిసి భీమిలి కృష్ణనాయక్, మండల వైకాపా కన్వీనర్ రాజయ్య, గుంటూరు జిల్లా సొసైటీ డైరెక్టర్ గోవింద్‌నాయక్, సీనియర్ నాయకులు కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్, ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**ఈపూరు, నవంబర్16, ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకట్రావు అన్నారు. కళాశాల విద్యార్థిని నాగలక్ష్మి కర్ణాటకలో జరిగిన బాలికల జాతీయ స్థాయి సైకిల్ పోలో ఆట నందు ప్రతిభ కనబర్చి నాల్గవ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, అధ్యాపకులు వై. సురేష్. ఎం. సురేష్‌కుమార్, ఆర్ బలరాంనాయక్, ఎం. దాసు తదితరులు విద్యార్థిని అభినందించారు.



## నారా లోకేష్‌ను కలిసిన తెదేపా నాయకులు

**నూజెండ్ల, నవంబర్16, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని నివాసగృహంలో మండల తెదేపా సీనియర్ నాయకులు, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముంద్రు సుబ్బారావు, వినుకొండ నియోజకవర్గం ఐటిడిపి అధ్యక్షులు కంచుమటి నరేష్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కార్యక్రమాలు, సభ్యుత్వ నమోదు తదితర



అంశాలపై చర్చించారు. సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో నాలుగో స్థానంలో ఉన్నందున అభినందించారు.

## ఆంజనేయస్వామి విగ్రహ స్థలం అభివృద్ధికి రూ. 2లక్షలు విరాళం

**నూజెండ్ల, నవంబర్16, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల గ్రామంలో చెరువు వద్ద త్వరలో ఏర్పాటు చేయనున్న శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ స్థలం అభివృద్ధి పనుల కోసం ప్రకాశం జిల్లా దర్శికి చెందిన పారిశ్రామికవేత్త రామచంద్రరెడ్డి గ్రామ



అభివృద్ధి కమిటీ పెద్దలకు రూ. 2లక్షలు చెక్కును అందజేశారు.

## సూపర్‌స్టార్ కృష్ణకు ఘన నివాళులు


**వినుకొండ, నవంబర్16, ప్రభాతవార్త:** సూపర్‌స్టార్ కృష్ణ మృతికి వినుకొండ సూపర్‌స్టార్ కృష్ణ, మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కృష్ణ అభిమాన సంఘ నాయకులు పి.వి సురేష్‌బాబు, కాసుల కిరణ్ టి. లక్ష్మినారాయణ,



నేపాల్‌బాండ్ తులం శ్రీను, మల్లెల పూర్ణ, ఎం. శివకుమార్, ఎన్. శివరామయ్య, వీరాంజి, చిట్టిబాబు, రంగారెడ్డి, బాష తదితరులు పాల్గొని కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ధాన్యం కొనుగోలుపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

**వినుకొండ, నవంబర్16, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో నియోజవకర్గంలోని ఐదు మండలాల్లో నియమించబడిన గ్రామ వ్యవసాయ సహాయకులు, ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది, రైస్ మిల్లర్ల వద్ద నియమించబడిన కస్టోడియన్



ఆఫీసర్లు, సివిల్ సప్లయ్స్ డిప్యూటి తహశీల్దార్లుకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఖరీఫ్ 2022-23 ఏడాదికి గాను గ్రేడ్-ఏ రకం ధాన్యానికి మద్దతు ధర రూ. 2060, సాధారణ రకం రూ. 2040 మద్దతు ధరగా నిర్ణయించిందన్నారు. ధాన్యం కొనుగోలుకు కావాల్సిన గోనె సంచులు, రవాణా సదుపాయాలు, హమాలీలను ధాన్యం సేకరణ ప్రక్రియకు 15 రోజుల ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. రైతు సొంతగా గోనెసంచులు రవాణా సదుపాయాలు హమాలీలు ఏర్పాటు చేసుకొనినచో వాటికి ఛార్జీలను రైతు బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వీటిన్నింటిపై ధాన్యం కొనుగోలు సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జి. వరలక్ష్మి, జిల్లా సివిల్ సప్లయ్ ఆఫీసర్ మోహన్‌బాబు, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ ఐ. మురళీ, ఏడిఏ బి. రవిబాబు, డి. హరిగోపాల్ బిజనెస్ మేనేజర్, యు. నాగ శ్రీనివాస్ జిల్లా కోపరేటివ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## మిరప పంటల పరిశీలన......

**శావల్యాపురం, నవంబర్16, ప్రభాతవార్త:** మండలంలోని పిచికలపాలెం గ్రామం నందు మిరప పంటలను ఉద్యాన అధికారి షేక్ నబిరసూల్ బుధవారం పరిశీలించారు. రైతులకు మిరప తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించారు. తెల్లనల్లి, తెల్లదోమ, తామర పురుగు, కొమ్మఎండు, కాయకుళ్ళు తదితర తెగుళ్ళ నివారణకు డైఫెన్థయురాన్, స్పెరోమైసిఫెన్, ఎసిటామిప్రిడ్, థాయోమిథాగ్సం తదితర వాటిని ఉపయోగించాలని తెలిపారు.కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.





# 'నటశేఖరుడు'కి కన్నీటి వీడ్కోలు






















## ప్రభుత్వ లాంఛనాల మధ్య అంత్యక్రియలు



సూపర్‌స్టార్ కృష్ణ మరణం సినీ పరిశ్రమతోపాటు ఆయన కుటుం బానికి తీరని శూన్యత సృష్టిం చింది. లెజం డరీ హీరోకి ప్రముఖులు నివాళు లర్పించారు.. బుధవారం హైద రాబాద్ ఫిల్మ్ నగర్‌లోని మహా ప్రస్థానంలో ప్రభుత్వ లాంఛ నాలతో అంత్య క్రియలు జరి పారు. సూపర్‌స్టార్ కుటుంబంతోపాటు మరికొందరు బంధువులు అంత్యక్రియలకు హాజర య్యారు. మహేష్‌బాబు పూజలు నిర్వహించారు. ఉదయం పద్మాలయా స్టూడియోస్‌కు పలువురు అభిమానులు వచ్చిన తమ అభిమాన హీరోకు నివాళులర్పించారు.

## తాతయ్యపై సితార ఎమోషనల్ ట్వీట్



టాలీవుడ్ సూపర్‌స్టార్ కృష్ణ మృతికి పలువురు ప్రముఖులు ప్రగాఢ సంతాపం తెలిపారు. హైదరాబాద్‌లోని మహా ప్రస్థానంలో ప్రభుత్వ లాంఛనాలతో జరిగిన అంత్యక్రి యలకు పెద్దఎత్తున ప్రముఖులు, అభిమానులు హాజరయ్యారు.. ఇదిలా ఉండగా మహేష్‌బాబు కూతురు కృష్ణ మనుమరాలు సితార తన తాత గురించి భావోద్వేగ పోస్ట్‌ను పంచుకున్నారు. 'వీక్ డే భోజనం మళ్లీ ఎప్పటిక ఈఉండదు.. మీరు నాకు చాలా విలువైన విషయాలు నేర్పించారు. ఎల్లపుడూ నన్ను నవ్విం చారు.. ఇపుడు మిగిలి ఉన్నది మీ జ్ఞాపకం.. మీరు నా హీరో, ఏదో ఒక రోజు నేను మిమ్మల్ని గర్వపడేలా చేయగలనని ఆశిస్తున్నాను. నేను నిన్ను చాలా మిస్ అవుతున్నాను తాతగారూ..' అంటూ పేర్కొంది.. సితార తన తాతలో కలిసి ఉన్న ఫొటోను కూడ షేర్ చేసింది.. ఈ పోస్ట్ కొద్ది సేపటికే వైరల్‌గా మారింది.

## సూపర్‌స్టార్‌పై లేడీసూపర్‌స్టార్ పోస్ట్

లెజండరీ సూపర్‌స్టార్ కృష్ణను స్మరించుకుంటూ ప్రముఖులు, సెలబ్రిటీలు వారి అనుభవాలను పంచుకున్నారు.. తాజాగా ప్రముఖ సినీనటి లేడీ సూపర్‌స్టార్ విజయ శాంతి ఆసక్తికరమైన పోస్ట్‌ను పెట్టారు. ' ఈ అమ్మాయి మరీ చిన్నబిడ్డలా.. నాకు కూతురి





లాగా ఉంటది నిర్మలా. అని మీరు విజయనిర్మలగారితో అంటే... 'నాకు తెలుసు, తను పెద్ద హీరోయిన్ అవుతుంది' ..అని 1980లో అంటీ అన్న మాట. నాతొలి చిత్రం కిలాడీ కృష్ణుడు సమయంలో ఒక చక్కటి జ్ఞాపకం.. ' అని ఓ ఆసక్తికర ప్యాక్స్‌ను పంచు కున్నారు.. సూపర్‌స్టార్ అయిన మీతో ఆ తర్వాత ఎన్నో హిట్స్ సూపర్‌హిట్స్,... ఆ ' కిలాడీ కృష్ణుడు' నుంచి 'ఒసే రాములమ్మ' వరకూ ఎన్నో సినిమాల్లో కళాకారులుగా కలిసి పనిచేయగలిగాం.. ఇపుడిక వెళ్లిపోయిన ఆంటీతో పాటు మీరు కూడ.. అపురూపమైన జ్ఞాపకం.. సెలవిక సూపర్‌స్టార్ కృష్ణగారు..' అంటూ ఆయనతో వర్క్‌పై భావోద్వేగంతో ఇద్దరి ఫొటోలతో భావోద్వేగ స్పందన ను విజయశాంతి వ్యక్తంచేశారు.









# ఒక్కరోజులో కరోనా కేసులు 501, ఇద్దరు మృతి
## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,66,676

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్16: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ**వ్యాప్తంగా 501 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,66,676కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,28,580మంది కోలుకోగా 7561 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,535కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,34,627కి చేరగా,79,85,308మంది వరకు కోలుకున్నారు.1,48,401మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,24,525కి చేరింది.అందులో 67,50,886మంది కోలుకున్నారు.
71,431మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,70,488కి చేరింది. అందులో 40,28,467మంది కోలుకున్నారు. 40,302మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,93,586కి చేరింది.అందులో 35,54,901మంది కోలుకున్నారు. 38,048 మంది మరణించారు.

# భారతీయ నిపుణులకు యేటా 3 వేల వీసాలు
## బ్రిటన్ ప్రధాని రిషిసునాక్

**లండన్, నవంబరు 16:** ఇండోనేషియాలో బాలి వేదికగా జరుగుతున్న జి20 తొలిరోజు సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ సమావేశమైన విషయం



విదితమే. ఈ సందర్భంగా కాసేపు ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు. అంతేకాకుండా సునాక్ ప్రధాని అయ్యాక వారివురు భేటీ అవ్వడం ఇదే మొదటిసారి. సమావేశం అనంతరం యుకే ప్రధాని భారత్‌కి ఒక పెద్ద వీసా స్కీమ్ ఆఫర్ ఇచ్చారు. ఈ మేరకు యుకేలో ఉండి, పనిచేసేలా భారత యువ నిపుణుల కోసం ప్రతి యేడాది సుమారు 3వేల వీసాలకు అనుమతిస్తున్నట్లు బ్రిటన్ కార్యాలయం పేర్కొంది. గతేడాది అంగీకరించిన యుకే భారత్ స్వేచ్ఛ వలసల ఒప్పంద భాగస్వామ్యాన్ని గురించి నొక్కి చెబుతూ ఇటువంటి పథకం కింద ప్రయోజనం పొందిన మొదటి దేశం భారత్ అని బ్రిటన్‌ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు ధృవీకరించిన యుకే యంగ్ ప్రొఫెషనల్స్, స్కీమ్ కింద 18 నుంచి 30యేళ్ల వయసు కలిగి, డిగ్రీ చదివిన భారతీయ పౌరులు రెండేళ్ల వరకు యూకేలో ఉండి, పని చేయడం కోసం 3వేల వీసాలకు అనుమతిచ్చింది బ్రిటన్. ఈ పథకం ద్వారా భారత్ బ్రిటన్‌ల ద్వైపాక్షిక సంబంధాలు, ఆర్థిక వ్యవస్థలు బలోపేతం కావడంతోపాటు ఇండో పసిఫిక్ ప్రాంతంలో బలమైన సంబంధాలు ఏర్పడటానికి ఉపకరిస్తుందని యూకే ప్రధాని డౌన్ స్ట్రీట్ కార్యాలయం పేర్కొంది. అలాగే ఇండో పసిఫిక్ ప్రాంతాల్లో దాదాపు అన్ని దేశాల కంటే యూకే భారత్‌తోనే ఎక్కువ సంబంధాలు కలిగి ఉన్నట్లు తెలిపింది. అంతేకాకుండా బ్రిటన్‌లో అంతర్జాతీయ విద్యార్థుల్లో దాదాపు నాలుగింట ఒక వంతు భారత్‌కి చెందిన వారు ఉన్నారని అందువల్ల యూకేలోని భారత్ పెట్టుబడితో యూకే అంతటా వారికి సుమారు 9,500 ఉద్యోగాలకు మద్దతు ఇస్తోందని చెప్పింది. ప్రస్తుతం యూకే భారత్‌తో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుగుతున్నట్లు బ్రిటన్ వెల్లడించింది. ఒకవేళ ఈ ఒప్పందం ఖరారు అయితే యూరోపియన్ దేశంతో జరుపు కున్న తొలి ఒప్పందం అవుతుందని పేర్కొంది. అది కాకుండా ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న దాదాపు 24 బిలియన్ పౌండ్ల వాణిజ్య సంబం ధాలను ఈ ఒప్పందం మరింత బలపరుస్తుందన్నారు.


# కాంగ్రెస్ టికెట్ ఔత్సాహికులకు గడువు పెంపు
## రూ.2 లక్షల డిమాండ్ డ్రాఫ్టుతో దరఖాస్తుచేయాలి

**బెంగళూరు, నవంబరు 16:** కర్ణాటక అసెంబ్లీకి వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీఎన్నికలకు సంబంధించి పోటీచేయదలిచిన ఔత్సాహికులు తమతమ దరఖాస్తులను ఈనెల 21వ తేదీలోపు దాఖలుచేసుకోవచ్చని కర్ణాటక పిసిసి చీఫ్ డికెశివకుమార్ వెల్లడించారు. ఇప్పటివరకూ ఈనెల 15వ తేదీని తుదిగడువుగా ఇచ్చినా ఆ గడువును 21వ తేదీకి పెంచారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ కొత్త విధానానికి తెరలేపింది. ఔత్సాహికులకు దరఖాస్తులు చేసుకో వచ్చని ఆ తర్వాత వీటిని పరిశీలించడం జరుగుతుందని పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ తెలిపారు. టికెట్ ఔత్సాహికులనుంచి లెక్కకు మించి వచ్చిన విజ్ఞప్తులమేరకు గడువును పెంచినట్లు తెలిపారు. అంతేకాకుండా ఇతర పార్టీలనుంచి కాంగ్రెస్‌పార్టీలోకి చేరేవారికి కూడా ఈ గడువు పెంపు ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. కర్ణాటకలో ఇపుడు రాజకీయ వర్గాలన్నీ కూడా మాజీ సిఎం సిద్ధరామయ్య పోటీచేసే నియోజకవర్గంపైనే ఆసక్తితో చూస్తున్నారు. ఈసారి కోలార్ నియోజకవర్గం నుంచి కూడా సిద్ధరామయ్య పోటీచేయాలను కుంటున్నట్లు ఆయన సన్నిహితులు చెపుతున్నారు. కర్ణాటకలో ఎవరైతే ఈసారి టికెట్లు ఆశించేందుకు పోటీపడుతూన్నరో వారంతా కూడా రెండులక్షలరూపాయల డిమాండ్ డ్రాఫ్టుతో దరఖాస్తుచేయాల్సి ఉంటుంది. ఎస్సీఎస్టీ కులాలకు చెందినవారికి 50శాతం డిస్కౌంట్ ఇచ్చారు. ఈ నిధులు పార్టీ కొత్తభవనం నిర్మాణానికి ఉపయోగిస్తామని, పార్టీ ప్రకటనలకు వ్యయంచేయడంజరుగుతుందని శివకుమార్ తెలిపారు.



# నామినేషన్ తర్వాత ఆప్ అభ్యర్థి కిడ్నాప్

**గాంధీనగర్, నవంబరు 16:** గుజరాజ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోటీలో ఉన్న ఓ అభ్యర్థి కనిపించకుండా పోవడం తీవ్ర కలకలం రేపుతోంది. సూరత్ నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి కంచన్ జరివాలా మంగళవారం మధ్యాహ్నం నుంచి కనిపించట్లేదంటూ పార్టీ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ట్విట్టర్‌లో వెల్లడించారు. ఆయన కిడ్నాప్ అయి ఉంటారన్న అనుమానాలు వ్యక్తం చేశారు. సూరత్ నుంచి పోటీ చేస్తున్న మా అభ్యర్థి కంచన్ జరివాలా, ఆయన కుటుంబం మంగళవారం నుంచి అదృశ్యమైంది. ముందు కంచన్ నామినేషన్ తిరస్కరణకు గురయ్యేలా బిజెపి ప్రయత్నాలు చేసింది. కానీ, అధికారులు ఆయన నామినేషన్‌ను ఆమోదించారు. ఆ తర్వాత నామినేషన్ ఉపసంహరించుకోవాలని కంచన్‌పై ఒత్తిడి తెచ్చారు. ఆయనను ఎవరైనా కిడ్నాప్ చేసి ఉంటారా? అని కేజ్రీవాల్ బుధవారం ఉదయం ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌పై ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ అధికార ప్రతినిధి, ఎంపి రాఘవ్ చద్దా మీడియాతో మాట్లాడుతూ, బిజెపిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కంచన్‌ను బిజెపినే కిడ్నాప్ చేసి రహస్య ప్రాంతానికి తీసుకెళ్లిందని ఆరోపించారు. నామినేషన్ ఉపసంహరించుకునేలా ఆయనపై బిజెపి పార్టీ ఒత్తిడి తెస్తోందని మండిపడ్డారు. ఢిల్లీ ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా మాట్లాడుతూ, మంగళవారం మధ్యాహ్నం నామినేషన్ పత్రాల పరిశీలన కోసం కంచన్ రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లారు. అక్కడి నుంచి బయటకు వస్తున్నప్పుడు కొందరు ఆయనను బలవంతంగా అపహరించి రహస్య ప్రాంతానికి తీసుకెళ్లారు. ఇది చాలా ప్రమాదకరం. ఇది కేవలం ఓ అభ్యర్థిని కిడ్నాప్ చేయడం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యాన్ని అపహరించడమే అని కాషాయ పార్టీపై విరుచుకుపడ్డారు. అటు ఆప్ ముఖ్యమంత్రి అభ్యర్థి ఇసుదాన్ గఢ్వీ స్పందిస్తూ, ఆప్‌ను చూసి బిజెపి భయపడుతోంది. అందుకే ఇలాంటి గూండాగిరికి పాల్పడుతోంది అని దుయ్యబట్టారు. అయితే ఆమ్ ఆద్మీ పార్టీ నేతల ఆరోపణలను బిజెపి తీవ్రంగా ఖండించింది. ఆప్ ఉద్దేశపూర్వకంగానే తమపై నిరాధారణ ఆరోపణలు చేస్తోందని బిజెపి నేతలు మండిపడ్డారు.



# ప్రజల్లో ఐకమత్యం హిందూత్వ సిద్ధాంతం
## ఆర్‌ఎస్‌ఎస్ అధ్యక్షుడు మోహన్ భగవత్

**న్యూఢిల్లీ, నవంబరు 16:** భారత్‌లో నివసించే ప్రతిఒక్కరూ హిందువులేనని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. చత్తీస్‌గఢ్‌లో సుర్గుజా జిల్లాలోని అంబికాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను తమ మాతృభూమిగా భావించి, ఇక్కడి భిన్నత్వంలో ఏకత్వం సంస్కృతితో కలిసి జీవించాలనుకునేవారి కులం ఏదైనా, ఏ మతాన్ని అనుసరిస్తున్నా, వారు మాట్లాడే భాష వేరైనా, ఆహారపు అలవాట్లు, సిద్ధాంతాల్లో వ్యత్యాసం ఉన్నా వారంతా హిందువులే. ఇదే విషయాన్ని 1925 నుంచి ఆర్‌ఎస్‌ఎస్ చెబుతోంది అని అన్నారు. ప్రజల మధ్య ఐకమత్యాన్ని పెంపొందించడమే హిందూత్వ సిద్ధాంతమన్న భగవత్ వేల సంవత్సరాలుగా భారత్ ఇదే భిన్నత్వాన్ని చాటుతోందని తెలిపారు. 40 వేల సంవత్సరాల క్రితం అఖండ భారత్‌లో భాగమైన అందరి డిఎన్‌ఎ ఒక్కటే. ప్రతిఒక్కరూ తమ సంస్కృతి, సంప్రదాయాలను తప్పక పాటించాలని పూర్వీకులు మనకు నేర్పించారు. ఇతరుల విశ్వాసాలు, సంప్రదాయాలను మనమంతా గౌరవించాలి.



# గుజరాత్ కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ జాబితాలో రాహుల్

**న్యూఢిల్లీ, నవంబరు 16:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, అగ్రనేత రాహుల్ గాంధీ సహా మొత్తం 40 మందికి ఇందులో చోటు కల్పించింది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ సిఎంలు అశోక్ గహ్లోత్, భూపేష్ బఘేల్‌తో పాటు ప్రియాంక గాంధీ, దిగ్విజయ్ సింగ్, రమేష్ చెన్నితల, కమల్‌నాథ్, భూపిందర్ హుడా, అశోక్ చవాన్, సచిన్ పైలట్ పేర్లు ఈ జాబితాలో ఉన్నాయి. గుజరాత్‌లో డిసెంబరు 1,5 తేదీల్లో రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి.



ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో దాదాపు రెండు దశాబ్దాలకు పైగా బిజెపినే అధికారంలో కొనసాగుతోంది. ఆ పార్టీని ఎలాగైనా సాగనంపాలని కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుంది. ఈ క్రమంలో ఆప్ బరిలో దిగడంతో త్రిముఖ పోటీ నెలకొంది. అయితే, ప్రస్తుతం భారత్ జోడో యాత్రలో నిమగ్నమై ఉన్న రాహుల్ గాంధీ ఇప్పటి వరకు హిమాచల్ ప్రదేశ్‌లో గానీ, గుజరాత్‌లో గానీ ప్రచారంలో పాల్గొనలేదు. ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్‌లో పోలింగ్ ముగిసింది. ఈ నేపథ్యంలో స్టార్ క్యాంపెయినర్ జాబితాలో రాహుల్ పేరుండటంతో ఆయన ఎన్ని సభల్లో పాల్గొంటారనేది ఆసక్తిగా మారింది. ప్రస్తుతం మహారాష్ట్రలో రాహుల్ యాత్ర కొనసాగుతోంది.

# నీతి ఆయోగ్ సభ్యునిగా అరవింద్ వీర్‌మణి

**న్యూఢిల్లీ, నవంబరు 16:** కేంద్ర ప్రభుత్వ మాజీ ఆర్థిక సలహాదారు అరవింద్ వీర్‌మణిని నీతి ఆయోగ్ పూర్తి కాలపు సభ్య నిగా నియ మిస్తూ కేంద్రం ఉత్తర్వు లు జారీచేసింది. ఆర్థికశాఖలో 2007 నుంచి 2009వరకూ వీర్ మణి ప్రధాన ఆర్థిక సలహాదారుగా పని చేసారు. అంతే కాకుండా వీర్‌మణి భారతీయ రిజర్వు బ్యాంకు మానిటరీ పాలసీ కమిటీలోని సాంకేతిక సలహా కమిటీ సభ్యునిగాకూడా కొన సాగారు.



2013 ఫిబ్రవరి నుంచి ఆగస్టు 2016 వరకూ ఈ పదవిలో కొనసాగారు. ఆర్థికరంగపరంగా ఆయనకున్న విశేష అనుభవాన్ని ప్రామాణికంగా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ఆయన్నే నీతి ఆయోగ్ పూర్తికాలపు సభ్యునిగా నియమిస్తూ ఆదేశాలు జారీచేసింది.

# రోటోమాక్‌గ్రూప్, డైరెక్టర్లపై సిబిఐ కేసు
## 750.54కోట్ల ఐఒబిని చీట్ చేసిన ఫలితం

**న్యూఢిల్లీ, నవంబరు 16:** కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ కాన్పూర్ కేంద్రంగా ఉన్న రోటోమాక్ గ్లోబల్ కంపెనీ డైరెక్టర్లు, యాజమాన్యంపై బ్యాంకు మోసం కేసులు నమోదుచేసింది. 750.54 కోట్లరూపాయలమేరకు ప్రభుత్వరంగంలోని ఇండియన్‌ఓవర్సీస్‌బ్యాంకును మోసంచేసారని సిబిఐకు అందిన ఫిర్యాదులపై కేసులునమోదుచేసింది. పన్నులతయారీ పరిశ్రమతో వ్యాపారం చేస్తున్న రోటోమాక్ ఏడు బ్యాంకుల కూటమికి 2919 కోట్లరూపాయలు బకాయిపడింది. లీడ్‌బ్యాంకుగా ఇండియన్ ఓవర్సీస్‌బ్యాంకు వాటా ఈరుణమొత్తంలో 23శాతంగా ఉంది. కంపెనీతోపాటు డైరెక్టర్లు సాధనా కొఠారి, రాహుల్‌కొఠారిలను ఐపిసి సెక్షన్లకింద, నేరపూరిత కుట్ర మోసం వంటి సెక్షన్లకింద కేసులునమోదుచేసారు. అలాగే అవినీతినిరోధక చట్టంపరిధిలోను కేసులు నమోదుచేసారు. కంపెనీ ఇప్పటికే సిబిఐ కేసులు ఎదుర్కొంటున్నది. అలాగే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా బ్యాంకర్ల కూటమి ఇచ్చిన ఫిర్యాదులమేరకు దర్యాప్తు చేపట్టింది. ఇండియన్ ఓవర్సీస్‌బ్యాంకుపరంగా కంపెనీ 500 కోట్ల రుణాన్ని 2012 జూన్‌లో అందచేసింది. తర్వాత 2016 జూన్30వ తేదీ ఈ మొత్తాం 750.54 కోట్ల బకాయి ఉన్నట్లు తేల్చిన బ్యాంకు వీటినినిరర్ధక ఆస్తులుగా నిర్ధారించింది. కంపెనీ విదేశీ వాణిజ్యఅవసరాలకు సంబంధించి బ్యాంకు 11 ఎల్‌ఒసిలు జారీచేసింది. ఈ మొత్తమే 743.63 కోట్లవరకూ ఉన్నట్లు తేలింది. ఈమొత్తానికి బ్యాంకువద్ద ఎలాంటి పూచీకత్తులేదు. అంతేకాకుండా కంపెనీ తాము చేస్తున్న వ్యాపారానికి సంబంధించిన ఎలాంటి డాక్యుమెంట్లను కూడా ప్రస్తావించలేదని తేలింది. లెటర్‌ఆఫ్‌క్రెడిట్‌లు మాత్రం రెండుపార్టీలు అంతే ఫారెస్ట్ డిస్ట్రిబ్యూటర్స్‌అండ్ లాజిస్టిక్స్, ఆర్‌బిఎ వెంచర్స్ పేరిట జారీచేసింది. డాక్యుమెంట్లు అందచేయకపోవడంతో అనుమానాలు వచ్చాయని అందువల్లనే ఫిర్యాదులుచేసినట్లు తెలిపింది. అలాగే బ్యాంకు నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో అనేక అవకతవకలున్నట్లు గుర్తించింది. అమ్మకాల కాంట్రాక్టులు, లోడింగ్ బిల్లులు, ఇతరత్రా కూడా అనేక లోపాలున్నట్లు గుర్తించింది. మొత్తం అమ్మకాల్లో 92శాతం అంటే 26,143 కోట్లు ఇదే యాజమాన్యగ్రూప్‌కు సంబంధించి నలుగురికి చెల్లించినట్లు బ్యాంకు వెల్లడించింది.

ఈగ్రూపులకు ప్రధానసరఫరాదారు రోటోమాక్‌గ్రూపు ఉంది. ప్రధాన కొనుగోలుదారుగా బంజ్‌గ్రూప్ వ్యవహరించింది. రోటోమాక్‌గ్రూప్‌కు ప్రధాన అమ్మకం దారుగా బంజ్‌గ్రూప్ వ్యవహరిస్తోంది. ఈ నాలుగు విదేశీ కస్టమర్లు గ్రూప్‌తో లింక్ అయి ఉన్నట్లు బ్యాంకు వెల్లడించింది. ఉద్దేశ్యపూర్వకంగానే కంపెనీ బ్యాంకును 750.54 కోట్లరూపాయలమేర మోసం చేసిందని అందువల్లనే కేసులు నమోదుచేసినట్లు సిబిఐ తెలిపింది.



# నేటినుంచి శబరిమలై
## అయ్యప్ప దర్శనం

**తిరువనంతపురం, నవంబరు 15:** కేరళలోని పంపానదీతీరాన కొలువై ఉన్న శబరిమల అయ్యప్పస్వామి దేవాలయం సుదీర్ఘ విరామం తర్వాత తెరుచుకుంటున్నది. ఇక్కడిధర్మశాస్త్ర ఆలయాన్ని మండలపూజకోసం ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు తెరవనున్నారు. ఆలయ తంత్రి కందరారు రాజీవారుసమక్షంలోప్రధాన పూజారి ఎన్‌పరమేశ్వరన్ నంబూద్రి గర్భగుడి తలుపులు తెరవనున్నారు. కొన్ని పూజాధికాలు ఆచార సాంప్రదాయాల అనంతరం భక్తులను నేటినుంచే అనుమతించాలనినిర్ణయించారు. వార్షిక మండలం,మకరవిళక్కు పవిత్ర యాత్ర ఈనెల 17నుంచి ప్రారంభం అవుతున్నది. 41రోజులపాటు కొనసాగే మండల దీక్ష డిసెంబరు 27న ముగుస్తుంది. అనంతరం డిసెంబరు 30న అయ్యప్ప ఆలయం తిరిగి తెరుచుకోనుంది.

అక్కడినుంచి జనవరి 14వరకూ మకరవిళక్కు దీక్షలుచేపట్టిన భక్తుల యాత్రకొనసాగుతోంది. జనవరి 20న ఆలయం మూసివేస్తారు. దాంతో అయ్యప్ప భక్తులసీజన్‌ముగుస్తుంది. స్వామివారి దర్శనాలకోసం భక్తులు ఆన్‌లైన్‌సేవలు వినియోగించుకోవాలని ట్రావెన్‌కోర్‌దేవస్థానం సూచించింది. శబరిమల ఆన్‌లైన్‌డాట్ ఆర్గ్ వెబ్‌సైట్‌ద్వారా బుకింగ్‌చేసుకోవచ్చని తెలిపింది. ఆన్‌లైన్‌లో దర్శనం బుక్‌చేసుకో లేకపోయిన వారు ప్రత్యేక కౌంటర్ల ద్వారా బుక్ చేసుకోవచ్చు. నీలక్కల్‌ప్రాంతంలోకేవలం ఈదర్శనాల బుకింగ్‌కోసమే పది కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు దేవస్థానం ప్రకటించింది. దర్శనాల బుకింగ్‌కు ఎలాంటి రుసుములు ఉండవని తెలిపింది. ఈ దర్శనం టికెట్లను పంబ వద్ద ఉన్న ఆంజనేయ ఆడిటోరియంలో పోలీసులు తనిఖీ చేస్తారు. ఆరేళ్లలోపు వయసున్న చిన్నారులకు ఎలాంటి బుకింగ్ అవసరంలేదు.

# ప్రియురాలి గొంతుకోసి ఫేస్‌బుక్ లైవ్‌లో ప్రియుడి ఆత్మహత్య

**సిలిగురి, నవంబరు 16:** ఢిల్లీలో ఓ వ్యక్తి తన ప్రియురాలిని 35 ముక్కలుగా నరికి చంపిన దారుణమైన సంఘటనతో దేశం షాక్‌కు గురైన తర్వాతి రోజు మరో ఉన్మాది తన ప్రియురాలిని హత్య చేశాడు. తన ప్రేయసిని చంపేసిన సదరు వ్యక్తి ఫేస్ బుక్ లైవ్‌లోకి వచ్చి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన పశ్చిమబెంగాల్‌లోని సిలిగురిలో చోటు చేసుకుంది. సిలిగురి పోలీసులు రియా బిస్వాస్ అనే మహిళ మృతదేహాన్ని ఆమె ఇంట్లో గుర్తించారు. ప్రియుడిగా భావిస్తున్న కిరణ్ దేబ్‌నాథ్ అనే వ్యక్తి చేతిలో ఆమె హత్యకు గురైందని గుర్తించారు. కాగా, ఆమెను హత్య చేసిన తర్వాత ఫేస్‌బుక్ లైవ్‌లోకి వచ్చిన కిరణ్ వేగంగా వెళుతున్న రైలుకు ఎదురెళ్లి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం రియాకు మరో వ్యక్తితో ఇదివరకే పెళ్లయింది. అయిదేళ్ల బాబు కూడా ఉన్నాడు. కానీ కిరణ్‌తో రెండేళ్లుగా అక్రమ సంబంధం కొనసాగిస్తోంది. అయితే భర్తను వదిలేసి తనతోనే ఉండాలని రియాపై కిరణ్ ఒత్తిడి తెచ్చాడు. ఈ క్రమంలో కిరణ్ ఆదివారం రాత్రి రియా ఇంటికి వెళ్లాడు. ఇదే విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. భర్తను వదిలేసేందుకు రియా ఒప్పుకోకపోవడంతో కిరణ్ ఆమె గొంతుకోసి హత్య చేశాడు. ఆమె మృతదేహాన్ని బాత్‌రూంలో పడేశాడు. అనంతరం దగ్గర్లోని రైల్వేస్టేషన్‌కు వెళ్లిన కిరణ్ ఆత్మహత్య చేసుకున్నాడు. అంతకుముందు ఫేస్‌బుక్ లైవ్‌లోకి వచ్చిన అతను తాను రియాను చంపేసినట్లు ఒప్పుకున్నాడు. రియా తనను వదిలివేయడంతో మరో మార్గం లేకే ఆమెను హత్య చేసి తాను ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తోందని చెప్పాడు.

# వాట్సాప్ ఇండియా హెడ్ రాజీనామా

**న్యూఢిల్లీ, నవంబరు 16:** మెటా ఇండియా అధిపతి అజిత్‌మోహన్‌రాజీనామాచేసి రెండువారాలుకూడా కాకముందే మెటా ఇండియా పబ్లిక్‌పాలసీచీఫ్ రాజీవ్ అగర్వాల్ కంపెనీకి గుడ్‌పై చెప్పారు. మెటా కంపెనీ కూడా ఆయన నిష్క్రమణాన్ని నిర్ధారించింది. అలాగే వాట్సాప్ ఇండియా హెడ్ అభిజిత్‌బోస్‌కూడా రాజీనామాచేసి బైటకు వచ్చేసారు. రాజీవ్ అగర్వాల్‌కు వేరే అవకాశాలు రావడంవల్లే ఆయన సంస్థను వీడినట్లు మెటా ఇండియా వెల్లడించింది. ఆయన భవిష్యత్తు మెరుగ్గా ఉండాలని ఆకాంక్షిస్తూ ట్వీట్‌చేసింది. మరోవైపు వాట్సాప్‌కు తొలిహెడ్‌గా పనిచేసిన అభిజిత్ రాజీనామాపై ఆ సంస్థ హెడ్ విల్‌క్యాచ్‌కార్ట్ స్పందించారు. సంస్థకు ఆయన అద్భుతమైన సేవలందించారని కొనియాడారు. ఆయన వ్యవస్థాపక డ్రైవ్ తమ బృందం కొత్త సేవలను అందించడంలో విశేషంగా సాయపడిందన్నారు. బోస్ ఫిబ్రవరి 2019లో వాట్సాప్ తొలి కంట్రీ హెడ్‌గా నియమితులయ్యారు. కొంత విరామం తర్వాత తిరిగి వ్యవస్థాపక ప్రపంచంలో చేరతానని లింక్డిన్‌ద్వారా ఆయన తెలిపారు. పదవినుంచి తప్పుకోవడం అకస్మాత్తుగా జరిగిందేమీకాదని ప్రణాళికాబద్ధంగానే సాగిందని అన్నారు.







# ఇటలీ ప్రధానికి మోడీ గుజరాత్ దుపట్టా గిఫ్ట్

**బాలి, నవంబరు 16:** ఇండోనేసియా రాజధానిలో రెండుఓజులపాటుజరిగిన జి20 దేశాల సదస్సులో ప్రధాని నరేంద్రమోడీ వివిద దేశాధినేతలతో ద్వైపాక్షిక భేటీలునిర్వహించారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనికి విశిష్టకానుక ఇచ్చారు. ఎంతో నైపుణ్యంతోరూపొందించిన పటాన్ పటోలా దుపట్టాను ఆమెకు బహూకరించారు. భారత నేతన్నల పనితనానికి మచ్చుతునకలా నిలిచే ఈస్కార్ఫ్‌అందుకున్న మెలోనీ ఎంతో మురిసిపోయారు. ఈ దుపట్టాను ఉత్తర గుజరాత్‌లోని పటాన్‌ప్రాంతంలో నివసించే సాల్వీ కుటుంబం రూపొందించింది. డబుల్ ఇక్కత్ పద్దతిలో రూపుదిద్దుకున్న ఈ దుపట్టా వివిధ రంగుల్లో ఆకర్షణీయంగా నిలిచింది. ఈ దుపట్టా రెండువైపులా ఒకేలా ఉంటుంది. ఏదిముందుభాగం,ఏది వెనుకభాగం అనేది తెలుసుకోడం కూడా కష్టంగానే ఉంటుంది. దుప్పట్టాను అందుకున్న మెలోనీ ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బ్లూటిక్‌ను మళ్లీ తీసుకొస్తున్న ట్విటర్
## ఈ నెల 29న అందుబాటులోకి- ప్రకటించిన మస్క్

**న్యూఢిల్లీ, నవంబరు 16:** తన యూజర్ల కోసం బ్లూ టిక్ ప్లాన్‌ను మళ్లీ తీసుకొస్తున్నట్లు ట్విటర్ ప్రకటించింది. ఈ నెల 29న బ్లూ టిక్‌చందాను అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించింది. టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ట్విటర్‌ను కొనుగోలు చేశాక బ్లూటిక్ చార్జీల పెంపు వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. అయినప్పటికీ చార్జీల విషయంలో మస్క్ వెనక్కితగ్గలేదు. నిర్ధారిత ఖాతాలకు ఇచ్చే బ్లూ టిక్ బ్యాడ్జి కోసం నెల నెలా 8 డాలర్లు చెల్లించాల్సిందేనని తేల్చి చెప్పాడు. అలా చెల్లించలేమని అనుకునే వాళ్లు నిరభ్యంతరంగా బ్లూటిక్‌ను వదులుకోవచ్చని ప్రకటించాడు. చార్జీల పెంపు తర్వాత బ్లూటిక్ విషయంలో ట్విటర్‌కు ప్రమాదం మరో రూపంలో ఎదురైంది. సెలబ్రిటీల పేరుతో ఖాతాలు తెరవడం మొదలైంది. ఊహించని ఈ సమస్యతో ట్విటర్ యాజమాన్యం బ్లూ టిక్ సేవలను తాత్కాలికంగా నిలిపేసింది. నకిలీల బెడదను తట్టుకునేలా మార్పులు చేర్పులు చేసి తిరిగి ఈ నెల 29న బ్లూటిక్‌ను రీలాంచ్ చేయనున్నట్లు ఎలాన్ మస్క్ ప్రకటించారు.



# 64.10 కోట్లకు పెరిగిన ప్రపంచ వైరస్ కేసులు
## 66.18 లక్షలకు చేరుకున్న కొవిడ్ మరణాలు

**జెనీవా, నవంబరు 16:** ప్రపంచదేశాల్లో కరోనా మళ్లీ పంజావిసురుతోంది. ద్వీపకల్పదేశాలు, చిన్న దేశాల్లో వైరస్ మరింత వేగంగా వ్యాప్తి చెందుతోంది. బుధవారం నాటిక ఇప్రపంచ వ్యాప్తంగా 64.10 కోట్లమందికికరోనాసోకితే వారిలో 66.18 లక్షలమందిచనిపోయారు. మరో 35,789 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.36 కోట్లమందివరకూ ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.61 కోట్లమందికి కరోనా సోకి వారిలో 19.52 లక్షలమందిచనిపోయారు. మరో 7618 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.05కోట్లకుపైగా నమోదుకాగా మరో 37 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.85 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.58 లక్షలమందిచనిపోయారు. మరో 7791 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.09 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.93 లక్షలమందిచనిపోయారు. మరో9361 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 18.88 కోట్లకుపైగా నమోదుకాగా మరో 60.30 లక్షలమంది మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.46 కోట్లకుపైగా ఉన్నాయి. వారిలో చికిత్స పొందుతూ 13.34 లక్షలమంది చనిపోయారు. మరో 10,103 మందికి సీరియస్‌గా ఉంది. రికవరీలు 6.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,51,445 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 1.27 కోట్లకుపైగా ఉన్నాయి.

# ప్రధాన మంత్రి పథకంతో
# పాఠశాలలకు పురోగతి

కోవూరు(నెల్లూరు), నవంబరు16 ప్రభాతవార్త : ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వ పాఠశాలల దశదిశలు మార్చేందుకు ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా అనే పథకాన్ని ఇటీవల ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా 14,500 పాఠశాలలను ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేయనున్నారు. ముఖ్యంగా ఈ పథకాన్ని జాతీయ నూతన విద్యావిధానంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది. కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ నూతన విద్యావిధానాన్ని 2020లో ప్రవేశపెట్టి ఇందులో భాగంగా పాఠశాలల్లో సిల్బస్ మార్పుతో పాటు బోధనా పద్దతిలో కూడా మార్పులు చేయనున్నారు. ప్రాథమిక, మాధ్యమిక సెకండరీ స్థాయిలో విద్యార్థులకు చదువు చెప్పే విధానంలో కూడా ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. తద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసేందుకే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. ఈ పీఎంశ్రీ పథకంలో భాగంగా 2022 నుంచి 2027లోగా దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో 27,360 కోట్లు నిధులు ఈ పథకం కింద అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ ప్రభుత్వం విడుదల చేసే ఈ నిధుల్లో 60 శాతం ఉండగా, మిగతా 40 శాతాన్ని ఆయా రాష్ట్రాలు సమకూర్చుకోవాల్సి ఉంది. అయితే జమ్మూకాశ్మీర్, ఉత్తరాఖండ్ , హిమచల్ ప్రదేశ్, ఈశాన్య రాష్ట్రాల్లో మాత్రం కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులను విడుదల చేస్తుంది ఈ పథకంలో భాగంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో అధునాతనమైన తరగతి గదులు, ప్రయోగశాలలు, స్పోర్ట్స్, ఎన్విరాన్‌మెంట్ ఆర్ట్ స్టూడియోలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా ఈ పథకం కింద చేపట్టిన పనులన్నీ పర్యావరణహితంగా జరగాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు కూడా ఇచ్చింది. ఈ పథకం కింద ఎంపిక చేసిన పాఠశాలల దశ దిశ మారి అవి మోడరన్ స్కూళ్లగా మారిపోతాయని కేంద్ర ప్రభుత్వం ఆశిస్తుంది. నూతన జాతీయ విద్యావిధానంలో భాగంగా పాఠశాలల్లో సిల్బస్ మార్పుకు తగ్గట్టుగా అధునాతనమైన అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. పాఠశాలల్లో ప్రస్తుతం అనుసరిస్తున్న సంప్రదాయ విధానాలకు పూర్తిగా స్వస్తి పలికి మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన పద్దతుల్లో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని ఇప్పటికే కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ పలు సూచనలు జారీ చేసింది.

అందులో భాగంగా విద్యార్థులకు బోధించే బోధనా పద్దతులను నాలుగు విభాగాలుగా విభజించారు. ఫౌండేషన్, ప్రిప్రిటరీ, ఇంటర్‌మీడియట్, సెకండరీ లెవల్స్‌గా పేర్కొన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో 6,661 పాఠశాలలను ఈ పీఎం శ్రీ పథకం కింద ఎంపిక చేశారు. మొత్తం దీనికి సంబంధించి మొత్తం ప్రొఫార్మాను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపేలా సంబంధిత అధికారులకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశాలు కూడా ఇచ్చారు. ఈ పథకం ఎంపిక చేసిన పాఠశాలల్లో అమలైతే ఆ పాఠశాలలకు ఆకర్షణీయమైన పూర్వవైభవం వస్తుందని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.




# పేదల సొంతింటి కల నెరవేర్చడమే జగనన్న లక్ష్యం

## - జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాల పురోగతి సమీక్షలో

## రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

**రాయచోటి.నవంబర్ 16 ప్రభాతవార్త:** పేదల సొంతింటి కల నెరవేర్చడమే జగనన్న లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగిరమేష్ అన్నారు. బుదవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలోని కలెక్టరేట్ స్పందన హాల్లో నవరత్నాలు పేదలందరికి ఇళ్ల కార్యక్రమం అమలులో భాగంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు జోగిరమేష్ అధ్యక్షతన అన్నమయ్య జిల్లాలో గృహ నిర్మాణం ప్రగతిపై హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ శాఖ స్పెషల్ సీఎస్ అజయ్‌జైన్, ఉమ్మడి జిల్లాల జడ్పిచైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, నవాజ్ బాష తదితరులు పాల్గొన్నారు. గృహనిర్మాణ శాఖ మంత్రి జోగిరమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 31లక్షల మంది పేదలకు ఇంటి పట్టాలను పంపిణీ చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రూపాయలు 40వేల కోట్ల వ్యయంతో 21 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కొత్త జిల్లా అయిన రాయచోటిలో భవనాలు చాలా బాగునాయన్నారు. జిల్లా కేంద్రం రూపు రేఖలు మారాయన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రతి గడప గడపకు ఎమ్మెల్యేలు వెళుతున్నారని ఇది ఎక్కడా కూడా చూడలేదని అలాంటి కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలందరికి సంక్షేమ ఫథకాలు అందుతున్నాయని అలా అందని వారికి వెంటనే అధికారులు చొరవ చూపి అందేలా చూడాలన్నారు. రాయచోటిలో 26వేల ఇళ్లు ఉంటే ఒక్క నారాయణ రెడ్డి గారి పల్లె జగనన్న కాలనీలో 6వేల ఇళ్లు రూపు దిద్దుకున్నాయన్నారు. జాతీయ రహదారినుంచి జగనన్న కాలనీకి అప్రోచ్ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇళ్లు నిర్మాణం ఒక యజ్ఞంలా జరగుతోందని, జియో ట్యాంగింగ్, బిల్ అప్లోడ్ విశయంలో ఇంజనీర్ అసిసె ంట్‌లు అజాగ్రత్త వహించరాదన్నారు. శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒక్క రూపాయి మాత్రమే ఇళ్లకు పేమెంట్ చేశారని అలాంటి వారికి ఇళ్లు మంజూరు కావడం లేదని ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వంలో మూడు వేల రూపాయలు మాత్రమే బేస్‌మెంట్ బిల్లులు తీసుకున్నామన్నారు. మళ్లీ ఆ తర్వాత బిల్లులు జమ చేయలేదని గడప గడపకు కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను చెప్పారన్నారు. రాయచోటి అర్బన్ పరిధిలో నవరత్నాలలో పేదలందరికి ఇళ్లు పథకం కింద నారాయణ రెడ్డి గారిపల్లె లేఅవుట్‌లను నిర్మిస్తున్న జగనన్న కాలనీకి నేషనల్ హైవే నుంచి అప్రోచ్ రోడ్లు వేయాలని వారు కోరారు. మ్యాపింగ్ కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొంత మందికి బిల్లులు అందలేదని వాటిని త్వరగా పరిష్కరించాలన్నారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో జగనన్న కాలనీ లేఔట్ లలో అధికారులు భాద్యత తీసుకుని ఇళ్ల నిర్మాణం వేగవంతం కోసం నీటి సదుపాయం కల్పించాలన్నారు. 11వేల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించామన్నారు.

అర్హులయిన ప్రతి ఒక్కరికి ఇళ్లు మంజూరు చేయాలని వారు కోరారు. గత ప్రభుత్వంలో ఒక రూపాయి 900 ఇళ్లు ఉన్నాయని, లబ్దిదారులకు లక్ష రూపాయలు పేమెంట్ ఇచ్చినట్టు ఉంది కాని పేమెంట్ జరగలేదని ఆ నిధులు ఏమయ్యాయని వాటిపై విచారణ జరిపించాలని కోరారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు జగనన్న కాలనీలోని అన్ని లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జ్ శివప్రసాద్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష, హౌసింగ్ పిడి సాంబశివయ్య, హౌసింగ్ శాఖ ఈఈలు, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.




# సామాజికన్యాయం,అన్ని ప్రాంతాల అభివృద్ధికే వికేంద్రీకరణ

**శ్రీకాళహస్తి,నవంబర్ 16 ప్రభాతవార్త:** సామాజిక న్యాయం, ప్రాంతాల సమానాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముందుచూపుతో వికేంద్రీకరణను చేపడితే దుష్ట చతుష్టయం ప్రజలను తప్పు దారి పట్టించేందుకు పడుతున్న శ్రమను జనం గమనిస్తున్నారని రాబోవు ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కకుండా చేస్తారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. బుధవారం పుణ్యక్షేత్రమైన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో భారీ ఎత్తున వికేంద్రీకరణకు మద్దతుగా ర్యాలి,సభను నిర్వహించారు. కొత్త తరహాలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నారదపుష్కరణిలో పార్టీ జెండాలను కట్టి విశేష సంఖ్యలో మహిళల్ని సమీకరించారు. విద్యార్థులతో నిండింది. ఈ సందర్భంగా శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ సీమ అభివృద్ధికి, కోస్తాంధ్ర రాయలసీమ రాజకీయ నాయకులు శ్రీబాగ్ నివాసంలో సమావేశమై రాయలసీమకు హైకోర్టుతో సహా ప్రజా వనరులను పునఃపంపిణి చేయటానికి అంగీకరించారని ఈ ఒప్పందానికి 85 సంవత్సరాలు పూర్తి అయ్యింది. అయితే ఇప్పటి వరకు పరిపాలించిన రాజకీయ పార్టీలు పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి యువనాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తుంటే ప్రతి పక్షాలు అడ్డుకోవటానికి ప్రయత్నించటం దురదృష్టకరమన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రాన్ని పరిపాలించిన రాజకీయ పక్షాలు తీసుకున్న నిర్ణయాలతో ప్రాంతీయ అసమాతలు చోటు చేసుకొని ఒక్క ప్రాంతం తప్ప మిగిలిన ప్రాంతాలు వెనుకబడ్డాయన్నారు. ఇక విభజన రాష్ట్రాన్ని పరిపాలించిన నాయకుడు కూడా గతంలో చేసిన తప్పిదాలే ఐదేళ్లు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసారని ధ్వజమెత్తారు.

సీమను అభివృద్ధి చేయటం ఇష్టం లేదా? స్వాతంత్ర్యానంతరం పరిపాలించిన రాజకీయ పార్టీలు, రాయలసీమ నుంచి వెళ్ళిన నాయకులు కూడా రాయలసీమ అభివృద్ధిని కాంక్షించలేకపోయారని దృష్టి పెట్టలేదన్నది జగమెరిగిన సత్యం. నేడు కర్నూల్‌లో హైకోర్టు ఏర్పాటు చేయటం వల్ల మెరుగైన ప్రజాసేవ,మౌళిక సదుపాయాలుమెరుగుపరచటం ద్వారా ఈ ప్రాంతంలో ప్రత్యక్షంగా,పరోక్షంగా ఉపాధి అవకాశాలు మెరుగౌతాయని ఎంఎల్ఏ వివరించారు. ముఖ్యమంత్రి మహోన్నతాశయంతో హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పనులు 93శాతం పూర్తయ్యాయి. రాయలసీమలోని

కరువు పీడిత ప్రాంతాలకు లబ్ది చేకూర్చేలా 2023 నాటికి పూర్తి చేయటానికి సన్నాహాలు చేస్తున్నారన్నారు. కడప స్టీల్ ప్లాంట్ 2024 మార్చి నాటికి పూర్తి గా ఏర్పాట్లు అయ్యి ప్రారంభం అవుతుందని అలాంటి అభివృద్ధినిఅడ్డుకుంటున్న ప్రతిపక్షాల చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఆయనతోపాటు పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, బిసి నాయకుడు లోకేష్‌యాదవ్,పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైకోర్టులో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన ఇద్దరు అరెస్టు

తుళ్లూరు, నవంబర్16, ప్రభాతవార్త: ఏపీ హైకోర్టులో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన వ్యక్తులను అరెస్టు చేసినట్టు తుళ్లూరు సీఐ ఆనందరావు తెలిపారు. తుళ్లూరు పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన అంజన అనే మహిళ ఇటీవల హైకోర్టు అసిస్టెంట్ ఎక్జామినర్ పోస్టుకు పరీక్ష రాయగా.. ఆమె ఇంటి పక్కన ప్రకాశం జిల్లా పెద్దరావీడు మండలం చెర్లపల్లి గ్రామానికి చెందిద సాల్మన్ రాజు నివాసం ఉంటున్నాడు. అంజన అనే మహిళ హైకోర్టులో పరీక్ష రాసినట్టు తెలుసుకున్న సాల్మన్ రాజు ఆమెకు ఉద్యోగ నియామక ఉత్తర్వులు వచ్చేలా చూసుకుంటానని మాటలతో నమ్మించాడు. సాల్మన్ రాజు స్నేహితుడైన దూదేకుల ఖాసీం వలి అనే వ్యక్తిని హైకోర్టు ఉద్యోగిగా సదరు మహిళకు పరిచయం చేశాడు. కొన్ని రోజులకు నకిలీ పత్రాలు సృష్టించి, హైకోర్టు రిజిస్ట్రార్ సంతకం ఫోర్జరీ చేసి నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్ ఆమెకు అందజేశారు. దీంతో సదరు నియామక ఉత్తర్వులు నిజమే అనుకుని మహిళ ఉద్యోగంలో చేరడం కోసమని హైకోర్టుకు వెళ్లగా అసలు బండారం బయటపడింది. హైకోర్టు సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సాల్మన్ రాజు, ఖాసీం వలిలను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్టు తుళ్లూరు సీఐ ఆనందరావు తెలిపారు. అయితే సాల్మన్ రాజు అనే వ్యక్తి కలెక్టరేట్‌లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నట్టు తెలుస్తుంది.

# మరిన్ని ప్రత్యేకరైలు సర్వీసులు నెలాఖరు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 16 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం నడుపుతున్న మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసుల గడువును ఈ నెల ఆఖరు వరకు పొడిగిస్తున్నట్లురైల్వే వర్గాలుతెలిపాయి. హైదరాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07631 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈనెల 26వరకు నర్సాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్07632 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ఈ నెల 27 వరకు, ఖాజీపేట నుంచి దాదర్ వెళ్లే నెంబర్07915 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను 28 వరకు దాదర్ నుంచి ఖాజీపేట వెళ్లే నెంబర్ 07916 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 29 వరకు, అలాగే ఖాజీపేట నుంచి దాదర్ వెళ్లే మరో వీక్లీ ఎక్స్‌ప్రెస్ నెంబర్07917 రైలును డిసెంబర్ 31 వరకు, దాదర్ నుంచి ఖాజీపేటవెళ్లే నెంబర్ 07198 వీక్లీఎక్స్‌ప్రెస్‌రైలును జనవరి 01 వరకు, సికింద్రాబాద్ నుంచి అగర్తల వెళ్లే నెంబర్07030 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జనవరి 30 వరకు.


కాలిపోయిన వెంటిలేటర్

# కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం దగ్ధం కేసులో అనుమానాలు!

**అనంతపురం, నవంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో** పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు అధినేత పెరుమాళ్ల జీవానందరెడ్డి పామిడి మండలం గజరాంపల్లిలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ కేంద్రం ఇటీవల దగ్ధమైన విషయం తెలిసిందే. ఈ సంఘటనకు దుశ్చర్యలే కారణమని పలు అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో పోలీసు అధికారులు షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ సంఘటన జరిగిందని ఎంతవరకు కరెక్ట్ అన్నది చర్చనీయాంశంగా మారింది. అధికార వైసీపీ నేతల ఒత్తిళ్ల మేరకే హడావుడిగా విచారణ నిర్వహించి, ఈ సంఘటనలో నిజాలను తొక్కి పెట్టారని ఆరోపణలు వస్తున్నాయి. సిసి కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాలను పోలీసు అధికారులే దాస్తున్నారా.. అన్న సందేహం వ్యక్తం అవుతోంది. సిసి కెమరాలోని దృశ్యాలు పూర్తిగా బయటపడితే నిజాలు బహిర్గతమయ్యే అవకాశం ఉంది. గజరాంపల్లి వద్ద ఉన్న కుట్టు మిషన్ కేంద్రంలో 8 సిసి కెమెరాలు ఉన్నాయి. సంఘటన జరగక ముందు రెండు మూడు రోజులు, సంఘటన జరిగిన తర్వాత పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలను పరిశీలిస్తేనిజాలు నిగ్గు తేలే అవకాశం ఉందని బాధితులు చెబుతున్నారు. ఈ దుశ్చర్యకు ముందుగా ఎవరైనా రెక్కి నిర్వహించారా.. అన్న కోణంలో సిసి కెమెరాలను పరిశీలిస్తే నిజాలు నిగ్గు తేలే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. అదే విధంగా కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం దగ్ధమైన సంఘటనలో 36లక్షలు నష్టం వాటిల్లింది. ఆ కేంద్రంలో 70 మిషన్లు ఉంటే 30 మిషన్లు దగ్ధమయ్యాయి. కుట్టు మిషన్ కేంద్రంకు వెంటిలేటర్ ఉంది. వెంటిలేటర్ వద్ద పూర్తి దగ్ధమైంది. వెంటి లేటర్ వద్ద నుంచి నిప్పును కుట్టుమిషన్ కేంద్రంలోకి వేసి ఉంటారని అనుమానం వ్యక్తమవుతోంది. వెంటిలేటర్ వద్ద రెండు చైర్లు కూడా ఉన్నాయి. నిప్పు పెట్టే సమయంలో ఆ చైర్లను దుండగులు వాడి ఉంటారని బాధితుల అనుమానం. వెంటిలేటర్ వద్దే ఒక ప్లెక్సీని, వైర్లను లోపలికి దూర్చి నిప్పు పెట్టి ఉంటారని అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. ఇది దుశ్చర్యల పనే అని బలమైన ఆధారాలు ఉన్ననేపథ్యంలో పూర్తి స్తాయిలో విచారణ జరిపితే బాధ్యులైన వారు ఎవరన్నది తేలే అవకాశం ఉంది. పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు అధినేత జీవానందరెడ్డి తెలుగు దేశం పార్టీలో ఉన్నారు. ఒకవైపు సేవా కార్యక్రమాలు చేస్తూ మరోవైపు పార్టీ తరుపున వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జీవానందరెడ్డి ఎదుగుదలను ఓర్వలేకే అధికార పార్టీ నేతలు కుట్టుమిషన్ కేంద్రాన్ని దగ్ధం చేసి ఉండవచ్చని బాధితుల ఆరోపణలు ఉన్నాయి. ఈ ఏడాది జనవరిలో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభమైంది. ఇప్పటికే దాదాపు 1000 మంది మహిళలకు శిక్షణ ఇచ్చి ఉంటారు. గార్మెంట్ పరిశ్రమకు పామిడి పెట్టింది పేరు. పామిడిని దక్షిణ ముంబాయి అంటారు. పామిడిలో గార్మెంట్స్ పరిశ్రమ ఉన్న నేపథ్యంలో గజరాంపల్లిలో మహిళలకు శిక్షణ ఇవ్వడం ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఈ విధంగా జీవానందరెడ్డి గార్మెంట్స్ పరిశ్రమకు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆప్రాంతంలో చర్చనీయాంశంగా మారాయి. పామిడి మండలం గజరాంపల్లిలోని కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం గత శుక్రవారం తెల్లవారు జామున దగ్ధమైంది. ఆదివారం రోజు సిసి కెమెరాల పుటేజీలను పరిశీలించారు. పోలీసు అధికారులు ప్రెస్‌మీట్ పెట్టి షార్ట్ సర్క్యూట్ వల్లే గజరాంపల్లి కుట్టు శిక్షణ కేంద్రం దగ్ధం అయిందని తేల్చారు. కేవలం అతికొద్ది వ్యవధిలోనే పోలీసు అధికారులు ఈ నిర్ణయానికి రావడం అధికార పార్టీ నేతల ఒత్తిళ్లే కారణమని ఆరోపణలు వస్తున్నాయి.

# మూడు రాజధానుల వికేంద్రీకరణతోనే రాష్ట్రం సమగ్రాభివృద్ధి: మంత్రి ఉషశ్రీచరణ్

## పట్టణంలో భారీ ర్యాలీ-టీ సర్కిల్ కూడలిలో మానవహారం

**కళ్యాణదుర్గం-ప్రభాతవార్త:** మూడు రాజధానుల వికేంద్రీకరణతోనే రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమాంతరంగా, సమగ్రంగా అభివృద్ధి సాధ్యమన్న బృహత్తర అశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నిజాయితీగా సాగిస్తున్న కృషిని ప్రతిపక్షాలు రాజకీయ దురుద్ధేశ్యంతో రాజకీయ లబ్ది కోసం అనవసర రాధ్ధాంతం చేసి, ప్రజలను మభ్యపెడుతున్నారని రాష్ట్ర స్త్రీశివు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. మూడు రాజధానులకు మద్దతుగా బుధవారం పట్టణంలో వివిధ కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి, పట్టణ ప్రధాన కూడలి టీ సర్కిల్‌లో మానవహారం నిర్వహించి మూడు రాజధానులకు మద్దతుగా నినాదాలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు మూడు రాజధానులకు అనుకూలంగా ఉంటే కేవలం చంద్రబాబునాయుడు ప్రతిపక్షపార్టీలు రాజకీయలబ్ది కోసం వ్యతిరేకిస్తున్నారన్నారు. రాష్ట్ర విభజనలో హైద్రాబాదు మహానగరాన్ని పోగొట్టుకుని, రాజధాని లేని రాష్ట్రంగా అంధ్రప్రదేశ్ అనేక సమస్యలను ఎదుర్కొంటోందని అన్నారు. హైద్రాబాదులాగా ఒకే



ప్రాంతాన్ని అభివృద్ధి చేసినందునే ఏపిలో అలాంటి నగరం లేకుండా పోయిందని, చేసిన తప్పునే మరలా చంద్రబాబునాయుడు తనేదో గొప్ప అలోచన చేసినట్లు మరలా అమరావతిని మాత్రమే అభివృద్ధి చేయాలని అశించడం తగదన్నారు. అందుకే అ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని రా ష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వెనుకబడిన ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందాలని అమరావతితో పాటు రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాం తా లు కూడా సమాంతరంగా అభివృద్ధి చెందితేనే సమగ్రాభివృద్ధి సాధ్యమని మూడు రాజధానులను ఏర్పాటు చేస్తున్న విషయాన్ని ప్రజలందరు గమనించాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉనికి కోల్పోసయిన చంద్రబాబునాయుడు రాజకీయ కుయుక్తులు పన్నుతూ ఒకే రాజధానంటూ అమాయక ప్రజలను మభ్యపెడుతూ రాజకీయంగా లబ్ది కోసం ప్రాకు లాడు తున్నారని దుయ్య బట్టారు. ప్రజలందరూ మూడు రాజధానులను కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓ సంఘం నాయకులు మాధవ,మున్సిపల్ వైఎస్ చైర్మన్ జయం ఫణీంద్ర, ఎంపిపి మారుతమ్మ, వైఎస్ ఎం పిపి లక్ష్మికాంతమ్మ, జడ్‌ఫిటిసి ఓబుళప్ప, సుదీర్, బాబురెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కొండపై పునుగుపిల్లి



**తిరుమల, నవంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరునికి ప్రతి శుక్రవారం జరిపించే విశిష్టమైన"అభిషేకం"సేవలో వినియోగించే అతి సుగంధమైన"పునుగు"ద్రవం సేకరించే పునుగుపిల్లి బుధవారం మధ్యాహ్నం తిరుమలలో ప్రత్యక్షమైంది. ఈ పునుగుపిల్లి విసర్జించే ద్రవపదార్థం అతిముఖ్యమైంది. వెంకన్నకు జరిపే అభిషేకసేవలో పునుగు ఎంతో ప్రాధాన్యత ఉంది. పునుగుపిల్లులను టిటిడి అటవీశాఖ ఆధ్వర్యంలో సంరక్షిస్తున్నారు. దాదాపు ఇరవై వరకు పునుగుపిల్లులు వారం రోజులపాటు విసర్జించే పునుగును సేకరించి అభిషేక ద్రవ్యాలతో కలిపి దేవదేవునికి అభిషేకిస్తారు. సుగంధద్రవ్యాన్ని విసర్జించే పునుగుపిల్లుల సంతతిని కాపాడుకునేందుకు టిటిడి వర్గాలు చర్యలు తీసుకుంటున్నాయి. బుధవారం ఎస్వీ హైస్కూల్‌లో ప్రత్యక్షమైన పునుగుపిల్లిని ఉపాధ్యాయులు టిటిడి అటవీశాఖకు అందించారు.

# 175 స్థానాల్లోనూ వైఎస్సార్‌సిపి విజయం

## ట్విట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త:** పార్టీలో అంతా కలిసికట్టుగా పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో 175 స్థానాల్లోనూ విజయం ఖాయమని, మరో 16 నెలల్లో రానున్న ఎన్నికలకు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో పార్టీ అధ్యక్షులు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం సమావేశమయ్యారని, ప్రతి కార్యకర్తతోనూ విడివిడిగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారని తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందని, అలాగే సచివాలయాల వ్యవస్థతో ప్రతి పల్లెకూ పాలన చేరువ చేశామని, ఎన్నికల హామీల్లో 98 శాతానికి పైగా అమలు చేశామని కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి వెల్లడించారని చెప్పారు. పలు అంశాలపై ఆయన బుధవారం ట్వీట్టర్ వేదికగా స్పందించారు. ఢిల్లీలో జరిగిన శ్రద్ధా వాకర్ దారుణ హత్య మూలంగా నేరస్థుల్లో భయంలేకపోవడాన్ని బట్టబయలు చేసిందని చెప్పారు. మహిళలపై క్రూరమైన నేరాల కేసుల్లో సాక్షాధారాలు స్పష్టంగా ఉన్నప్పుడు, 14 రోజుల్లో విచారణ పూర్తి చేసి శిక్ష పడే విధంగా ఏపీలో వున్న దిశ చట్టం తదితర చట్టాన్ని జాతీయ స్థాయిలో అమలు చేయాలని కోరారు. ప్రజా చైతన్యం, ప్రజా ప్రయోజనం పాత్రికేయ వృతి ధర్మం ప్రజా చైతన్యం, ప్రజా ప్రయోజనం పాత్రికేయ వృతి ధర్మం, కానీ దురదృష్టవశాత్తు మన రాష్ట్రంలో ఎల్లో మీడియా ఒక కులం, ఒక వర్గం ప్రయోజనం కోసం మాత్రమే పనిచేస్తోందని విజయసాయిరెడ్డి చెప్పారు. బుధవారం జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా విలువలకు కట్టుబడి పనిచేసే నికార్సయిన పాత్రికేయులందరికీ జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కష్టకాలంలో మానవాళికి ఉపాధి కల్పించిన వ్యవసాయరంగం

## విజ్ఞాన్స్‌యూనివర్శిటీలో ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ కాన్ఫరెన్స్

**తెనాలి, నవంబర్ 16, ప్రభాతవార్త :** కరోనా కష్టకాలంలో మానవాళికి ఆహారాన్ని అందించడంతో పాటు ఎక్కువ మందికి ఉపాధి కల్పించిన ఘనత వ్యవసాయ రంగానికే దక్కుతుందని రాజస్థాన్‌లోని కోట అగ్రికల్చర్ యూనివర్శిటీ మాజీ ఉపకులపతి డాక్టర్ డీసీ జోషి అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్శిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలోని ఫుడ్ టెక్నాలజీ డిపార్టుమెంట్



ఆధ్వర్యంలో ఇన్నోవేటివ్ ఫుడ్ సిస్టమ్ ట్రాన్స్ ఫర్మేషన్స్ ఫర్ సస్టేనబుల్ డెవలప్‌మెంట్ ఇన్ అగ్రో ఫుడ్ అండ్ న్యూట్రిషన్ సెక్టారు అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న అంతర్జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాజస్థాన్‌లోని కోట అగ్రికల్చర్ యూనివర్శిటీ మాజీ ఉపకులపతి డాక్టర్ డీసీ జోషి మాట్లాడుతూ కరోనా తర్వాత ప్రజల జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులు విపరీతంగా చోటు చేసుకున్నాయన్నారు. గతంలో లాగ ఆహారాన్ని దుర్వినియోగం చేయకుండా అవసరమైన మేరకు మాత్రమే వినియోగిస్తున్నారన్నారు. వీటన్నింటికి మంచి ప్రజలందరూ సంప్రదాయ ఆహారపు అలవాట్లను అవలంభించడంతో పాటు ఇమ్యూనిటీ పెంచే పోషక పదార్ధాలను మాత్రమే తీసుకుంటున్నారని వెల్లడించారు. ప్రస్తుతం ఆహార రంగంలో ఇండస్ట్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థులు గుర్తించి వాటికి పరిష్కారాలను కనుగొన్నట్లైతే ఇండస్ట్రీలే మీ దగ్గరికి వస్తాయని, మైసూర్‌లోని సీఎస్ఐఆర్ సీఎఫ్‌టీఆర్ఐ చీఫ్ సైంటిస్ట్, ఫుడ్ ప్యాకెజింగ్ హెడ్ ప్రొఫెసర్ రాజేశ్వర్ ఎస్ మాచే అన్నారు. అంతర్జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌కు గౌరవ అతిధిగా హాజరైన రాజేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులను ఇన్నోవేషన్స్, టెక్నాలజీ, ఇండస్ట్రీ రంగాలలో ఎక్కువగా తర్ఫీదు ఇవ్వాలని అధ్యాపకులకు సూచించారు. ఏయే రంగాలలో అయితే విద్యార్థులు ఆసక్తి చూపుతారో వాటివైపే వారిని ప్రోత్సహించాలన్నారు. అనంతరం అంతర్జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌కు సంబంధించిన సావనీర్ పుస్తకాన్ని ఆవిష్కరించడంతో పాటు ముఖ్య అతిధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషన్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాధన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సినీనిర్మాతల దేవునిగా వెలిగిన హీరో కృష్ణ

**తెనాలి, నవంబర్ 16, ప్రభాతవార్త :** సినీ పరిశ్రమలో నిర్మాతల దేవునిగా హీరో కృషి ఉన్నారని విఎస్ఆర్ అండ్ ఎన్‌విఆర్ కళాశాల కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సూపర్‌స్టార్ కృష్ణ మృతికి సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. హీరో కృష్ణతో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సినిమా నిర్మాణంలో ఎంతో నిబద్ధత, సమయస్ఫూర్తితో ఉండే హీరో కృష్ణ అని ప్రశంసించారు. హీరో కృష్ణ సినీ రంగంలో తనకి ఎంతో సహాయం అందించారని పేర్కొన్నారు. నన్నపనేని వెంకటేశ్వరరావు ట్రస్ట్ ద్వారా సూపర్‌స్టార్ కృష్ణనిసత్కరిద్దామనే తరుణంలో ఈ ఘటన జరగడం బాధాకరమన్నారు. హీరో కృష్ణ నటించిన సినిమాలు దేశాన్ని జాగృతం చేయడంలో సహాయపడతాయని సుధాకర్ తెలిపారు. హీరో కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సోమరవపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# హార్మోనిస్ట్ అడవి రాముడుకు ఘన సత్కారం

**తెనాలి, నవంబర్ 16, ప్రభాత వార్త :** ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పెమ్మసాని ధియేటర్‌లో నిర్వహిస్తున్న ఉచిత సినిమా ప్రదర్శనలో భాగంగా బుధవారం రాజమకుటం చిత్రం ప్రదర్శించారు. ప్రేక్షకులు షుమారు 300మంది కిపైగానే హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ హార్మోనియం కళాకారుడు ఎం.అడవిరాముడును తెలుగుదేశం పార్టీ నాయకులు బొమ్మిశెట్టి మహేష్, పుట్టం మల్లిఖార్జునరావు, పుట్టం పవన్‌కళ్యాణ్, షేక్ జిలాని, షేక్ అహ్మద్‌లు సత్కరించారు. కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, రాఘవరావు, ఆరాధ్యుల ఆదినారాయణ, రామలింగేశ్వరరావు, దేవిశెట్టి భాస్కర్, నల్లూరి శ్రీనివాస్, మందరపు శ్రావణ్, డి.శ్రీనివాస్, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గురువారం సర్ధార్ పాపారాయుడు సినిమా ప్రదర్శించబడుతుందని నిర్వాహకులు తెలిపారు.



# హత్యాయత్నం కేసులో నిందితుని అరెస్టు

**తెనాలి, నవంబర్ 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బుర్రిపాలెం గ్రామంలో శాఖమూరి వెంకట రామయ్యపై జరిగిన హత్యాయత్నం కేసులో అదే గ్రామానికి చెందిన శాఖమూరి కోటయ్యను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరిచామని రూరల్ ఎస్సై చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు తెలిపారు. రెండవ ఎ.యమ్.యమ్.కోర్టు జె.సీత అతనికి 14రోజుల రిమాండ్ విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగుడూ, జూదం, గుట్కా వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఆరోగ్యం కాపాడుకోవాలని వాటి వల్ల నేర ప్రవృత్తి పెరిగి జైళ్ళ పాలవుతారని, ఇందువల్ల వారి కుటుంబాలు రోడ్డున పడి, వారిని నమ్ముకున్న వారు అధోగతి పాలవుతారని అన్నారు. గ్రామాలు ప్రశాంతంగా సస్యశ్యామలంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహృద్భావ వాతావరణం కలిగి ఉండాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ ప్రసన్నకుమార్, సిబ్బంది ఉన్నారు.



# టిఎన్‌టియుసి నూతన కార్యవర్గం

**తెనాలి, నవంబర్ 16, ప్రభాతవార్త :** స్థానిక గంగానమ్మపేటలోని టిఎన్‌టియుసి నూతన కార్యవర్గం బుధవారం ఏర్పాటయింది. అధ్యక్షుడిగా నర్రా సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా కన్నెగంటి మురళీకృష్ణ, గౌరవ అధ్యక్షుడుఇగా అన్నవరపు వేణులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ముఖ్య



అతిధిగా హాజరైన ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ నూతన కార్యవర్గం కార్మికులకు అండగా ఉండి సమర్ధ వంతంగా పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జెట్టి రేణుక, గొడవర్తి సుబ్బయ్య, పెండ్యాల సుబ్బారావు, కొల్లిపర బాబు ప్రసాద్, శేషగిరిరావు, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక ప్రదర్శన ప్రారంభించిన 'వజ్రాల'

**తెనాలి, నవంబర్ 16, ప్రభాత వార్త :** స్థానిక నెహ్రూ రోడ్డులోని శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను గాంధీ ఆశ్రమ నిర్వాహకుడు 'విశ్వహితమిత్ర' వజ్రాల రామలింగాచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే విజ్ఞాన గని వంటి పుస్తకాలు చదవడం వల్ల ప్రపంచ విషయాలు తెలుస్తాయని, అనేక ప్రయోగాలు చేయడానికి ఎంతగానో ఉపయోగడపతాయన్నారు. సాహిత్యం, చరిత్ర, లలిత కళలు, ఆధ్యాత్మికం వంటి ఎన్నో పుస్తకాలు సమకూర్చిన గ్రంథాలయ సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రకమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, గ్రంథాలయ సిబ్బంది సందర్శకులు పాల్గొన్నారు.



# 'డిఎ బకాయిలు అందించాలి'

**తెనాలి, నవంబర్ 16, ప్రభాతవార్త :** ఉద్యోగులు, పెన్షనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పెన్షనర్స్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడినా ఉద్యోగులను ఆదరించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రికి ఉందన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు బొమ్మదేవర వెంకటేశ్వరరావు పెన్షనర్ల సమస్యలపై చర్చించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్ల వెంబడి ప్రజలకు అసౌకర్యం కల్గించిన మందుబాబుల అరెస్టు

**తెనాలి, నవంబర్ 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొలకలూరు బ్రిడ్జి క్రింద, రోడ్ల వెంట బహిరంగ ప్రదేశాల్లో చట్ట వ్యతిరేకంగా ప్రజలకు అసౌకర్యం కలిగిస్తూ విచ్చల విడిగా మద్యం సేవిస్తున్న వారిని తాలుకా ఎస్ఐ చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు బుధవారం దాడులు నిర్వహించిన అరెస్టు చేశారు. వారిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. వీరి వల్ల దారినపోయే సామాన్య, పౌరులు, పొలాలకు వెళ్ళేకూలీలు, రైతులు, మహిళలు హడలెత్తిపోతున్నారనే ఫిర్యాదులు అందుతున్నాయని, ఎవరైనా ఇలాంటి చేష్టలకు దిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# బీఎస్సీ నర్సింగ్‌కు దరఖాస్తులు

**తెనాలి, నవంబర్ 16, ప్రభాతవార్త :** గత 24 సంవత్సరాల నుండి ఏఎన్ఎం, జిఎన్ఎం నర్సింగ్ కోర్సు విద్యా సంస్థను స్థాపించడం జరిగిందని, అందులో అనేక వందల మంది విద్యార్థినీలు నర్సింగ్ కోర్సు పూర్తి చేసుకున్నారని, వందలాది మంది విద్యార్థినీలు ట్రైనింగ్ అనంతరం, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ప్లేస్‌మెంట్ పొంది స్థిరపడ్డారని, నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ యనమల ఈశ్వర్ అన్నారు. ఇపుడు తాము నూతనంగా మార్తా బీఎస్సీ నర్సింగ్ కళాశాలను తెనాలి, మంగళగిరి ప్రధాన రహదారి పక్కన తుమ్మపూడి వద్ద ప్రారంభించామని ఈశ్వర్ అన్నారు. ఉత్తమ నర్సులుగా తీర్చిదిద్ది ప్లేస్మెంట్ కూడా కల్పిస్తామని అన్నారు. నాలుగైదు రోజుల్లో డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్శిటీ వారు బిఎస్సీ నర్సింగ్ వెబ్ కౌన్సింగ్, వెబ్ ఆప్షన్ పెట్టుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారని, ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# ఇమ్మానుయేలు ప్రార్ధన గోపురంలో ఉచిత వైద్య శిబిరం

**తెనాలి, నవంబర్ 16, ప్రభాత వార్త :** మండల పరిధిలోని నందివెలుగు గ్రామంలో జాషువా నగర్‌లో గల ఇమ్మానియేలు ప్రార్ధన గోపురంలో ఉచిత వైద్య శిబిరాన్ని కామినేని హాస్పటల్స్ సహకారంతో ప్రార్ధన గోపురం నిర్వాహకుడు ప్రసాద్ చేశారు. బుధవారం జరిగిన ఆ ఉచిత వైద్య శిబిరంలో 800మంది హాజరై వైద్య సేవలు పొందారు. వైద్య శిబిరంలో గుండె, ఊపిరితిత్తులు, కన్ను, పన్ను, వంటి వైద్య సేవలు అందించారు. రోగులకు అవసరం మేరకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈసిజీ, ఎకో పరీక్షలను ఉచితంగా చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాస్టర్ ఏ.భానుప్రసాద్ మాట్లాడుతూ మా ప్రార్ధన సంస్థ ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కామినేని హాస్పటల్స్ వారి సహకారంతో వైద్య శిబరం నిర్వహించామన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ జి.మధురిక, డాక్టర్ వై.సౌజన్య, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ శ్రావణిలు ప్రజలను పరీక్షించారు. వైద్య శిబిరాన్ని కామినేని హాస్పటల్స్ విజయవాడ కో ఆర్డినేటర్లుగా దాసరిది, అత్తోట సాగర్, వైద్య సిబ్బంది, ప్రార్ధన గోపురం సంఘ పెద్దలు యవ్వనస్తులు సంఘస్తులు ఉన్నారు.



# జూనియర్ రెడ్‌క్రాస్ విభాగం సేవలకు శ్రీకారం

**తెనాలి, నవంబర్ 16, ప్రభాత వార్త :** విపత్తుల సమయంలో పరమానం లేని సేవలను అందించే ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ విద్యార్థులను ప్రోత్సహిస్తూ జూనియర్ రెడ్‌క్రాస్ విభాగం ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ అన్నారు. బుధవారం ఐతానగర్‌లోని ఎన్‌సిఆర్ఎం హైస్కూల్‌లో తెనాలి రెడ్‌క్రాస్ విభాగం యు.భానుమతి ఆధ్వర్యంలో జూనియర్ రెడ్‌క్రాస్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ముఖ్య అతిధిగా పాల్గొని జూనియర్ రెడ్‌క్రాస్ విభాగంలో నియమితులైన వారికి గుర్తింపు కార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సేవా భావాన్ని పెంపొందించేందుకు దోహదపడే విధంగా పాఠశాలలో జూనియర్ రెడ్‌క్రాస్ విభాగం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పాఠశాల విభాగం రెడ్‌క్రాస్ కన్వీనర్స్‌గా నిఖిత, వెంకట చరణ్‌లు ఎంపిక కాగా 1149మంది సభ్యులుగా వారి పేర్లు నమోదు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, రెడ్‌క్రాస్ సభ్యులు శ్రీమన్నారాయణ, కుర్రా శ్రీనివాసరావు, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మహ్మద్ సీతారామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



# మేధావులు మౌనం వీడండి

## --జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

**గుంటూరు కల్చరల్, నవంబర్ 16, ప్రభాతవార్త :** సమాజంలోని సమస్యల పరిష్కారం కోసం మేధావులు మౌనం వీడి ప్రజలను జాగృతులను చేయడానికి కృషిచేయాలని అధ్యాపక ఉద్యమ నేత కీ.శే.ఎం.జె.మాణిక్యరావు 15వ వర్ధంతి సందర్భంగా పిలుపునిచ్చారు.ఈనెల 16వ తేది ఉదయం గుంటూరులోని ఆంధ్రక్రైస్తవ కళాశాల వద్దగల ఎం.జె.మాణిక్యరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జన చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ తన జీవితమంతా ఉపాధ్యాయ,అధ్యాపక సమస్యల పరిష్కారం కోసం కృషిచేసి సమాజంలో వారికి సమూల గౌరవాన్ని కల్పించిన మహానేత ఎం.జే.మాణిక్యరావు అని కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో మేధావులు,విద్యావంతులు ఐక్యంగా ఉద్యమించడమే ఎం.జే.మాణిక్యరావు కి నిజమైన నివాళి అర్పించటమన్నారు.ఆక్టా ఉద్యమనేత, ఏసి కళాశాల ప్రిని ్సపల్ కొమ్మాలపాటి మోజెస్ ప్రసంగిస్తూ నేడు తెలుగు రా ష్ట్రాల్లో ఉపాధ్యాయులు,అధ్యాపకులు గౌరవప్రదమైన జీవితాన్ని పొందడానికి ఎం.జె.మాణిక్యరావు కృషి ఫలితమేనని తెలిపారు.అన్‌ఎయిడెడ్ ఉపాధ్యాయులకు,అధ్యాపకులకు ఎయిడ్ రావడానికి అనంతరం పెన్షన్‌లు పొందడానికి దివంగత నేత ఎం.జే.మాణిక్యరావు నిరంతర కృషి ఫలితమేనని కొనియాడారు.జూనియర్ కళాశాల ఉద్యమనేత ఎం.కైలాష్‌నాథ్ ప్రసంగిస్తూ ఎం.జె.మాణిక్యరావు జీవితమంతా పేదల బడుగు,బలహీన వర్గాల జీవితాల్లో మార్పు రావడానికి కృషిచేసిన మేధావి అని ఆదర్శవంతమైన గణితశాస్త్ర ఆచార్యులు గాను,పలుమార్లు శాసనమండలి సభ్యులుగాను కృషిచేసి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో జి.వి.వి.సుబ్బారాయుడు,ఏసుబాబు,పెద ్దఎత్తున ఉపాధ్యాయులు,అధ్యాపక సిబ్బంది పాల్గొని ప్రసంగించారు.

# స్టేషన్ పరిధిలో సమస్యలు పరిష్కరించండి

## రైల్వేశాఖ డిఆర్‌ఎంను కోరిన స్థానికులు

**వేమూరు, నవంబర్ 16, ప్రభాత వార్త :** రైల్వే స్టేషన్ పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక నేతలు ఆ శాఖ డిఆర్ఎం రామకృష్ణను కోరారు. బుధవారం ఆయన వేమూరు రైల్వే స్టేషన్ పరిశీలన నిమిత్తంగా విచ్చేసిన సందర్భంలో నాయకులు ఆయనకు లిఖిత పూర్వకంగా సమస్యలను విన్నవించుకున్నారు. ప్రధానంగా స్టేషన్ పరిధిలో ఉన్న స్థలాల్లో మురుగునీరు చేయడం వల్ల దుర్గంధం ఏర్పడి చుట్టు ప్రక్కల ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే పిచ్చి మొక్కలు పెరగడం వల్ల విష సర్పాలు తిరుగుతున్నా యని, దీని వల్ల ప్రయాణికులు భయభ్రాంతుల కు గురి కావాల్సి వస్తుందని పేర్కొన్నారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో దీనిపై ఉన్నతాధికారులకు అనేక మార్లు విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా ఉందని ఇప్పటికైనా స్పందించాలని కోరారు. డెల్టా ఎక్స్‌ప్రెస్ రైలును పగటి సమయంలో వేమూరులో ఆపడం లేదని, దీనివల్ల ప్రయాణికులు అశోక్ గాని గురవుతున్నారని తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థంగా స్టేషన్లో పలు సౌకర్యాలు కల్పించాలని కోరారు. తెనాలి నుండి వేమూరుకు వచ్చే ప్రయాణికులకు రేపల్లె టిక్కెట్లు ఇవ్వడం వల్ల రికార్డుల్లో వేమూరు స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు లేనట్లుగా నమోదు అవుతుందని, దీని వల్ల ఉన్నతాధికారులు కొన్ని సౌకర్యాలపై దృష్టి పెట్టడం లేదని తెలిపారు. ఇందుకు స్పందించిన డిఆర్ఎం ఖాళీ స్థలాల్లో నిలిచిన మురుగునీటిని పెరిగిన మొక్కలను వెంటనే తొలగింపు చేస్తామని హామీ ఇచ్చారు. డెల్టా ఎక్స్‌ప్రెస్ ఆపుదల విషయంపై అధికారులో చర్చ ఉందన్నారు. ఇతర సౌకర్యాలు కల్పనకు ప్రతిపాదనను పంపిస్తామన్నారు. తెనాలి నుండి రేపల్లె వరకు టికెట్ ధర ఒక్కటే కావడం వల్ల తెనాలి వేమూరు కూడా రేపల్లె టిక్కెట్ను ఇవ్వడం సరైన విధానం కాదని, దీనిపై సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. డిఆర్ఎంను కలిసిన వారిలో ఎంపీపీ ఎల్లమాటి మోహనరావు, మాజీ ఎంపీపీలు బొలిశెట్టి ప్రభాకరరావు, దాసరి ముత్తయ్య, గాజుల చినభాను, దున్నా మేరీస్‌బాబు, సజ్జా విశ్వనాథ్, పలువురు స్థానికులు ఉన్నారు. డిఆర్ఎం వెంకట మరి కొందరు అధికారులు ఉన్నారు.



# సమస్యలతో కాలనీవాసుల ఇక్కట్లు

## --పగలగొట్టిన కల్వర్టుపై తాత్కాలిక ఏర్పాటుగా ఇనుప స్థంభం నుంచి విద్యార్థులు రాకపోకలు

**వట్టిచెరుకూరు, నవంబర్ 16, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండల పరిధి కోవెలమూడి గ్రామ ఎసీ ్సకాలనీలో అభివృద్ధి పేరిట నడకదారిలో పగలగొట్టిన కల ్వర్టు వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. గత ఏడాది జూలై 2న సిమెంట్ సైడు కాల్వల నిర్మాణం కొరకు నడకదారిలోగల కల్వర్టును సదరు కాంట్రాక్టర్ ప్రొక్లెయినర్ సాయంతో పగలగొట్టారని కాలనీ వాసులు తెలిపారు.ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు రాకపోవడంతో సైడు కాల్వలు నిర్మాణాలు పూర్తి చేయకుండా ఃధ్యలో వదిలేసి వెళా ్ళడని ,కల్వర్టు నిర్మాణానికి పూర్వం ఉన్న విధంగా అక్కడే ఉన్న తూమును సరిచేసుకొని తాత్కాలికంగా రాకపోకలు కొనసాగిస్తామని తెలుపగా కాంట్రాక్టర్, పంచాయతీ సిబ్బంది ఒప్పుకోవడం లేదని స్థానికులు అంటున్నారు.సంవత్సరన్నర కాలంగా ద్విచక్ర వాహనదారులు,ఆటో డ్రైవర్లు పక్కవీధి నుంచి రాకపోకలు కొనసాగిస్తుండగా రోజురోజుకి ఆ వీధిలోని గృహస్థులతో గొడవలు పెరిగిపోతున్నాయని తెలిపారు.గత్యంతరం లేక రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేసుకొని పగలగొట్టిన కల్వరు ్టపై తాము ఏరా ్పటుచేసుకున్న ఇనుప స్థంభం పైనుంచి నడుచుకుంటూ వెళ్తున్నామని అంటున్నారు. విద్యార్థులు,చిన్నపిల్లలు మురుగుకాల్వలో పడిపోయి గాయాలపాలైన సందర్భాలున్నాయని, ఇప్పటికైనా నూతన కల్వర్టు నిర్మాణం త్వరతిగతిన పూర్తిచేయాలని గ్రామ సర్పంచ్ ఆలా పరమేశ్వరి శ్రీనివాసరావును,పంచాయతీ కార్యదర్శికి ఏడాది జనవరిలో అర్జీరూపంలో కోరినట్లు తెలిపారు.అర్జి ద్వారా తమగోడు వెళ్ళబోసుకున్నా ఫలితం లేదని కాలనీవాసులు వాపోతున్నారు.కోవెలమూడి గ్రామ కార్యదర్శి నాగసురేష్‌ను ఫోన్‌లో వివరణ కోరగా, సమస్య తమ దృష్టికి వచ్చిందని,సదరు కాంట్రాక్టర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించి పెండింగ్ ఉంచిన కాంక్రీట్ సైడ్ కాల్వలు,కల్వర్టు పనులు పూర్తి చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. దీనివల్ల కాలనీవాసుల సమస్యలు గురించి పంచాయతీ బోర్డు మీటింగ్‌లో మెంబర్లకు వివరించి పంచాయతీ నిధులతో కల్వర్టు పూర్తి చేయడానికి మెంబర్లు ఆమోదం కోరగా,కాంట్రాక్టర్ పూర్తి చేయాల్సిన పని పంచాయితీ నిధులతో ఏ విధంగా పూర్తిచేస్తారని వార్డుమెంబర్లు తిరస్కరించినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

# నల్లిపురుగు,రసం పీల్చు పురుగు,దోమ నివారణ చర్యలు


**వట్టిచెరుకూరు, నవంబర్ 16, ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా సేద్యపు పొలాల్లో వాతావరణ సమస్యల వల్ల ఆకుముడత,రసం పీల్చు పురుగు,నల్లిపురుగు,దోమ విపరీతంగా పెరిగి పంటకు నష్టం కలిగిస్తుందని రైతులు వాపోతున్నారు. ఈ సందర్భంగా వట్టిచెరుకూరు ఆర్బీకే విఏఏ నాగార్జున మాట్లాడుతూ, మెట్టరైతులు ఎకరానికి 20కిలోల గంధకం పొడి,సిప్రోనిల్లా స్ప్రే చేయాలని తెలిపారు.20నుంచి 30వరకు పసుపు రంగు బంక అట్టలు పొలంలో అక్కడక్కడ కర్రల సాయంతో ఏర్పాటుచేయాలని తెలిపారు.మరొక పద్దతిలో ఎకరాకు 1లీటర్ 1500పిపిఎం ముడి వేపనూనె,5గ్రాముల సర్ఫునీటిలో కలిపి ఆకుకు రెండు వైపులా పూర్తిగా తడిసేలా పంటపై పిచికారి చేయాలని తెలిపారు. మండల ప్రకృతి వ్యవసాయం ఇన్‌చార్జీ ఎస్.వెంకటరమణ మాట్లాడుతూ...నల్లిపురుగు,రసం పీల్చే పురుగు,దోమ నివారణకు దశపరి ్ణ కషాయం ఇంటివద్దనే తయారుచేసుకుని వాడాలని సూచించారు ,రైతులు సమస్యల పట్ల పరిష్కార మార్గాలకు 83328 53341నెంబర్‌లో సంప్రదించాల్సిందిగా తెలిపారు.

# 'సినీనటుడు కృష్ణ జీవితం సాహసాల మాలిక'

**గుంటూరు కల్చరల్, నవంబర్ 16, ప్రభాతవార్త :** సినీనటుడు కృష్ణ మరణంతో సాహసం చిన్నబోయింది.ధైర్యం మూగబోయిందని చెప్పాలని కృష్ణ సినీ జీవితం సాహసాల మాలిక అని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో సినీనటులు కృష్ణ సంస ్మరణ సభ జరిగింది.సభలో సినీరంగ విశ్లేషకులు అమరాచారి మాట్లాడుతూ తొలిసినిమా నుండి కృష్ణ ఎదురీత ప్రయాణమేనని అయినా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి సినీరంగంలో ఒక వెలుగు వెలిగి చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.చిత్రనిర్మాణ పరంగా ప్రతి అంశంలోను ఓ ట్రెండ్ సృష్టించారన్నారు.తెలుగు సినిమాలో తొలి కౌబాయ్,తొలి జేమ్స్‌బాండ్,మొదటి సినిమాస్కోప్,తొలి ఈస్ట్‌మన్ కలర్,మొదటి 70ఎంఎం వంటి సాహసాలనేకం చేయగలిగింది కృష్ణయే అన్నారు.సంగీత విద్వాంసులు పి.మొగిలి మాట్లాడుతూ నటనే శ్వాసగా ప్రయోగాలే ప్రాణంగా మంచితనమే ఆభరణంగా సాహసాల సహవాసం చేసిన కృష్ణ ఆగమనంతోనే తెలుగుతెరకు సరికొత్త వెలుగులు ఇచ్చాయన్నారు.తొలుత కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కృష్ణ నటించిన సినిమా పాటలను సురేంద్రనాథ్,కోటేశ్వరరావు,మురళీకృష్ణలు ఆలాపించారు.కృష్ణ నటజీవితం విజయాల గురించి బసవగుప్తా,మల్లే్శ్వరరావు తదితరులు మాట్లాడారు.

# జావలిన్ త్రోయర్ రష్మికి అథ్లెటిక్స్ సంఘం సత్కారం

**గుంటూరు స్పోర్ట్స్, నవంబర్ 16, ప్రభాతవార్త :** జాతీయ క్రీడల్లో రజిత పతకం సాధించిన జావలిన్ త్రోయర్ కె.రష్మీశెట్టికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని రాజశేఖర్ హాస్పటల్స్ ఎండి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి,ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జాయింట సెక్రటరీ తాడిబోయిన సంపత్‌కుమార్,మలినేని కాలేజ్ డైరెక్టర్ పెరుమాళ్ స్థానిక నాథ్ వెలె ్నస్ లో జరిగిన అభినందన కార్యక్రమంలో వీరు పాల్గొని ప్రసంగించారు.అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఆర్‌టిఐ కమీషనర్ పి.శామ్యూల్ జోనర్ధన్ విచ్చేసి మాట్లాడుతూ జిల్లాలో ప్రతిభగల క్రీడాకారులను అభినందించుకోవడం విశేషమని అలాగే ప్రతిభను గుర్తించివారిని మరింత ఉన్నతస్థాయికి ఎదిగే విధంగా గుంటూరు ప్రజలు ప్రతిఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.జిల్లాలో అథ్లెటిక్స్ పురోగతికి అథ్లెటిక్స్ సంఘం చేస్తున్న సేవలను ఆయన ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ హాస్పటల్ అధినేత డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ రష్మికి తమ హాస్పటల్స్ తరుపున స్పాన్సర్‌షిప్ అందించే విధంగా కృషిచేస్తామని ఆయన తెలిపారు.జాతీయ క్రీడల్లో రజిత పతకం సాధించి రాష్ట్ర క్రీడా కీర్తిని పెంపొందించినందుకుగాను ఆమెను ఆయన అభినందించారు.క్రీడాకారులకు ఎల్లప్పుడు తమ మలినేని సంస్థ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని మలినేని సంస్థల అధినేత పెరుమాళ్ మరియు రోటరీ క్లబ్ నుంచి కూడా సహాయసహకారాలు అందేవిధంగా కృషిచేస్తామని ఆయన తెలిపారు.అనంతరం అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో అథ్లెటిక్స్ క్రీడకు క్రీడాకారుల కొదవలేదని వారిని ఆర్థికంగా ప్రోత్సహిస్తే రాబోయే రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో కూడా వారు పతకాలు సాధించగలుగుతారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.తమ సంఘానికి జాతీయ స్థాయిలో ఒక ఉన్నతస్థానం ఉందని రాబోయే రోజుల్లో ప్రతిభ గల క్రీడాకారులకు స్పాన్సర్ల సహాయంతో మరింత ప్రోత్సాహకాలను అందించి దేశంలోనే గుంటూరు జిల్లాకు మరిన్ని ఆణిముత్యాలను అందించే విధంగా కృషిచేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆం ధ్రప్రదేశ్ షటిల్ బ్యాడ్మింటన్ సంయుక్త కార్యదర్శి టి.సంపత్‌కుమార్,గోళ్ళ శివశంకర్ యాదవ్,నాద్ వెల్నెస్ సెంటర్ నూతలపాటి గోపినాథ్,గమిడి సాంబశివరావు,అంకాల సుబ్బారావు,షేక్ మస్సురవలి,ఎన్టీఆర్ స్టేడియం అథె ్లటిక్స్ కోచ్ రామక ృష్ణ,టెన్నిస్ ప్లేయర్ పాల్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.






# కివీస్‌తో టి20 ఓపెనర్లు వీరే

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో టి20 సిరీస్‌కు భారత్‌జట్టునుంచి సూర్యకుమార్‌యాదవ్ ఓపెనర్‌గా రానున్నాడు. ఇప్పటికే ఆగడ్డపై కాలుపెట్టిన భారత జట్టు ప్రాక్టీస్‌తో బిజీగా ఉంది. టీమిండియామూడు టి20లు, వన్డేలు ఆడుతుంది. కివీస్ టూర్‌కు భారత సీనియర్లు రోహిత్‌శర్మ, కోహ్లీ, కెఎల్‌రాహుల్‌లు వెళ్లలేదు. సిరీస్‌కు హార్ధిక్ పాండ్యా, వన్డేసిరీస్‌కు శిఖర్‌ధావన్ నేతృత్వం వహిస్తున్నారు. మరోవైపు రాహుల్‌ద్రవిడ్‌కు రెస్ట్ ఇవ్వడంతో ఎన్‌సిఎ డైరెక్టర్ వివిఎస్ లక్ష్మణ్ మరో సారి హెడ్‌కోచ్‌బాధ్యతలుచేపట్టారు. తొలిసారిభారత టి20 జట్టులో యువ ఆటగాడు శుభ్‌మన్‌గిల్‌కు చోటుదక్కింది. భారత ఓపెనర్లుగా గిల్, సూర్యలు వ్యవహరిస్తారు. 18వ తేదీ వెల్లింగ్టన్‌లో తొలి మ్యాచ్ జరుగుతుంది. గిల్ వన్డేలతోపాటు ఐపిఎల్‌లో కూడా ఓపెనింగ్‌చేసిన అనుభవం ఉంది. సూర్యకూడా ఈ ఏడాది వెస్టిండీస్ సిరీస్‌లో రోహిత్‌జోడిగా బరిలోకి దిగాడు. ఓపెనర్‌గా సూర్య రాణించాడు. భారత్ టి20 జట్టుకు పాండ్యా కెప్టెన్‌గాను, రిషబ్‌పంత్ వైస్‌కెప్టెన్‌గాను ఉంటారు. ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌గిల్, దీపక్‌హుడా, సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్, సంజూశాంసన్, వాషింగ్టన్‌సుందర్, యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్‌యాదవ్, హర్షల్‌పటేల్, వమ్మద్‌సిరాజ్, భువనేశ్వర్‌కుమార్, అర్షదీప్‌సింగ్, ఉమ్రాన్‌మాలిక్‌లు ఉంటారు.



## విదేశీ కోచ్‌లవల్లే టి20లో వైఫల్యం

### మాజీ క్రికెటర్ జావేద్ మియాందాద్

**ఇస్లామాబాద్:** టి20 ప్రపంచకప్ ఫైనల్‌లో పాకిస్థాన్ ఓటమిని ఆదేశ మాజీ క్రికెటర్లు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ క్రమంలో తమ జట్టుపై మాజీ ఆటగాడు జావేద్ మియాందాద్‌కీలక వ్యాఖ్యలుచేసాడు. విదేశీ కోచ్‌లను పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు నియమించడాన్ని మియాందాద్ తప్పుపట్టాడు. విదేశీ కోచ్‌లవైపు మొగ్గుచూపుతుండటంతోప్రస్తుత ఆటగాళ్ల భవిష్యత్తుపై అనిశ్చితి ఏర్పడుతుందని, ఇది మ్యాచ్‌ఫిక్సింగ్ ఘటనలకు దారితీస్తుందని ఆతడు అన్నాడు. కాగాప్రస్తుతం పాకిస్థాన్ మెంటార్‌గా ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు మాథ్యూ హెడెన్, బౌలింగ్‌కోచ్‌గా షాన్‌టైట్ వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ సహాయక సిబ్బందిలో భాగమైన వెరోన్ ఫిలాండర్‌గురించి జావేద్‌మాట్లాడుతూ ఆతడు వ్యంగ్యంగా స్పందించాడు. వాళ్లను ఈస్టూడియోకి తీసుకురండి క్రికెట్‌గురించి ఎంత తెలుసో మాట్లాడాలి అని ఎద్దేవాచేసాడు. గతంలో పాకిస్థాన్‌క్రికెట్‌లో మ్యాచ్‌ఫిక్సింగ్ ఎందుకు తరచుగా జరిగిందనే అంశంపై మియాందాద్ మాటానలడుతూ గతంలో పాకిస్థాన్ తరపున ఆడిన క్రికెటర్లను చూడండి వాళ్లు రిటైర్మెంట్ అయ్యాక ఖాళీగా ఉండిపోయారు. నేను నాగురించి మాట్లాడటంలేదు. గతంలో నాకు చాలా ఆఫర్లు వచ్చాయి. కానీ నేనువెళ్లలేదు. చప్రస్తుత ఆటగాళ్ల సంగతి ఏంటీ వాళ్లు ఎక్కడికి వెళ్లినా రాణించలేరు. ఇది ఆటగాళ్లను ఫిక్సింగ్‌కు పాల్పడేలా ప్రేరేపిస్తోందని అన్నాడు. ప్రతి ఒక్కరూ తమ కెరీర్‌కోసం భయపడతారని పాకిస్థాన్ టివి ఇంటర్వ్యూలో మియాందాద్ వెల్లడించాడు.

## మాంచెస్టర్ యునైటెడ్ ద్రోహంచేసింది

### అర్జంటీనా ఫుట్‌బాలర్ రొనాల్డో

**దోహా:** ఖతార్ వేదికగా ఈనెల 20వ తేదీనుంచి ప్రారంభం అవుతున్న ఫిఫా వరల్డ్‌కప్ పోరుకు మొత్తం సిద్ధం అయింది. వరల్డ్‌కప్‌లో పాల్గొంటున్న జట్లన్నీ ఖతార్‌కు చేరాయి. ఎవరు విజేతగా నిలుస్తారన్నదే ఉత్కంఠగా నిలిచింది.పోర్చుగల్ ఫుట్‌బాల్‌స్టార్ క్రిస్టియానో రొనాల్డోకూడా దేశం తరపున వరల్డ్‌కప్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఇటీవలే పియర్స్‌మోర్గాన్ అనే జర్నలిస్టుతో ముచ్చటిస్తూ రొనాల్డో సంచలన వ్యాఖ్యలుచేసాడు. మాంచెస్టర్‌యునైటెడ్‌తోపాటు ఆజట్టు మేనేజర్ నాకు ద్రోహంచేసారంటూ ఆరోపించారు. ఈ విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఇంటర్వ్యూ రెండోభాగంలో రొనాల్డో చనిపోయిన తన కొడుకు గురించి తలచుకుని ఎమోషనల్ అయ్యాడు. రొనాల్డోప్రస్తుతం అర్జంటీనాకు చెందిన మోడల్ జార్జినా రోడ్రిగ్జ్‌తో సహజీవనం చేస్తున్నాడు. వీరికి 2017లోనే ఒక కుమార్తెపుట్టింది. కాగా ఈ ఏడాది ఏప్రిల్‌లో ఈజంటకు కవలలు పుట్టారు. అయితే కవలల్లో అమ్మాయి బతికితే అబ్బాయి మాత్రం చనిపోయాడు. రోనాల్డోను చాలా బాధించింది. తనకు వారసుడు పుట్టిన ఆనందం అంతలోనే ఆవిరయిందన్న బాధ రొనాల్డో వ్యక్తంచేసాడు. పురిట్లోనే తన కొడుకు చనిపోవడం నన్ను ఎంతగానో బాధించిందని ఇంటర్వ్యూలో చెప్పాడు. మానాన్న చనిపోయినరోజు ఎంత బాదపడ్డానో అదేబాధ నాకొడుకు చనిపోయినప్పుడుకూడా అనుభవించానని అన్నాడు.

## ఐపిఎల్ ఫ్రాంచైజీలవద్ద రూ.167 కోట్ల పర్సువాల్యూ

### వేలంలో కొనుగోళ్లకు ఫ్రాంచైజీల కసరత్తులు




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 వేలానికిముందు ఫ్రాంచైజీలు తమకు అవసరంలేని ఆటగాళ్లను విడుదలచేసాయి. వచ్చేనెల 23వ తేదీ కేరళలోజరిగే వేలానికి ఫ్రాంచైజీలు సిద్ధం అవుతున్నాయి. దీనితో ప్రతిఫ్రాంచైజీవద్ద పర్సుమనీ పెరిగింది. సన్‌రైజర్స్‌వద్ద ఇపుడు ఏకంగా 42.25 కోట్ల నగదు ఉంది. ఆజట్టు ఇంకా 13 మందిని వేలంలో కొనుగోలుచేసుకోవచ్చు.సన్‌రైజర్స్‌వద్ద పెద్దమొత్తం ఉండటంతో బెన్‌స్టోక్స్, శామ్‌కర్రన్‌లాంటి కీలక ఆటగాళ్లను కొనుగోలుచేసేందుకు ఆజట్టు ఆసక్తిగా ఉంది. పంజాబ్‌కింగ్స్ మయాంక్ అగర్వాల్‌తోసహా మొత్తం తొమ్మిదిమందినిరిలీజ్‌చేసింది. ప్రస్తుతం సంస్థవద్ద 32.20 కోట్ల సొమ్ములున్నాయి. లక్నో సూపర్‌జెయింట్స్‌వద్ద రూ.23.25 కోట్లనగదు ఉండగా ఆఫ్రాంచైజీ పదిమంది ఆటగాళ్లను తీసుకునే వీలుంది. ముంబై ఇండియన్స్ వద్ద రూ.20.55 కోట్ల పర్స్ ఉంది. ఆఫ్రాంచైజీ తొమ్మిది మంది ఆటగాళ్లను వేలంలో కొనుగోలుచేస్తుంది. ఇక ఢిల్లీ కేపిటల్స్‌వద్ద రూ.19.45 కోట్ల పర్సుమనీ ఉంటే ట్రేడింగ్‌లో శార్దూల్‌ఠాకూర్‌ను కోల్‌కత్తాకు విక్రయించింది. ఈ ఫ్రాంచైజీ ఐదుగురిని కొనుగోలుచేయగలదని అంచనా. గుజరాత్ టైటాన్స్‌వద్ద రూ.19.25 కోట్లసొమ్ములున్నాయి. 2022 సీజన్‌లో ఛాంపియన్స్‌గా నిలిచిన ఈ ఫ్రాంచాఐజీ ఏడుగురుప్లేయర్లను వేలంలో కొనుగోలుచేస్తుందని అంచనా. రాజస్థాన్ రాయల్స్‌వద్ద రూ.13.20 కోట్ల సొమ్ములుంటే తొమ్మిది మందిని కొనుగోలుచేసే వీలుంది. రాయల్‌చాలెంజర్స్ బెంగళూరువద్ద రూ.8.75కోట్లవరకూ ఉన్న నిధులతో ఏడుగురిని కొనుగోలుచేస్తుందని అంచనాలున్నాయి. ఇక కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ట్రేడ్‌ద్వారా ముగ్గురు ఆటగాళ్లను సొంతంచేసుకున్నప్పటికీ ఆ ఫ్రాంచైజీ ఏకంగా 16 మంది ఆటగాళ్లను రిలీజ్‌చేసింది. ప్రస్తుతం ఆఫ్రాంచైజీ వద్ద రూ.7.05 కోట్లవరకూ సొమ్ములున్నాయి.

## 16 మందిని రిలీజ్ చేసిన కెకెఆర్ ఫ్రాంచైజీ

### శక్తివంతమైన టీమ్‌కోసం కసరత్తులు

**ముంబై:** ఐపిఎల్2023 వేలానికి ముందు ఫ్రాంచైజీలు అన్ని కోణాల నుంచి పరిశీలనచేసి ఆటగాళ్లను వదిలేస్తున్నాయి. కొన్ని సంస్థలయితే భారీసంఖ్యలోనే ఆటగాళ్లను వదిలేసాయి. ఫామ్‌లేమికొంత, సాకులు చెపుతూ గుడ్‌బై చెప్పేవారిని సాగనంపుతున్నాయి. అంతేకాకుండా టి20 టోర్నీలో పట్టుసాధించిన వారికి ఎక్కువప్రాధాన్యం ఇస్తున్నాయి. గతంలో భారీధరకు కొనుగోలుచేసిన వారినిసైతం వదిలేస్తున్నాయి. అదే కోవలోమినీవేలానికిముందు కోల్‌కత్తా నైట్‌రైడర్స్ జట్టు ఏకంగా 16మందిని విడుదలచేసింది. భవిష్యత్తు కోసం జట్టునుసిద్ధంచేస్తున్నట్లు గత ఏడాదే సంకేతాలు పంపించింది. అదేబాటలో నడిచి కఠిన నిర్ణయం అమలుచేసింది. కెకెఆర్ తర్వాత ఎక్కువ మందిని రిలీజ్ చేసిన జట్టు ముంబయి ఇండియన్స్. వెటరన్ కీరన్ పోలార్డ్‌ను కూడా విడు దలచేసినజట్టు మొత్తంగా 13 మందిని విడుదలచేసింది. కెప్టెన్‌కేన్ విలియమ్సన్, నికోలస్ పూరన్‌సహా సన్‌రైజర్స్ జట్టు 12 మందిని వది లేసింది. పంజాబ్‌కింగ్స్, రాజస్థాన్‌రాయల్స్‌జట్లు చెరో తొమ్మిదిమంది క్రికెటర్లను వదిలేసాయి. చెన్నై జట్టులో ఎనిమిది మంది, లక్నోజట్టులో ఏడుగురు, గుజరాత్ జట్టు ఆరుగురు, ఢిల్లీకేపిటల్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుజట్టు చెరో ఐదుగురు ఆటగాళ్లను వదిలించుకున్నాయి.

## ఈముగ్గురికీ ఐపిఎల్ ఫ్రాంచైజీల చెక్!

**ముంబయి:** ఐపిఎల్ సీజన్లలో ఇప్పటివరకూ పాల్గొన్న ఈ ముగ్గురుక్రికెటర్లు రానున్న ఐపిఎల్2023లో ఆడటం కష్టమేనని క్రికెట్ ఫాన్స్ అంచనాలువేస్తున్నాయి. ఇపుడు యువ ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు ఎక్కువ ఫోకస్‌పెట్టాయి. మినీవేలానికి ముందు రిలీజైన ముగ్గురు స్టార్ ఆటగాళ్లు మళ్లీ ఐపిఎల్‌లో కనిపించడం కష్టమేనని తెలుస్తోంది. సిఎస్కేసాధించిన ఎన్నో విజయాల్లోడ్వేన్‌బ్రావో కీలకంగా ఉన్నాడు. తన స్లోబాల్స్‌తోప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెడతాడు. మినీవేలానికిముందు రిలీజ్‌చేస్తున్నట్లు సిఎస్కె వెల్లడించింది. తన కెరీర్‌లో 161 ఐపిఎల్‌మ్యాచ్‌లు ఆడి 183 వికెట్లుతీసాడు. అయితేబ్రావోకు 39 ఏళ్లు అందుకే సిఎస్కే ఆతడిని వదిలేసింది. ఇక ఫామ్‌తో ఇబ్బందిపడుతున్న ఆసీస్ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ గతంలో కోల్‌కత్తానైట్‌రైడర్స్ తరపున ఆడి విఫలం అయ్యాడు. ఐదు మ్యాచ్‌ల్లో 86 పరుగులేచేసాడు. తొమ్మిదిజట్లకు ఆడిన ఆరోన్‌ఫించ్ కుటుంబంతో గడపాలనే ఆలోచనతో 35ఏళ్ల ఫించ్‌నిర్ణయించుకున్నాడు. అందుకే ఆతడు మళ్లీ రావడంకష్టమే. ఇక గుజరాత్ టైటాన్స్‌జట్టులో ఉన్న జేసన్‌రాయ్‌ది ఒక ప్రత్యేక స్టైల్. టైటాన్స్ ఆతడిని వదిలేసింది. వేలంలో రూ.2 కోట్లకు కొనుగోలుచేసింది. బయోబబుల్‌వల్ల కుటుంబంతో గడపలేకపోయానని, అందువల్ల కుటుంబంతో ఉంటానని చెప్పి గత ఏడాద ఐపిఎల్‌నుంచి తప్పుకున్నాడు. 2020లో కూడా ఇలాగే చివరిక్షణంలో ఐపిఎల్ ఆడటంలేదని ప్రకటించాడు. సాకులు చెపుతూ మూడుఐపిఎల్‌సీజన్లలో మూడు మ్యాచ్‌లే ఆడాడు. తాజాగా ఇంగ్లండ్‌జట్టుకూడా ఆతనిపై వేటువేసింది. ఆతని వయసు 32 ఏళ్లే అయినా మళ్లీ ఫామ్ అందుకుని ఐపిఎల్‌లో కూడా వచ్చే ఛాన్స్‌ఉంది. కానీ లీగ్‌నుంచి తప్పుకునే సాకులు చెపుతాడని ఫ్రాంచైజీలు ఆతడిని ఇష్టపడటంలేదు.

# ఇన్వెస్టర్లకు ఇకపై సెబి కొత్త రూల్స్



**ముంబై, నవంబరు 16:** స్టాక్ మార్కెట్లో లిస్టయిన దేశీయ కంపెనీలకు సెబి కొత్త రూల్స్ ప్రవేశపెడుతోంది. ఇందులో భాగంగా మార్కెట్ విలువ ప్రకారం టాప్-250 కంపెనీలు త్వరలో దేశం లోని ప్రధాన మీడియాలో వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. కంపెనీలకు సంబం ధించి ఏదైనా పుకార్లపై సదరు సంస్థలు తప్పనిసరిగా తిరస్క రించాలి. లేదా ధృవీకరించాల్సి ఉంటుంది. సెబి లిస్టింగ్ నిబంధనల సమీక్షలో ఇటీవల ఈ ప్రతిపాదనను సూచించింది. ఆరు నెలల క్రితం జియో-ఫేస్‌బుక్ ఒప్పందంపై ఫైనాన్షియల్ టైమ్స్‌లో వార్తలు వచ్చిన తర్వాత స్పష్టత ఇవ్వనందున రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఇద్దరు కంపెనీ అధికారులపై సెబి పెనాల్టీ విధించింది. ఆ తర్వాత సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్ పెనాల్టీపై స్టే విధించింది. ఇన్వెస్టర్లకు లిస్టెడ్ కంపెనీలు మీడియా వార్తలపై ధృవీకరణ అవసరాన్ని సెబి నొక్కి చెబుతోంది. టాప్ 250 కంపెనీలకు ఈ కొత్త అవస రాలు కాకుండా, మరిన్ని ఇతర మార్పుల ను ప్రతిపాదించింది. ఇది కంపెనీల మెటీరియల్ ఈవెంట్‌లను బహిర్గతం చేయడా న్ని నిర్ణయిస్తుంది. అయితే వీటికి టర్నోవర్, నికర విలువ, పన్ను తర్వాత లాభనష్టాల కలయికను బెంచ్‌మార్క్‌గా పరిగణించవచ్చని తెలు స్తోంది. సెబి ప్రకారం మెటీరియలిటీ పాలసీ పరిధిని కూడా విస్తరిం చాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం కంపెనీలు మెటీరియల్ ఈవెంట్‌లను 24 గంటల్లోగా వెల్ల డించాలి. అయితే ప్రస్తుత డిజిటల్ యుగంలో వేగంగా సమా చారం అందించాల్సిన అవసరం ఉన్నందున ఈ కాలాన్ని 12 గంటలకు తగ్గించాలని సెబి పేర్కొంది. బోర్డు సమావేశాల సమాచారానికి దీనిని 30 నిమిషాలుగా ఉండాలని ప్రతిపాదించింది. ఇలా రేటింగ్స్, ఓటింగ్ హక్కులకు సంబంధించిన అన్ని మార్పులను కంపెనీలు ఎప్పటికప్పుడు వెల్లడించాల్సి ఉంటుంది. దీనిపై నవంబరు 27లోగా తమ అభిప్రాయాన్ని సమర్పించాలని రెగ్యులేటర్ వాటా దారులను రెగ్యులేటరీ, చట్ట బద్ధమైన, ఎన్‌ఫోర్స్ మెంట్ లేదా న్యాయపరమైన అధికారం ద్వారా ఆర్డర్లు లేదా చర్యలను తప్పక వెల్లడించాలని కంపెనీలకు మార్గదర్శకాలు నిర్దేశించబడతాయి. కొన్ని కమ్యూనికేషన్ల గోప్యస్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని మార్గ దర్శకాలురూపొం దించబడతా యని సెబి పేర్కొంది.



## విడిపోతున్న హిందుజా బ్రదర్స్

**లండన్, నవంబరు 16:** బ్రిటన్‌లోని అత్యంత ధనిక కుటుంబం హిందుజా కుటుంబంలో చీలికలు రాబోతున్నాయి. 108 యేళ్ల హిందుజా గ్రూప్ ఆస్తుల విలువ 14 బిలియన్ డాలర్లు. సోదరుల మధ్య చాలా కాలంగా వివాదం నడుస్తోంది. 86 యేళ్ల శ్రీచంద్ హిందుజా తరపు న్యాయవాదులు ఇటీవల లండన్ కోర్టులో మాట్లాడుతూ 2014 ఒప్పందాన్ని రద్దు చేసేందుకు కుటుంబం అంగీకరించిందని తెలిపారు. నవంబర్‌లో కుటుంబాల మధ్య విభజన జరగకపోతే, ఈ విషయం మరోసారి కోర్టుకు చేరుకుంటుంది. వీటిలో డజన్ల కొద్ది వ్యాపారాలు ఉండగా, మన దేశంలో వ్యాపా రం నిర్వహిస్తున్న ఇండస్ ఇండ్ బ్యాంకు కూడా ఒకటి. 2014 జులై2న కుదిరిన ఒప్పందమే హిందుజా కుటుం బం మధ్య చిచ్చుకు మూలంగా ఉంది. కుటుంబానికి చెందిన ప్రతిదీ అందరికీ చెందినదే. 2014 ఒప్పందంపై వివాదం 2019 నుంచి కొనసాగుతోంది. బ్రిటన్‌లోనే కాదు యూరప్‌లోని పలు దేశాల్లో హిందుజా బ్రదర్స్ మధ్య న్యాయపోరాటం జరుగుతోంది. దీంతో కుటుంబానికి నష్టం వాటిల్లుతోంది. స్విట్జర్లాండ్‌లో ఉన్న ఎస్‌పి హిందుజా బ్యాంకు విషయంలో తలెత్తిన వివాదం వల్ల గొడవ మొదలైంది. కుటుంబంలోని ఇతర సభ్యులు కూడా ఈ బ్యాంకుపై తమ నియంత్రణను కోరుకున్నారు. ట్రక్కుల తయారీ నుంచి బ్యాంకింగ్, కెమికల్స్, పవర్, మీడియా, హెల్త్‌కేర్ వరకు హిందుజా గ్రూప్ వ్యాపా రాలు 1914 స్థాపించబడి విస్తరించారు. గ్రూప్ కంపెనీ ల్లో ఆటో మేజర్ అశోక్ లేలాండ్, ఇండస్ ఇండ్ బ్యాంకు కూడా ఉన్నాయి. మొత్తం 14 బిలి యన్ డాలర్ల సంపదతో హిందుజా ఫ్యామిలీ బ్రిటన్‌లో అత్యంత సంపన్న కుటుంబంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా 38 దేశాల్లో 1.5లక్షల కంటే ఎక్కువ మంది ఉద్యోగులున్నారు. హిందుజా గ్రూప్‌లో ప్రతి సోదరుడికి వేర్వేరు వ్యాపారబాధ్యతలు ఉంటాయి. శ్రీచంద్ హిందుజా గ్రూప్ మొత్తానికి ఛైర్మన్. భారత దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన ఇండస్ ఇండ్ బ్యాంకును ప్రారంభించింది ఆయనే. ఈ బృందా నికి గోపీచంద్ హిందుజా కో-ఛైర్మన్. హిందుజా ఆటో మోటివ్ లిమిటెడ్, యుకెఛైర్మన్‌గా కూడా ఉన్నారు. మూడవ సోదరుడు ప్రకాష్ ప్రస్తుతం యూరప్‌లోని హిందుజా గ్రూప్‌కు ఛైర్మన్‌గా ఉండగా, అశోక్ భారత దేశంలోని హిందుజా గ్రూప్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. శ్రీచంద్, గోపీచంద్ లండన్‌లో నివసిస్తు న్నారు. ప్రకాష్ మొనాకోలో నివసిస్తు న్నారు. అశోక్ భారత్ లో నివసిస్తున్నారు. ఫోర్బ్స్ రియల్ టైమ్ నెట్‌వర్త్ ప్రకారం, ప్రపంచంలోని అత్యంత సంపన్నుల జాబితాలో హిందుజా సోదరులు 110వ స్థానంలో ఉన్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14